అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

బుధవారం 22-2-2023

సంపుటి : 9 | సంచిక : 52 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 12 పేజీలు | వెల : 6.50



భువనేశ్వర్ : ఒడిశా అసెంబ్లీ ముందు తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఆశా వర్కర్ల ప్రదర్శన



అమ్మ దొంగా..!

వికీపీడియాను ఏమార్చిన అదానీ గ్రూప్ : ది సైన్‌పోస్ట్ లో కథనం

న్యూఢిల్లీ: అదానీ గ్రూప్ మరోసారి అడ్డదారిలో వికీపీడియాను ఏమార్చినట్టు తెరపైకి వచ్చింది. తమ కంపెనీల షేర్లకు ఆ గ్రూప్ కృత్రిమ డిమాండ్ సృష్టించిందన్న హిండెన్ బర్గ్ రీసెర్చ్ నివేదిక ప్రకంపనలు ఇంకా చల్లారకముందే మరో వివాదం అదానీ గ్రూప్ మెడకు చుట్టుకున్నది. వికీపీడియాలోని సమాచారాన్నీ ఏమార్చారన్నది తాజాగా వెలుగుచూసింది. గౌతమ్ అదానీ, ఆయన కుటుంబ సభ్యులు, గ్రూప్ కంపెనీలకు సంబంధించి పక్షపాతంతో కూడిన కంటెంట్‌ను యాడ్ చేశారనీ, వికీలో హెచ్చరికలనూ తొలగించారని వికీపీడియా ఆరోపించింది. ఇందుకోసం తోలుబొమ్మ ఖాతాలను, పెయిడ్ ఎడిటర్లను వినియోగించారని పేర్కొంది. ఇలా కంటెంట్‌లో మార్పు చేసిన వారిలో అదానీ గ్రూప్ కంపెనీ ఉద్యోగులూ ఉన్నారని తెలిపింది. ఈ మేరకు వికీపీడియాకు చెందిన న్యూస్ పేపర్ ది సైన్‌పోస్ట్ ఓ కథనం ప్రచురించింది.

అదానీ కుటుంబం, అదానీ కుటుంబ వ్యాపారాలకు సంబంధించిన సమాచారాన్ని ఏమార్చినట్టు వికీపీడియా తెలిపింది. పక్షపాతంతో, పొగుడుతూ కూడిన కంటెంట్‌ను జొప్పించారని ఆరోపించింది. అదానీ గురించి 2007లో ఆర్టికల్స్ మొదలయ్యాయనీ, అవన్నీ ముక్కుసూటిగా ఉండేవని వికీపీడియా తెలిపింది. 2012లో ముగ్గురు ఎడిటర్లు దానికి సంబంధించిన కంటెంట్‌లో మార్పులు చేశారనీ, వార్నింగ్ టెక్స్‌ను సైతం తొలగించారని ఆరోపించింది. ఇలా 9 ఆర్టికల్స్‌ను రూపొందించిన/ సవరించిన 40 మంది ...7లో

రూ.11 లక్షల కోట్లు హుష్‌కాకి

నెలలో అదానీ స్టాక్స్ సంపద ఆవిరి

- పతనంలోనే షేర్లు



వివరాలు 2లో..

12 మంది ప్రతిపక్ష ఎంపీలపై

గురి..!

సభా హక్కులను ఉల్లంఘించారనే ఆరోపణలపై దర్యాప్తు

- ప్రివిలేజ్ కమిటీకి రాజ్యసభ చైర్మెన్ జగదీప్ ధన్కర్ ఆదేశం



న్యూఢిల్లీ : 12 మంది ప్రతిపక్ష పార్టీల ఎంపీలపై విచారణకు రాజ్యసభ చైర్మెన్ జగదీప్ ధన్కర్ ఆదేశించారు. సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగించిన ఆ.. 12 మంది ఎంపీలపై విచారణ చేయాలని పార్లమెంటరీ ప్రివిలేజ్ కమిటీని ఆదేశించారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో సభా హక్కులను ఉల్లంఘించారనే ఆరోపణల నేపథ్యంలో దర్యాప్తు చేసి నివేదికను సమర్పించాలని సూచించారు. పార్లమెంట్ తొలి విడత బడ్జెట్ సమావేశాలు ఇటీవల ముగిశాయి. ఈ సమావేశాల్లో రాజ్యసభలో అదానీ కంపెనీ వ్యవహారంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) వేయాలని ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎంపీలు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సభా కార్యక్రమాలను అడ్డుకున్నారు. దీంతో ఈ అంశంపై పార్లమెంటరీ ప్రివిలేజ్ కమిటీని విచారణ చేయాలని రాజ్యసభ చైర్మెన్ జగదీప్ ధన్కర్ ఆదేశించారు. మొత్తం12 మంది ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎంపీల్లో తొమ్మిది మంది కాంగ్రెస్‌కు చెందిన ఎంపీలు కాగా, మిగిలిన ముగ్గురు ఎంపీలు ...7లో


ప్రతిపక్షాలపై బురద జల్లుతున్నారు



గతంలో ఎన్నడూ లేని విధంగా రాజ్యసభ నిబంధనలు

- ఓట్ల కోసం బీజేపీ మత ఘర్షణలు : సీతారాం ఏచూరి

వివరాలు 7లో



అ ↔ డ ప్పు

రుణ ఊబిలో గుజరాత్ అన్నదాత

దేశానికే మోడల్ గుజరాత్ రాష్ట్రమంటూ మోడీ మొదలుకుని బీజేపీ నేతలంతా తెగ ప్రచారం చేస్తారు. వాస్తవానికి అక్కడి దుర్భర పరిస్థితుల గురించి కానీ, దయనీయ బతుకుల గురించి కానీ ఎక్కడా చర్చల్లోకి రావు. పత్రికల్లోనూ కనిపించవు. ఎందుకంటే కార్పొరేట్ మీడియా గుజరాత్ లో దాగిన గుట్టు విప్పకుండా ..స్వామి భక్తి చాటుకుంటూ ఉంటోంది. గుజరాత్ లో కనిపించేదంతా మేడిపండు లాంటి అభివృద్ధేనని విశ్లేషకులు అంటున్నారు. తాజాగా గుజరాత్ లో అన్నదాత అప్పుల్లో ఏ విధంగా కూరుకుపోతున్నాడో..సగటున అతని కుటుంబంపై ఎంత భారం ఉన్నదో.. తాజా గణాంకాల్లో తేటతెల్లమైంది.

న్యూఢిల్లీ : పెట్టుబడులు పెరిగాక సేద్యం భారమవుతోంది. అప్పులు తీసుకుని పంట వేస్తే గిట్టుబాటు ధరరాక అన్నదాత అల్లాడిపోతున్నాడు. మరోవైపు తీసుకున్న రుణాలు చెల్లించాలని బ్యాంకులు డప్పు వేయిస్తూ ఆస్తులకు వేలం వేస్తున్నాయి. ఇక దేశానికే గుజరాత్ మోడల్ అంటూ చెప్పుకుంటుంటే.. మరోవైపు మిగతా రాష్ట్రాలతో పోల్చితే గుజరాత్ రైతాంగం అత్యంత దయనీయ పరిస్థితిలో ఉన్నదని కేంద్రం విడుదల చేసిన తాజా గణాంకాలు చెబుతున్నాయి. అత్యంత వెనుకబడిన రాష్ట్రాలుగా భావించే బీహార్, ప.బెంగాల్, ఒడిషా, ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్..తదితర రాష్ట్రాలు..గుజరాత్ కన్నా మెరుగ్గా ఉన్నాయి. కేంద్ర వ్యవసాయ శాఖ ఇటీవల విడుదల చేసిన 2021-22 నివేదిక ప్రకారం, గుజరాత్‌లో 66 లక్షల 2 వేల 700 వ్యవసాయ కుటుంబాలు న్నాయి. ఇందులో 40 లక్షల 36 వేల 900 కుటుంబాలకు వ్యవసాయ పనులే ఆధారం. రాష్ట్ర జనాభాలో 61శాతం కుటుంబాలకు వ్యవసాయమే ఉపాధి చూపుతోంది. రైతు కుటుంబాలు కలిగివున్న సగటు భూమి కేవలం 1.4 ఎకరాలు. సగటు భూమి విషయంలో గుజరాత్ దేశంలో 10వ స్థానంలో ఉంది. రాష్ట్రంలో ప్రతి రైతు కుటుంబంపై రూ.56,568 అప్పు ఉంది. ఇదే విషయమై బీహార్‌లో సగటు అప్పు రూ.23వేలు, ప.బెంగాల్‌లో రూ.26వేలు, ఒడిషాలో రూ.32వేలు, ఛత్తీస్‌గఢ్‌లో 21వేలు, ఉత్తరాఖండ్‌లో రూ.48వేలుగా ఉన్నదని నివేదిక తెలిపింది.ఆదాయంలోనూ బీహార్, ప.బెంగాల్, ఒడిషా, ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్‌లకన్నా గుజరాత్ ఎంతగానో వెనుకపడింది. సగటున ఒక రైతు కుటుంబానికి వస్తున్న పంట ఉత్పత్తి ఆదాయం రూ.4318. పశువులపెంపకంపై రూ.3477, కూలి పనులతో రూ.4415, భూమిపై కౌలు ఆదాయం రూ.53..మొత్తం సగటు నెల ఆదాయం రూ.12,631గా ఉందని నివేదిక పేర్కొంది. రాష్ట్రంలో రైతాంగం పరిస్థితి ఇంత దయనీయంగా ఉంటే, అధికార బీజేపీ చెప్పేది మరోలా ఉంది. వ్యవసాయరంగంలో దేశానికి నాయకత్వం వహించే స్థాయిలో గుజరాత్ ఉందని బీజేపీ ప్రభుత్వం చెప్పుకుంటోంది.

అప్పులు రెండింతలు : హేమంత్ షా, ఆర్థికవేత్త

రైతుల అప్పుల్లో పెరుగుదలను ...7లో



- ప్రతి రైతు కుటుంబానికి సగటున రూ.56వేల అప్పు
- బీహార్‌లోరూ.23వేలు.. ఛత్తీస్‌గఢ్‌లో రూ.21వేలు
- 40లక్షల కుటుంబాలకు వ్యవసాయమే ఉపాధి
- ఆదాయం కాదు.. అప్పులు రెండింతలు : నిపుణులు

సాగు రుణాలు రూ.96,963 కోట్లు



పార్లమెంట్‌కు సమర్పించిన డేటా ప్రకారం, గుజరాత్‌లో వ్యవసాయ రుణాలు 2019-20లో రూ.73,228 కోట్లు. 2021-22 నాటికి రూ.96,963 కోట్లకు చేరుకున్నాయి. రెండేండ్లలో క్రెడిట్ ప్రోగ్రాం కింద రుణాల పరిమాణం 45శాతం పెరిగింది. ఒక్కో బ్యాంక్ ఖాతాలో రుణం రూ.1.7 లక్షల నుంచి రూ.2.48లక్షలకు చేరుకున్నది.

భగత్‌సింగ్ పరిపూర్ణ కమ్యూనిస్టు

ప్రాణత్యాగమే కాదు... నిర్బంధంలో సైతం ప్రజల కోసం పనిచేయడం పెద్దసవాల్

- సమసమాజంగా మార్చడమే విప్లవం లక్ష్యం : రెడ్ బుక్స్‌డే కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భగత్‌సింగ్ గొప్ప దేశభక్తుడే కాకుండా పరిణితి చెందిన కమ్యూనిస్టు అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం చెప్పారు. చనిపోవడమే త్యాగం కాదన్నారు. పాలకుల నిర్బంధం ఉన్నా ప్రజల కోసం పనిచేయడమే విప్లవకారులకు పెద్ద సవాల్ అనీ, అదే గొప్ప త్యాగమనీ ఆయన వ్యాఖ్యానించారు. ప్రతికూల పరిస్థితుల్లోనూ కమ్యూనిస్టు పార్టీని నిర్మించాలనీ, ఆ సిద్ధాంతానికి చివరిదాకా కట్టుబడి ఉండాలనీ చెప్పారు. రెడ్ బుక్స్ డే సందర్భంగా హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మంగళవారం 'భారత విప్లవ కెరటం భగత్‌సింగ్' పుస్తక సామూహిక పఠన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ ప్రపంచ మానవాళి విముక్తి కోసం మార్క్స్-ఎంగెల్స్ రచించిన కమ్యూనిస్టు మ్యానిఫెస్టో గ్రంథాన్ని గతేడాది పఠించామన్నారు. ఈ ఏడాది భగత్‌సింగ్ పుస్తకాన్ని చదువుతున్నామని చెప్పారు. హింసద్వారానైనా బ్రిటీష్ వారిని పారదోలాలంటూ భగత్‌సింగ్ భావించారని వివరించారు. పార్లమెంటు మీద బాంబు వేసిన ఘటనలో 1931, మార్చి ...7లో

స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంఐఎంకు బీఆర్ఎస్ మద్దతు



(ఫైల్)

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంఐఎం అభ్యర్థికి మద్దతివ్వనున్నట్టు బీఆర్ఎస్ పార్టీ ప్రకటించింది. మంగళవారం ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో మాదిరిగానే హైదరాబాద్ స్థానిక సంస్థల సీటులో తమకు మద్దతు తెలపాలని ఎంఐఎం పార్టీ బీఆర్ఎస్‌ను కోరిన విషయం విదితమే. ఈ మేరకు పార్టీ సీనియర్లతో చర్చించిన తర్వాత బీఆర్ఎస్ అధిష్టానం ఈ నిర్ణయం తీసుకున్నది.

వీధి కుక్కల దాడిలో 50 గొర్రెలు మృత్యువాత



సంగారెడ్డి జిల్లాలో

నవతెలంగాణ-హత్నూర

రాత్రి సమయంలో పాకలోని గొర్రెలపై వీధి కుక్కలు దాడి చేయడంతో.. 50 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం చందాపూర్‌లో సోమవారం రాత్రి జరిగింది. గొర్రెల యజమాని తెలిపిన వివరాల ...7లో

పట్టాలు ఇచ్చేదాక

పోరాటమే

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

- పేదలంతా ఐక్యంగా పోరాడితేనే ఇండ్లు, ఇండ్ల స్థలాలు : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్



నవతెలంగాణ-భూపాలపల్లి/గోవిందరావుపేట

ఇండ్ల స్థలాల కోసం పట్టాలు ఇచ్చేంతవరకూ పోరాటం ఆపేదే లేదని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో ప్రభుత్వ స్థలాల్లో నిరుపేదలు గుడిసెలు వేసుకున్న ప్రాంతాలను మంగళవారం ఆయన సందర్శించి గుడిసెవాసులను ఉద్దేశించి మాట్లాడారు. భూపాలపల్లి పట్టణంలోని పాత ఎర్ర చెరువు శిఖం భూమిలో సర్వే నెంబర్-280, 283, 284, 285లోని సుమారు 24 ఎకరాల్లో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ...2లో

సర్కారు భూములు స్వాహా...

వాటి విలువ వంద కోట్లు

కబ్జాలకు కాదేదీ అనర్హం అన్నట్టుగా.. ప్రభుత్వ భూములు కనిపిస్తే చాలు రియల్టర్లు, రాజకీయ నాయకుల కన్నుబడుతోంది. నిబంధనలకు పాతరేసి కబ్జాలకు పాల్పడుతున్నారు. కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూముల్ని ఆక్రమిస్తున్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంతో పాటు చుట్టుపక్కల భూములకు డిమాండ్ పెరిగింది. సంగారెడ్డి, జిన్నారం, కంది, హత్నూర, శివంపేట వంటి ప్రాంతాల్లో ప్రభుత్వ భూముల కాజేస్తున్నారు.






- అసైన్డ్, దేవాదాయ భూములే టార్గెట్
- సంగారెడ్డి పట్టణంలో 403 సర్వే నెంబర్‌లో కబ్జా
- శివ్వంపేట, హత్నూర, కందిలోనూ ఆక్రమణలు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లాలో ఐఐటీ హైదరాబాద్, 3 మెడికల్ కళాశాలలు, హైదరాబాద్-ముంబయి, కంది-నాందేడ్ ప్రధాన రహదారులున్నాయి. సంగారెడ్డి పారిశ్రామిక కేంద్రంగానే కాకుండా జాతీయ విద్యా సంస్థలుండటంతో భూములకు డిమాండ్ పెరిగింది. జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు, విద్యా సంస్థలు విస్తరిస్తున్నాయి. పెద్ద పెద్ద వెంచర్లు, అపార్ట్‌మెంట్స్, కాలనీలు వెలుస్తున్నాయి. దాంతో ప్రభుత్వ భూములపై కన్నేశారు. ఎక్కడ అసైన్డ్, చెరువు శిఖం, దేవాదాయ భూములు కనిపించినా ఆక్రమించేయడం, నకిలీ పత్రాలు సృష్టించి నిర్మాణాలు ...7లో

భూముల్ని కాపాడాలి



403 సర్వే నెంబర్‌లో 11 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇప్పటికీ కొండాపూర్, సంగారెడ్డి టీఫన్, పహాణీలో ప్రభుత్వ భూమిగానే చూపిస్తుంది. అయినా కొందరు 3 వేల గజాలకు పైగా ఉన్న ఖరీదైన భూమిని కబ్జా చేశారు. ఇప్పటికి రెండు సార్లు కట్టడాలను స్థానికులం కూల్చేశాం. అధికారులు కూడా ప్రభుత్వ భూమియేనని నిర్ధారించారు. కబ్జాకు పాల్పడుతున్న వ్యక్తులపై చర్యలు తీసుకోకుండా నాన్చుతున్నారు. ఎస్పీ, కలెక్టర్ స్పందించి ప్రభుత్వ భూమి కబ్జా కాకుండా కాపాడి పేదలకు ఇండ్ల స్థలాలివ్వాలి.

అశోక్, సంగారెడ్డి

నన్నెంతగానో కలిచివేసింది..

- 'అంబర్‌పేట ఘటన'పై మంత్రి కేటీఆర్
- పునరావృతం కాకుండా చూస్తామంటూ హామీ

నవతెలంగాణబ్యూరో - హైదరాబాద్

వీధి కుక్కల దాడిలో చిన్నారి మరణించటం అత్యంత దురదృష్టకరమని రాష్ట్ర మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. ఈ ఘటన తనను ఎంతగానో కలిచి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం ట్వీట్ చేశారు. హైదరాబాద్ అంబర్‌పేటలో ఆదివారం ప్రదీప్ అనే బాలుడిపై వీధి కుక్కలు దాడి చేసిన ఘటనలో ఆ పసివాడు మరణించిన సంగతి విదితమే. ఈ నేపథ్యంలో కేటీఆర్ స్పందిస్తూ...బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సాను భూతిని తెలిపారు. వీధి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకుంటు న్నామనీ, ఇకపై ఇలాంటి ఘటనలు జరగకుండా చూసుకుంటామంటూ హామీనిచ్చారు.

తక్షణమే చర్యలు తీసుకోవాలి : డీవైఎఫ్ఐ

హైదరాబాద్ మహానగరంలో వీధి కుక్కల దాడుల నుంచి ప్రజలు, చిన్నారులను కాపాడటంలో జీహెచ్ఎంసీ ఘోరంగా విఫలమైందని డీవైఎఫ్ఐ విమర్శించింది. వాటి నిర్మూలన కోసం వెంటనే తగు చర్యలు తీసు కోవాలని కోరింది. వీధి కుక్కలకు ఇంజక్షన్లు ఇచ్చి వదిలేయకుండా శాశ్వత నివారణా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసింది. కుక్కల దాడిలో ప్రాణాలు కోల్పోయిన బాలుడి కుటుంబానికి తగిన విధంగా న్యాయం చేయాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేశ్, కార్యదర్శి ఆనగంటి వెంకటేశ్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

పోడు సాగుదారులందరికీ హక్కు పత్రాలివ్వాలి

- మంత్రి సత్యవతి రాథోడ్‌కు సమన్వయ కమిటీ వినతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సీఎం కేసీఆర్ వాగ్దానం చేసినట్టుగా పోడు సాగుదారులందరికీ హక్కు పత్రాలివ్వాలనీ, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన అటవీ సంరక్షణ నియమాలు-2022ను ఉపసంహరించుకోవాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాయాలని మంత్రి సత్యవతి రాథోడ్‌కు ఆదివాసీ, అటవీ హక్కుల పరిరక్షణ సమన్వయ కమిటీ నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం ఆమెకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ కన్వీనర్లు వేములపల్లి వెంకట్రామయ్య, అంజయ్య నాయక్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, కోశాధికారి అమర్లపూడి రాము, సహాయ కార్యదర్శి గౌని ఐలయ్య, ప్రసాదన్న పాల్గొన్నారు. తిరస్కరించిన దరఖాస్తులను పునఃపరిశీలించాలని మంత్రిని కోరారు. అటవీ హక్కుల చట్టానికి వ్యతిరేకంగా రకరకాల నెపాలతో దరఖాస్తులను తిరస్కరించటాన్ని సమన్వయ కమిటి వ్యతిరేకిస్తున్నదని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే వాటిపై పరిశీలన చేయాలని కోరారు. అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

మోడల్ స్కూళ్లలో ప్రవేశాల దరఖాస్తు గడువు మళ్లీ పొడిగింపు

- మార్చి 1 వరకు సమర్పణకు అవకాశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని మోడల్ స్కూళ్లలో ఆరో తరగతితోపాటు ఏడు నుంచి పదో తరగతి వరకు ప్రవేశాలకు సంబంధించి ఖాళీ సీట్ల భర్తీ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు గడువును ప్రభుత్వం మరోసారి పొడిగించింది. దరఖాస్తుల సమర్పణకు వచ్చేనెల ఒకటో తేదీ వరకు అవకాశముందని పేర్కొంది. ఈ మేరకు మోడల్ స్కూళ్ల అదనపు సంచాలకులు ఉషారాణి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలోని 194 మోడల్ స్కూళ్లలో ఆంగ్ల మాధ్యమంలో బోధన ఉంటుందని తెలిపారు. ఆరో తరగతిలో ఒక్కో పాఠశాలలో వంద సీట్లు అందుబాటులో ఉంటాయని వివరించారు. ఏడు నుంచి పదో తరగతి వరకు ఖాళీ సీట్లు భర్తీ చేస్తామని పేర్కొన్నారు. ఓసీలు రూ.200, ఎస్సీ,ఎస్టీ,బీసీ, వికలాంగులు, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులు రూ.125 దరఖాస్తు ఫీజు చెల్లించాలని కోరారు. ఇతర వివరాల కోసం www.tsmodelschools.com వెబ్‌సైట్‌ను సంప్ర దించాలని సూచించారు. ఇప్పటి వరకు 57,358 దరఖాస్తులొచ్చాయని వివరించారు.

అంబేద్కర్ వర్సిటీలో ప్రవేశాలకు చివరి తేది మార్చి 10

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో కొత్తగా ప్రవేశపెట్టిన పీజీ డిప్లొమా కోర్సు ల్లో ప్రవేశాలకు సంబంధించి దరఖాస్తులకు చివరి తేదీ వచ్చేనెల పదో తేదీ వరకు ఉన్నది. ఈ మేరకు వర్సిటీ రిజిస్ట్రార్ ఎవిఎన్ రెడ్డి, కామర్స్ విభాగం డీన్ ఆనంద్ పవార్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పీజీ డిప్లొమా ఇన్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్, పీజీ డిప్లొమా ఇన్ మార్కెటింగ్ మేనేజ్‌మెంట్, పీజీ డిప్లొమా ఇన్ హ్యూమన్ రిసో ర్సెస్ మేనేజ్‌మెంట్, పీజీ డిప్లొ మా ఇన్ ఆపరేషన్ మేనేజ్ మెంట్ కోర్సుల్లో ప్రవేశాలుంటాయని వివరించారు. ఆయా కోర్సుల్లో చేరేందుకు విద్యార్హతలు, ఫీజు, కోర్సుల వివరాలను www. braouonline.in లేదా www.braou.ac.in వెబ్‌సైట్ల ద్వారా చూడాలని కోరారు.

వీధి కుక్కల వీరంగం



స్టెరిలైజేషన్‌లో అవకతవకలు

- 2021లో కుక్కల సంఖ్య 4,61,145
- 2023లో 7 లక్షలకుపైగా కుక్కలు
- కుక్కల నియంత్రణకు జీహెచ్ఎంసీ చర్యలు శూన్యం
- పెరుగుతున్న కుక్క కాట్లు

నవతెలంగాణ-సిటీబ్యూరో

గ్రేటర్ హైదరాబాద్‌లో కుక్కల బెడద పెరుగుతోంది. వీధి కుక్కలను నియంత్రించాల్సిన జీహెచ్ఎంసీ చోద్యం చూస్తోంది. అంబర్‌పేట్ లాంటి ఘటన జరిగినప్పుడే బల్దియా హడావుడి చేస్తోంది తప్ప సీరియస్‌గా చర్యలు తీసుకున్న దాఖలాల్లేవని పలువురు ప్రజాసంఘాల నేతలు విమర్శిస్తున్నారు. కుక్కలను నియంత్రించడానికి స్టెరిలైజేషన్‌లో భారీగా అవకతకవలు జరిగాయనే విమర్శలూ లేకపోలేదు. అందుకు కుక్కల సంఖ్య పెరగడమే నిదర్శనం. జీహెచ్ఎంసీ పకడ్బందీగా ఆపరేషన్లు చేస్తే కుక్కల సంఖ్య తగ్గాలి తప్ప పెరుగుతోంది. 2021లో జీహెచ్ఎంసీ పరిధిలో 4,61,145, 2022లో 5 లక్షలు, ప్రస్తుతం 7లక్షలకుపైగా కుక్కలు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. కుక్క కాటు కేసులు సైతం వేలల్లో ఉంటున్నాయని వారే చెబుతున్నారు.

ఎన్‌జీఓలకు బాధ్యతలు

జీహెచ్ఎంసీ పరిధిలోని ఆరు జోన్లలో బ్లూక్రాస్ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. కుక్కలను నియంత్రించడంతోపాటు కుక్కకాటు కేసులను తగ్గించాలనే లక్ష్యంతో వీధి కుక్కల సర్వే చేపట్టారు. వీధి కుక్కల నియంత్రణలో భాగంగా రోజుకు 250 కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేస్తున్నట్టు అధికారులు చెబుతున్నారు. ఒక్కో ఎన్‌జీఓకు ఒక్కో జోన్ అప్పగించారు. ఎల్‌బీనగర్ జోన్‌ను పీపుల్ ఫర్ ఎనిమల్, శేరిలింగంపల్లి జోన్‌ను బ్లూ క్రాస్ ఆఫ్ హైదరాబాద్, సికింద్రాబాద్, కూకట్‌పల్లి జోన్లను వెట్ సొసైటీ ఫర్ ఎనిమల్ వెల్ఫేర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్, ఖైరతాబాద్ జోన్‌ను నవోదయ వెట్‌సొసైటీ, చార్మినార్ జోన్‌ను ఎనిమల్ వెల్ఫేర్ సొసైటీ సంస్థలకు అప్పగించారు.



తప్పుడు లెక్కలు

జీహెచ్ఎంసీలో పరిధిలో అధికారుల లెక్కల ప్రకారం 2021లో 4,61,145 కుక్కలు, 2022లో 5లక్షలు, 2023లో సుమారు 6 లక్షల కుక్కలు ఉన్నట్టు అంచనా. వీటిలో 75శాతం కుక్కలకు స్టెరిలైజేషన్ పూర్తయినట్టు మేయర్ ప్రకటించారు. జీహెచ్ఎంసీ ఐదు యానిమల్ కేర్ సెంటర్‌ల ద్వారా స్టెరిలైజేషన్, యాంటీరేబిస్ వ్యాక్సినేషన్ చేస్తున్నామన్నారు. జీహెచ్ఎంసీ ద్వారా 2020-21లో 50,091 వీధి కుక్కలకు, 2021-22లో 73,601, 2022-23లో 40,155 వీధి కుక్కలకు స్టెరిలైజ్ చేయబడిందని వెటర్నరీ అధికారులు వివరించారు. 2021లెక్కల ప్రకారం 4,61,145 కుక్కలు ఉన్నాయని, వాటిలో 1,99,182 కుక్కలకు ఆపరేషన్లు చేసినట్టు, మరో 2,61,963 కుక్కలకు ఆపరేషన్లు చేయాల్సి ఉందని అధికారులు తెలిపారు. అంటే తప్పుడు లెక్కలతో బల్దియా కాలయాపన చేస్తోందని నగరవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

75శాతం స్టెరిలైజేషన్ : మేయర్

వీధి కుక్కల దాడిలో బాలుడి మృతిపై మేయర్ గద్వాల్ విజయలక్ష్మి విచారం వ్యక్తం చేశారు. మంగళవారం అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. అంబర్‌పేట్ ఘటనపై విచారణకు అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పరంగా, జీహెచ్ఎంసీ తరపున బాలుడి తల్లిదండ్రులకు సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా యానిమల్ బర్త్ కంట్రోల్, యాంటీ రేబిస్ ఇంజక్షన్లను ప్రతి సర్కిల్‌కూ కేటాయించినట్టు మేయర్ తెలిపారు. వీధి కుక్కలపై వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడూ పర్యవేక్షించి తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఇద్దరు అధికారులతోపాటు ప్రతి సర్కిల్‌కు ఒక వాహనాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. నగరవ్యాప్తంగా 5.75లక్షల కుక్కలున్నాయని, వీటిలో 75శాతం కుక్కలకు స్టెరిలైజేషన్ పూర్తిచేసినట్టు మేయర్ వివరించారు. సమావేశంలో చీఫ్ వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ అబ్దుల్ వకీల్, సెంట్రల్ జోన్ డిప్యూటీ డైరెక్టర్ చక్రపాణిరెడ్డి, సికింద్రాబాద్ జోన్ అసిస్టెంట్ డైరెక్టర్ సద్గుణ, వెటర్నరీ ఆఫీసర్ బిక్యా బాణావత్, అంబర్పేట్ డిప్యూటీ కమిషనర్ వేణుగోపాల్ పాల్గొన్నారు.

ఆప్ ధర్నా

అంబర్‌పేట్ ఘటనపై విచారణ జరిపించి అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆప్ ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆప్ నాయకులు సుధాకర్ మాట్లాడుతూ.. కుక్కల నియంత్రణలో జీహెచ్ఎంసీ విఫలమైందన్నారు. స్టెరిలైజేషన్ కార్యక్రమంలో భారీగా అవకతవకలు జరుగుతున్నాయని, చేయకుండానే చేసినట్టు నిధులు కాజేస్తున్నారని అన్నారు. బాలుని కుటుంబానికి రూ.2కోట్ల పరిహారం, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

వీధి కుక్కల నియంత్రణలో జీహెచ్ఎంసీ విఫలం

వీధి కుక్కల దాడిలో బాలుడు చనిపోయిన ఘటన అత్యంత బాధాకరం. ఇలాంటి ఘటనలు ప్రతి ఏటా జరుగుతున్నాయి. వీధి కుక్కల దాడిలో ప్రతిరోజూ పదుల సంఖ్యలో జనం గాయాలపాలవుతున్నారు. 75 శాతం వీధి కుక్కలకు స్టెరిలైజేషన్ చేశామని నగర మేయర్ చెప్పినవన్నీ పచ్చి అబద్ధాలు. ఇంత పెద్ద సంఖ్యలో స్టెరిలైజేషన్ చేస్తే వీధి కుక్కల సంఖ్య ఎందుకు పెరిగింది? 2021లో 4,60,000 ఉన్న వీధి కుక్కల సంఖ్య నేడు 5 లక్షల 75 వేలకు ఎలా పెరిగింది? వీధి కుక్కల నియంత్రణ చర్యలు చేపట్టే బాధ్యతను జీహెచ్ఎంసీ వదిలేసి ప్రయివేటు స్వచ్ఛంద సంస్థలకు అప్పజెప్పడం చాలా నష్టం. జీహెచ్ఎంసీ పూర్తిస్థాయి బాధ్యత వహించి తగిన సిబ్బందిని ఏర్పాటు చేసుకొని, వీధి కుక్కల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి. వీధి కుక్కలు అధికంగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

ఎం శ్రీనివాస్- సీపీఐ(ఎం) నగర కార్యదర్శి, గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ

పట్టాలు ఇచ్చేదాక పోరాటమే

(మొదటిపేజీ తరువాయి)

ఆధ్వర్యంలో 28 రోజులు కిందట సుమారు 3500 గుడిసెలు వేసుకున్న విషయం తెలిసిందే. వీరికి మద్దతు తెలిపేందుకు మంగళవారం వచ్చిన సుదర్శన్‌కు గుడిసెవాసులు బైక్‌ర్యాలీ నిర్వహించి స్వాగతం పలికారు. సీఆర్ నగర్ నుంచి గుడిసెల ప్రాంతం వరకు కోలాటాలు డప్పు చప్పుళ్లు, నృత్యాలు చేస్తూ ర్యాలీ నిర్వహించి అనంతరం జిల్లా కార్యదర్శి బందు సాయిలు అధ్యక్షతన జరిగిన గుడిసెవాసుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాలు నిరుపేదలకు సొంత ఇల్లు నిర్మిస్తామని హామీ ఇచ్చి తుంగలో తొక్కాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఒక్క ఇల్లు కట్టిన పాపాన పోలేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం అక్కడక్కడ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించినా ప్రజలకు పంపిణీ చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో భూ పోరాటాలు జరుగుతున్నాయని అన్నారు. రోజుకు రూ.500 కూలీకి వెళ్తూ తినితినక.. అద్దె భవనాల్లో, ఇరుకు గదుల్లో జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి పేదలు రాష్ట్రవ్యాప్తంగా 22 జిల్లాల్లోని 52 సెంటర్లలో వేలమంది నిరుపేదలు ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్నారని తెలిపారు. సీఎం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. సభలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దామర కిరణ్, నాయకులు కంపేట రాజన్న, చెన్నూరు రమేష్, పొలం రాజేందర్, జిల్లా కమిటీ సభ్యులు, గుడిసెవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అనంతరం ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం పస్రా గ్రామంలోని ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న వారికి మద్దతు తెలిపి మాట్లాడారు. గూడు లేని నిరుపేదలంతా ఐక్యంగా పోరాడితేనే ఇండ్లు, ఇండ్ల స్థలాలు దక్కుతాయని స్పష్టంచేశారు. బీజేపీ ప్రభుత్వం పేదలను పట్టించుకోకుండా బడాబడా పారిశ్రామికవేత్తలకు వేలకు వేల ఎకరాలు నామ మాత్రపు ధర కన్నా అతి తక్కువ ధరకు కట్టబెడుతోందని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది పేదలు ఇండ్ల స్థలాల కోసం పోరాటం చేస్తుంటే మొన్నటి అసెంబ్లీ సమావేశాల్లో ఈటల రాజేందర్ టిఫిన్ చేసేందుకు అసెంబ్లీ హాల్లో తనకు రూమ్ లేదని మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజా ప్రయోజనాల కన్నా స్వప్రయోజనాలకి ప్రాధాన్యతను ఇస్తూ ఆ పార్టీ తన ఆలోచన విధానాన్ని అసెంబ్లీ సమావేశాల సాక్షిగా బయటపెట్టిందని తెలిపారు. కమ్యూనిస్టులు నిరంతరం పేద ప్రజల పక్షాన ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎన్నో వ్యయ ప్రయాస పడి పోరాడి, అరెస్టులకు భయపడకుండా మహిళలు చూపిన పోరాట పటిమ వెలకట్టలేనిదన్నారు. మార్చి నెలలో పార్టీ ఆధ్వర్యంలో గుడిసె వాసుల పట్టాల కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, జిల్లా నాయకులు, పొదిళ్ల చిట్టిబాబు, బీరెడ్డి సాంబశివ, సామ చంద్రారెడ్డి, అంబాల పోశాలు తదితరులు పాల్గొన్నారు.

మహిళా కమిషన్‌కు వివరణ ఇచ్చా...

- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

న్యూఢిల్లీ : జాతీయ మహిళ కమిషన్‌కు పూర్తి వివరణ ఇచ్చానని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. గవర్నర్ పనితీరుపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సీడబ్ల్యూ) జారీ చేసిన నోటీసులపై స్పందన తెలిపేందుకు మంగళవారం నాడిక్కడ కమిషన్ ముందు కౌశిక్ రెడ్డి విచారణకు హాజరయ్యారు.

రూ.11 లక్షల కోట్లు హుష్‌కాకి

న్యూఢిల్లీ : అదానీ గ్రూపు షేర్లు కొనుగోలు చేసిన మదుపర్లకు పూడ్చుకోలేని నష్టాలు చవి చూస్తున్నారు. హిండెన్‌బర్గ్ రిపోర్ట్ దెబ్బకు స్టాక్ మార్కెట్‌లో అదాని కంపెనీల షేర్లలో పతనం కొనసాగుతూనే ఉన్నది. తీవ్ర అమ్మకాల ఒత్తిడితో నెల రోజుల లోపే గౌతమ్ అదానీ కంపెనీల సంపద రూ.11 లక్షల కోట్లు ఆవిరయ్యింది. ఇది మొత్తం అదానీ గ్రూపు మార్కెట్ క్యాపిటలైజేషన్‌లో 57 శాతానికి సమానం. మంగళవారం నాటికి అదానీకి చెందిన 10 స్టాక్స్ విలువ రూ.8.2 లక్షల కోట్లకు పడిపోయింది. హిండెన్‌బర్గ్ రిపోర్ట్ ముందు రోజు అయినా.. జనవరి 24న ఈ స్టాక్స్ మార్కెట్ క్యాపిటలైజేషన్ విలువ ఏకంగా రూ.19.2 లక్షల కోట్లుగా ఉన్నది. గౌతమ్ అదానీకి కీలకమైన అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్ విలువ 61 శాతం క్షీణించింది. అదానీ పోర్ట్స్ గరిష్ట స్థాయిల నుంచి 40 శాతం పడిపోయింది. షేర్ల వరుస పతనంతో ప్రపంచ కుబేరుల్లో రెండో స్థానంలో ఉన్న అదానీ ఏకంగా 25 స్థానానికి పతనమయ్యారు. మంగళవారం సెషన్‌లో అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్ ధర మరో 3.55 శాతం పతనమై రూ.1,563కు పడిపోయింది. 2022 డిసెంబర్‌లో ఈ సూచీ ఏకంగా రూ.4,190 గరిష్ట స్థాయికి చేరింది. ఆ సమయంలో ఈ కంపెనీ షేర్ కొనుగోలు చేసిన మదుపర్లు.. భారీ నష్టాలతో బోరుమంటున్నారు. అదానీ గ్రీన్ ఎనర్జీ 5 శాతం, అదాని టోటల్ గ్యాస్ 5 శాతం, అదానీ ట్రాన్స్‌మిషన్ 4.99 శాతం, అదానీ విల్మర్ 4.35 శాతం, ఏసీసీ 1.15 శాతం చొప్పున పతనమయ్యాయి. అదానీ పోర్ట్స్ అండ్ సెజ్, అదానీ పవర్ సూచీలు మాత్రమే లాభాల్లో నమోదయ్యాయి. అదానీ కంపెనీలు తీవ్ర ఎకౌంట్స్ మోసాలకు, కృత్రిమంగా షేర్ల ధరలను పెంచుకుంటున్నాయని హిండెన్‌బర్గ్ తన రిపోర్ట్‌లో వెల్లడించిన విషయం తెలిసిందే. ఆ దెబ్బకు అదానీపై జాతీయ, అంతర్జాతీయ ఇన్వెస్టర్లు విశ్వాసాన్ని కోల్పోయారు. దీంతో అదానీ గ్రూపు కంపెనీల్లోని షేర్లను కొనడానికి ఎవరూ ఆసక్తి చూపడం లేదు. ఈ ప్రభావంతో ఆ స్టాక్స్ విలువ నెల రోజులగా క్రమంగా పడిపోతోందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. మంగళవారం సెషన్‌లో బీఎస్ఈ సెన్సెక్స్ 18.82 పాయింట్లు కోల్పోయి 60,673 వద్ద నమోదయ్యింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 18 పాయింట్లు తగ్గి 17,827 వద్ద ముగిసింది.

కాలువల నిర్మాణమెప్పుడు...?!

ఆయకట్టుకు చేరని నీళ్లు

- పెరుగుతున్న అంచనాలు
- జనం సొమ్ముకు తూట్లు
- రీడిజైన్లతోనూ ఆర్థికంగా దెబ్బే

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

ఇల్లు అలకగానే పండుగ కాదనేది నానుడి. ఈ సామెత సాగునీటి ప్రాజెక్టులకు సరిగ్గా సరిపోతుందని నిపుణులు చెబుతున్న మాట. ప్రభుత్వాల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ల ధనదాహం మూలంగా విలువైన జనంసొమ్ము ప్రాజెక్టుల్లో దుర్వినియోగమవుతున్నది. ఆపైన ప్రజలే ఆ ఆర్థిక భారాన్ని మోయాల్సి వస్తున్నది. సాగునీటి ప్రాజెక్టుల ను సంపూర్ణంగా నిర్మించని ఫలితంగా ఆశించిన ప్రయోజ నాలు నెరవేరడం లేదు. పూర్తిస్థాయి ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) ప్రకారం ప్రాజెక్టులు కడితే ఆర్థిక నష్టాలు ఉండ వనేది సాగునీటిరంగంలో అనుభవమున్న వ్యక్తుల మాట. రాష్ట్రంలోని దాదాపు అన్నీ ప్రాజెక్టుల నిర్మాణాలు ప్రభుత్వాలు, కాంట్రాక్టర్లతో కుదుర్చుకున్న డీపీఆర్ ఒప్పందం (అగ్రిమెంట్) ప్రకారం లేవు. ఈ నేపథ్యంలోనే పూర్తిస్థాయిలో ఆయకట్టు ఉనికిలోకి రాలేదనే విమర్శలు ఇప్పటికే ఉన్నాయి.

సంపూర్ణ ప్రాజెక్టు అంటే..

పూర్తిస్థాయి ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్) తయారైనప్పటి నుంచి నిర్ణయించిన రేట్లనే అమలుచేయాలి. నిర్ణీత కాలంలో పూర్తి చేయాలి. అప్పుడే అది సమగ్ర ప్రాజెక్టు అవుతుంది. కానీ భూసేకరణ జరగలేదనీ, బిల్లులు ఇవ్వడం లేదంటూ కాంట్రాక్టర్లు అదనపు నిధుల కొరకు వెంపర్లాడుతూ అంచనాల సవరణ(రివైజ్డ్ ఎస్టిమేట్లు) పేరుతో డీపీఆర్‌లో ఉన్న మొత్తం కంటే నాలుగైదు రెట్లు పెంచిన సందర్భాలూ ఎన్నో. ఈ తరహా ప్రాజెక్టులు రాష్ట్రం లో ఎక్కువగానే ఉన్నాయి. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు రూ. 40.15 కోట్లతో ప్రారంభించి రూ. 3000 కోట్లు వ్యయం చేసినా మొదటి దశ పూర్తికాలేదు. కల్వకుర్తి, బీమా, నెట్టెంపాడు, శ్రీరాంసాగర్ రెండోదశ తదితర భారీ ప్రాజెక్టులు ఆ కోవలేకే వస్తాయి. అలాగే ఆసీఫాబాద్‌ను ఆనుకుని ఉన్న జగన్నాథపురం ప్రాజెక్టు రూ. 60 కోట్లతో చేపట్టి రెండు దశాబ్దాలు దాటింది. ఇప్పటివరకు దానికి రూ. 250 కోట్లు ఖర్చుపెట్టినా పూర్తికాకపోవడం గమనార్హం.

ఎవరెవరు..ఎంతెంత

రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచే నిర్మాణంలో ఉన్నాయి. ఆయా రాజకీయ పార్టీల పరిపాలనాకాలంలో శ్రీకారం చుట్టారు. చంద్రబాబు ప్రభుత్వ పాలనలో రూ. 17 వేల కోట్లు ఖర్చుపెట్టగా, వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి హయాంలో రూ. 92 వేల కోట్లు వ్యయం చేసినట్టు అధికారిక సమాచారం. ఇకపోతే రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు గత ఏనిమిదేండ్లుగా ఈ సాగునీటి పథకాలపై రూ. 1.5 లక్షల కోట్లు వెచ్చించారు. అయినా రాష్ట్రంలో ఏ ఒక్క ప్రాజెక్టూ సంపూర్ణంగా నిర్మాణం జరగలేదనేది సాగునీటిరంగ నిపుణులు అంటున్నారు.



రివిట్‌మెంట్ పనులే కీలకం

ప్రాజెక్టు పూర్తికావడమంటే ఆ ప్రాజెక్టు డిజైన్‌లో చెప్పినట్టుగా రివిట్‌మెంటుతోపాటు కాలువల లైనింగ్ పనులూ జరగాలి. లైనింగ్ కోసం పూర్తిస్థాయి పరిమాణంతో కూడిన సిమెంట్ పనులు జరగకపోతే ప్రాజెక్టు ఆయకట్టుకు న్యాయం జరగదు. ప్రాజెక్టు పూర్తయిన తర్వాత 100 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తే కేవలం 50 క్యూసెక్కులు మాత్రమే కాలువ చివరి ఆయకట్టును చేరుతుంది. నీరు భారీగా వృథా అవడమేగాక , సహజంగానే ఆయకట్టుకూ తీవ్ర నష్టం జరుగుతున్నది. బ్రాంచ్ కెనాళ్లు, రివిట్‌మెంటు, లైనింగ్ పనులు పెండింగ్‌లో ఉంటూనే ఉన్నాయి. కాలువల్లో చెట్లు, చెత్తాచెదారం పేరుకుపోయి నీళ్లు భూమిలోకి ఇంకిపోతున్నాయి. అలాగే అవి నీటి ప్రవాహానికి ఆటంకంగా తయారవుతున్నాయి. ప్రాజెక్టు పూర్తయిందని చెప్పాలంటే కాలువల నిర్మాణమే అత్యంత ముఖ్యం. ఆ పనులను వదిలేసి ప్రభుత్వాలు మాత్రం ప్రాజెక్టులు పూర్తయ్యాయని చెబుతుంటాయి. తద్వారా నష్టమే తప్ప లాభం జరగదు.

ఎందుకు అసంపూర్ణం..?

రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినప్పుడల్లా కాంట్రాక్టర్లు మారతారు. డీపీఆర్లనూ సవరిస్తారు. డీపీఆర్‌ను మార్చకపోతే పాత కాంట్రాక్టర్లనే కొనసాగించాల్సి వస్తున్నది. పాతవారిని తొలగించాలంటే ప్రాజెక్టును రీడిజైన్ చేయాలి. అందులో మార్పులు చేస్తూ కొత్త డీపీఆర్‌ను సర్కారు తయారుచేసి, ఆమేరకు నిర్మాణ ప్రణాళిక రూపొందించుకోవాలి. నేటి ప్రభుత్వాలు అదే చేస్తున్నాయి. తద్వారా ప్రజాధనం వృథా అవుతున్నది. అవసరం ఉన్నా , లేకున్నా డీపీఆర్లల్లో మార్పులు చేస్తూ తమ రాజకీయ ప్రయోజనాలను నెరవేర్చుకునే పనిలో ప్రభుత్వాలు ఉంటున్నాయి. ఆ నేపథ్యంలో ప్రజలపై ఆర్థిక భారాలు తప్ప, మరే ఇతర లాభం లేదని సాగునీటిరంగ నిపుణులు చెబుతున్నారు.

అనుమతులు

సాధారణంగా ప్రాజెక్టుల నిర్మాణాలు జరగాలంటే నాలుగు రకాల అనుమతులు తీసుకోవాలి. కేంద్ర జలసంఘం(సీడబ్ల్యూసీ), అటవీశాఖ, పర్యావరణం, సాంకేతిక అనుమతులు తప్పనిసరి. వీటిలో ఏదీ సరిగ్గా లేకపోయినా ప్రాజెక్టు నిర్మించడానికి వీలుండదు. ప్రభుత్వాలు ముందు, వెనకా అనుమతులు తీసుకుని నిర్మాణం చేపడుతుంటాయి.

కాస్ట్-బెనిఫిట్ రేషియో

డీపీఆర్లల్లో సాంకేతిక అంశాలను ఎప్పటికప్పుడు మార్చడం మూలంగా సవరణ అంచనాలు పెరిగి ఆర్థికభారంతోపాటు నిర్మాణమూ ఆలస్యమవుతుంది. సాంకేతిక విషయాలనూ పరిశీలించినప్పుడు కాస్ట్-బెనిఫిట్ రేషియో 1:4 లేదా 1:5కు మించరాదు. అంటే ఏదైనా ప్రాజెక్టుపై పెట్టిన పెట్టుబడి కనీసం నాలుగైదు సంవత్సరాల్లో తిరిగి రాబట్టుకోవాల్సి ఉంటుంది. కానీ నేడు నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల్లో రెండు దశాబ్దాలు గడిచినా సర్కారుకు పెట్టిన పెట్టుబడి తిరిగిరావడంలేదు. శ్రీరాంసాగర్, జూరాల, నాగార్జునసాగర్ మినహా మిగిలిన అన్నీ ఎత్తిపోతల(లిఫ్ట్ ఇరిగేషన్)పథకాలే కావడం తెలిసిందే. ఈ ప్రాజెక్టుల జీవితకాలం 25 సంవత్సరాలు మాత్రమే. ఆలోపుగానీ, ఆ తర్వాతగానీ పంపులు, పైపులు మార్చాల్సి ఉంటుంది. రివిట్‌మెంట్, లైనింగ్ పనులకు మరమ్మతులు కచ్చితంగా చేయాల్సిందే.

లేకపోతే ఆ పథకం ప్రయోజనాలు పూర్తిస్థాయిలో వినియోగదారులకు చేరవు. కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా ప్రాజెక్టులకు 70 శాతం లైనింగ్ పనులను గత ప్రభుత్వాలు పూర్తిచేయగా, ప్రస్తుత ప్రభుత్వం పంపులు ఫిట్ చేసింది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఎనిమిది లక్షల ఆయకట్టుకుగాను నాలుగు లక్షల ఎకరాలకే కాలువలు ఉన్నాయి. ఆదిలాబాద్ మధ్యతరహా ప్రాజెక్టులకు బ్రాంచ్ కెనాళ్ల ద్వారా పంటల కాలువలకు నీటి సరఫరా వ్యవస్థ లేదు. శ్రీరాంసాగర్ రెండో దశ కాలువల లైనింగ్ పనులు పూర్తికాక తుంగలు మొలిచాయి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో నెదర్లాండ్స్ దేశం సహకారంతో నిర్మించిన చిన్న పథకాలైన బెక్కెం లిఫ్ట్, గూడెం, బొడబండ, జటాపూర్, కొడూరు, గోపాలపురం, చలపాడు, చిన్నమర్రూర్ ప్రాజెక్టులకు పట్టినగతే ఈ లిఫ్ట్ పథకాలకూ పడుతుంది.

సర్కారు ఏం చేయాలి ?

రాష్ట్ర ప్రభుత్వం డీపీఆర్‌ను కచ్చితంగా అమలుచేయాలి. ప్రాజెక్టులను సత్వరమే నిర్మాణం చేపట్టి డీపీఆర్ ప్రకారం సమయానుకూలంగా పూర్తిచేయించగలిగితేనే సత్ఫలితాలు వస్తాయని సాగునీటిరంగ నిపుణులు సారంపల్లి మల్లారెడ్డి తెలిపారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ అగ్రిమెంట్ పొడిగించరాదనీ, ఆమేరకు పనిచేయని కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు. ప్రజాధనం వృథా కాకుండా ప్రాజెక్టులను నిర్మించాలి. కాగా రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులు ఇప్పుడు అసంపూర్ణంగానే ఉండటం అందరికి తెలిసిందే. ప్రాజెక్టులకు కేటాయించిన నిధులు బడ్జెట్‌లో స్పష్టంగా చూపించాలి. పారదర్శకత ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. రహస్యం ఉండకూడదు. నిధుల నిర్వహణ విషయంలో పారదర్శకత అవసరమనేది. సాగునీటిరంగ విశ్లేషకుల మాట.

ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు

- ఇంటర్ పరీక్షలను సజావుగా నిర్వహించండి
- అధికారులకు మంత్రి సబిత ఆదేశం
- హాజరు కానున్న 9,51,022 మంది విద్యార్థుల
- 1,473 పరీక్షా కేంద్రాల ఏర్పాటు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో వచ్చేనెల 15 నుంచి ఏప్రిల్ నాలుగో తేదీవరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సజావుగా నిర్వహించాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో ఇంటర్మీడియట్ పరీక్షల ఏర్పాట్లను మంత్రి సమీక్షించారు. ఇంటర్ పరీక్షల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షలు రాసేలా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా 1,473 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు. ఈ పరీక్షలకు 9,51,022 మంది విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే ఈ పరీక్షలకు విద్యార్థులు ఉదయం 8.45 గంటలకే కేంద్రాల్లోకి వచ్చి తమ స్థానాల్లో కూర్చోవాలని కోరారు. లక్షలాదిమంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. జిల్లా స్థాయిలో హైపవర్ కమిటీలను కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటు చేశామనీ, పరీక్షల నిర్వహణ బాధ్యత ఈ కమిటీలదేననీ మంత్రి స్పష్టం చేశారు. జిల్లాల్లో అన్ని విభాగాల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పరీక్షలను నిర్వహించాలని కలెక్టర్లకు సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో నిఘా ఉంచేందుకు, పరీక్షలను పారదర్శకంగా నిర్వహించేందుకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన సదుపాయాలు కల్పించాలనీ, తప్పనిసరిగా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పరీక్షా కేంద్రాలకు సమయానికి విద్యార్థులు చేరుకునే విధంగా బస్సులను నడపడం జరుగుతుందని పేర్కొన్నారు. పరీక్షల సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తక్షణమే పరిష్కరించేందుకు ప్రతి జిల్లాకూ ప్రత్యేక అధికారులను నియమిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిట్టల్, విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, ఉన్నత విద్యా మండలి చైర్మెన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ రవీందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మార్చి 22 నుంచి భారత్ జోడో క్రికెట్ టోర్నమెంట్

- మాజీ ఎంపీ వి హనుమంతరావు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాహుల్‌గాంధీ నిర్వహించిన భారత్ జోడోకు మద్దతుగా మార్చి 22 నుంచి 25 వరకు భారత్ జోడో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తామని మాజీ ఎంపీ వి హనుమంతరావు వెల్లడించారు. రాజీవ్ గాంధీ పేరుతో 15 ఏండ్ల నుంచి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని వివరించారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఈసారి భారత్ జోడో ఆలిండియా అండర్ 19 టీ 20 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీల్లో దేశ వ్యాప్తంగా 17 టీమ్స్ పాల్గొంటాయని తెలిపారు.

బాలుడి కుటుంబాన్ని ఆదుకోవాలి

కుక్కల దాడిలో మరణించిన బాలుడి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని వీహెచ్ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో కుక్కల వలన చాలా మంది పిల్లలు చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కుక్కల నియంత్రణ చేపట్టాలన్నారు. వీధి కుక్కలను నియంత్రణ చేయకపోతే చిన్న పిల్లలపై దాడులు పెరుగుతాయని హెచ్చరించారు.

బీఆర్ఎస్ కార్యకర్తలను వెంటనే అరెస్టు చేయాలి

- సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

యూత్ కాంగ్రెస్ నేత తోట పవన్‌పై దాడికి పాల్పడిన బీఆర్ఎస్ కార్యకర్తలను వెంటనే అరెస్టు చేయాలని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి నిర్వహించిన హాత్ సే హాత్ జోడో యాత్రలో పాల్గొన్న పవన్‌పై బీఆర్ఎస్ కార్యకర్తలు దాడి చేయడం అప్రజాస్వామిక చర్య అని పేర్కొన్నారు. దాడిని ప్రోత్సహించిన, దాడికి పాల్పడిన నిందితులను వెంటనే పోలీసులు అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దాడిని ఖండిస్తూ రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నిర్వహించిన ఆందోళన కార్యక్రమాలను పోలీసులు అడ్డుకోవడం సరికాదని తెలిపారు.

ఏప్రిల్ 3న చలో ఢిల్లీ

- అఖిల భారత మత్స్యకారులు, మత్స్యకార్మిక సమాఖ్య పిలుపు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వం తన బడ్జెట్‌లో మత్స్యకారులకు అతి తక్కువగా నిధులు కేటాయించటాన్ని నిరసిస్తూ.. ఏప్రిల్ మూడున చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు అఖిల భారత మత్స్యకారులు, మత్స్యకార్మిక సమాఖ్య ప్రధాన కార్యదర్శి పులివిల్లై స్టాన్లీ తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్‌లో జరిగిన తమ సమాఖ్య జాతీయ కార్యవర్గ సమావేశంలో నిర్ణయించామని ఆయన వెల్లడించారు. ఆ సమావేశాలు సోమ, మంగళవారాల్లో హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగాయి. ఆ సంఘం జాతీయ అధ్యక్షులు దేవి శశి బర్మన్ అధ్యక్షతన పలు తీర్మానాలను ఆమోదించారు. దేశవ్యాప్తంగా మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ఏప్రిల్ 3న ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద మత్స్యకారులతో భారీ ఎత్తున ధర్నా నిర్వహించేందుకు కార్యవర్గ సమావేశం పిలుపునిచ్చింది. సమావేశంలో అఖిల భారత మత్స్యకారులు, మత్స్యకార్మిక సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ కె. హేమలత, టి మనోహరన్, బషీర్ కుట్టాయి, ఉమా సర్కార్, జాతీయ కోశాధికారి జి మమత, జాతీయ కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ మెహఫసు రెహమాన్, జాతీయ కమిటీ సభ్యులు గోరింకల నర్సింహ, సిహెచ్ రమణి తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశాల్లో హైదరాబాద్ జిల్లా అధ్యక్షురాలు కొప్పు పద్మను సంఘం జాతీయ కమిటీ సభ్యురాలిగా ఎన్నుకున్నారు. ఆమె హైదరాబాద్ జిల్లా మత్స్య సహకార సంఘాల సమాఖ్య చైర్మెన్‌గా గతంలో పనిచేశారు.

సంపాదకీయం


ఈ పనికి ముగింపు ఎన్నడు?

దేశంలోనే మానవ వ్యర్థాలను శుభ్రపరచే వృత్తిలో ఎవరూలేరని కేంద్ర ప్రభుత్వం తాజాగా పార్లమెంటులో ప్రకటించింది. కానీ, అధికారిక లెక్కల ప్రకారమే సెప్టిక్ ట్యాంకులు, మురుగు కాలువలను శుభ్రంచేసే క్రమంలో వందల మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. పార్లమెంటులో ప్రభుత్వ ప్రకటనకు, అధికారిక లెక్కలకు పొంతన లేదు.

దేశీయంగా చాలా ప్రాంతాల్లో మానవ వ్యర్థాలను మురుగు కాలువల్లోకి వదులుతున్నారు. దానివల్ల వ్యాధులు ప్రబలుతున్నాయి. నానాటికీ ఆధునిక సాంకేతికత అందుబాటులోకి వస్తోంది. ఆ సాంకేతికతతో వ్యర్థాల తొలగింపునకు మెరుగైన యంత్రాలను వాడుకోవచ్చు. అలా చేయకపోవడమే ఈ పరిణామాలకు కారణం. దీనిపై ప్రజలకు సరైన అవగాహన కల్పించాలి.

నిజానికి, ఇండియాలో మానవ వ్యర్థాలను తొలగించే పనిలో నిమగ్నమైన వారు యాభై ఎనిమిది వేల మందికి పైగా ఉన్నట్టు ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి. ఈ విధానాన్ని నిషేధించి, మాన్యువల్ స్కావెంజర్లకు పునరావాసం కల్పించేందుకు 2013లోనే అప్పటి కేంద్ర ప్రభుత్వం చట్టం తెచ్చింది. ఆ చట్టాన్ని మోడీ సర్కార్ అసలు అమలు చేసిందే లేదు. పైగా ఆ కార్మికులే లేరని నిండు పార్లమెంటులో చెప్పింది నిజమేనా?

ఏ ప్రభుత్వమూ తన ప్రజలను చావు కోసం, విష వాయువుల గదుల్లోకి పంపదు. కానీ, మన దేశంలో ప్రతి నెలా నలుగురైదుగురు కార్మికులు పారిశుధ్య పనుల్లో ప్రాణాలు కోల్పోతున్నారని, 2019 సెప్టెంబర్ 18న సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. మ్యాన్‌హోళ్లు, సెప్టిక్ ట్యాంకుల్లో వ్యర్థాలను తొలగించే క్రమంలో ఇప్పటికీ ఎంతోమంది ప్రాణాలు కోల్పోతుండటం ఆధునిక సమాజానికే ఒక మాయని మచ్చ. దేశంలో పారిశుధ్య పనుల్లో ఉన్నది తొంభై అయిదు శాతం దళితులే. ఐదు శాతం మంది ఆదివాసులు.




సమాజం మల మూత్రాల మురికి కాల్వగా మారితే, శుద్ధి చేసేది మాన్యువల్ స్కావెంజర్లు. సమాజం చెత్త కుప్పగా, కుప్ప తొట్టిగా మారితే రోగాల బారిన పడకుండా శుభ్రం చేసే నిజమైన స్వచ్ఛ సైనికులు వారు. సఫాయి కార్మికులు ఈ విధమైన దోపిడీ పీడనలకు, తీవ్ర సామాజిక వివక్షకు గురవుతున్నప్పుడు, ఎస్సీ ఎస్టీలపై అత్యాచారాల నిరోధక చట్టం-1989ను వర్తింపజేసి, తగిన భద్రత, రక్షణ కల్పించవలసి ఉంటుంది. కానీ, ఎక్కడా ఇది అమలు కావడం లేదు. అంతే కాదు, పదిహేడవ అధికరణం కింద, అంటరానితనం, కుల వివక్షలను నిషేధించిన రాజ్యాంగాన్ని ఆయా యాజమాన్యాలు, ప్రభుత్వాలు కూడా ఉల్లంఘిచటం వాటి బాధ్యతా రాహిత్యానికి పరాకాష్ట. సఫాయి కర్మచారి వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా-2014కేసులో సుప్రీంకోర్టు తీర్పునిస్తూ, రాష్ట్రాలు చట్టాలకు కట్టుబడి తమ విధులను పాటించకపోవడం... పారిశుధ్య కార్మికుల విషయంలో రాజ్యాంగాన్ని, సంబంధిత చట్టాలను ఉల్లంఘించడమేనని స్పష్టం చేసింది.

సెప్టిక్ ట్యాంకులు మనుషులు శుభ్రం చేయడానికి వీలుగా ఉండవు. ఈ సమస్యను స్వచ్ఛ భారత్ కార్యక్రమం సైతం పట్టించుకోలేదు. దుర్గంధ వాయువుల నుంచి పారిశుధ్య కార్మికులను రక్షించుకోడానికి చేతి రుమాళ్లు సరిపోతాయని సంబంధిత కాంట్రాక్టర్లు కొందరు అంటున్నారంటే కార్మికుల ప్రాణాలంటే వారికి ఎంత చులకనో అర్థమవుతుంది. ప్రభుత్వాలు సైతం నేరుగా బాధ్యత వహించకుండా తప్పించుకుంటున్నాయి. వ్యర్థాల తొలగింపులో యాంత్రీకరణను తప్పనిసరి చేస్తూ ఉన్న చట్టాన్ని ఈ ప్రభుత్వం ఎందుకు అమలుచేయడంలేదు? వీరికి ఇతర ఉపాధి మార్గాలు చూపించకుండా మోడీ సర్కార్ ఎందుకు తాత్సారం చేస్తోంది? వారి పునరావాసం, సంక్షేమం కోసం కనీస నిధులు కూడా ఎందుకు ఖర్చు చేయడంలేదు? ఆయా కుటుంబాల పిల్లలకు తగిన విద్యావకాశాలు ఎందుకు కల్పించడం లేదు? వంటి జవాబు లేని ప్రశ్నలనేకం.

దేశీయంగా చాలా ప్రాంతాల్లో మానవ వ్యర్థాలను మురుగు కాలువల్లోకి వదులుతున్నారు. దానివల్ల వ్యాధులు ప్రబలుతున్నాయి. నానాటికీ ఆధునిక సాంకేతికత అందుబాటులోకి వస్తోంది. ఆ సాంకేతికతతో వ్యర్థాల తొలగింపునకు మెరుగైన యంత్రాలను వాడుకోవచ్చు. అలా చేయకపోవడమే ఈ పరిణామాలకు కారణం. దీనిపై ప్రజలకు సరైన అవగాహన కల్పించాలి. మురుగు నీరు, ఇతర వ్యర్థాలు ఉత్పత్తి అయ్యే ప్రదేశంలోనే వాటిని సురక్షితంగా భూమిలోకి పంపించే పద్ధతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. అందుకోసం ప్రత్యేక గుంతలు, మురుగు నీటి శుద్ధి వ్యవస్థలను ఏర్పాటు చేసుకునేలా చూడాలి. అపార్ట్‌మెంట్లు, కార్యాలయాలు వంటి చోట్ల వ్యర్థ జలాన్ని అక్కడే శుద్ధి చేసే ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవాలి. మ్యాన్‌హెూళ్ల వంటి వాటిని శుభ్రం చేయడానికి బండికూట్ వంటి రోబోలను విరివిగా వినియోగించాలి. బయో టాయిలెట్ల వంటి సాంకేతికతను ఆచరణలోకి తేవాలి. అందుకు ప్రభుత్వాలు తగినంత నిధులు కేటాయించాలి. స్వచ్ఛభారత్ అంటూ అందమైన నినాదాలిచ్చే మోడీ సర్కార్ జాతీయ మానవ హక్కుల కమిషన్ సూచించినట్టుగా సఫాయీ కర్మచారీల ఆర్థిక పరిస్థితిని అంచనావేసి, వారికి తగిన జీవనోపాధి కల్పించాలి.

రెండో ఏడాదిలోకి ఉక్రెయిన్ సంక్షోభం - స్టార్ట్ రెండో ఒప్పందాన్ని సస్పెండ్ చేసిన రష్యా!

అమెరికాతో ఉన్న నూతన వ్యూహాత్మక ఆయుధ పరిమితి ఒప్పందం (స్టార్ట్) నుంచి తాత్కాలికంగా తప్పుకుంటున్నట్లు రష్యా అధ్యక్షుడు వ్లదిమిర్ పుతిన్ మంగళవారంనాడు రష్యన్ పార్లమెంటు సమావేశంలో ప్రకటించాడు. 1991లో కుదిరిన స్టార్ట్ ఒకటవ ఒప్పందం ప్రకారం రెండు దేశాలూ ఆరువేల చొప్పున అణ్వాయుధాలు, పదహారు వందల ఖండాంతర క్షిపణులు, బాంబర్లకు మించి కలిగి ఉండరాదు. దీని గడువు 2009లో ముగిసింది. తరువాత 2010లో కుదిరిన రెండవ ఒప్పందం ప్రకారం 2026 నాటికి రెండు దేశాలూ వాటిని ఇంకా తగ్గించాల్సి ఉంది. పుతిన్ ప్రకటన మీద అమెరికా స్పందన వెల్లడి కావాల్సి ఉంది. ఉక్రెయిన్ వివాదాన్ని పశ్చిమ దేశాలే ప్రారంభించాయని దాన్ని ముగించేందుకు రష్యా తన బలాన్ని వినియోగిస్తున్నదని పుతిన్ పార్లమెంటు సమావేశంలో చెప్పాడు. ఇప్పటికీ సంప్రదింపులకు ద్వారాలు తెరిచే ఉంచామని పరస్పర సమానత్వం, భద్రత ప్రాతిపదికన అవి ఉండాలని అన్నాడు. నాటో విస్తరణ గురించి నిజాయితీలేని సమాధానాలు చెబుతున్నారని అన్నాడు. స్థానిక వివాదాన్ని ప్రపంచ స్థాయికి తీసుకుపోయేందుకు అమెరికా చూస్తున్నదని, ఉక్రెయిన్ పౌరులు తమ పశ్చిమ దేశాల యజమానుల చేతిలో బందీలుగా మారారని పుతిన్ అన్నాడు.



ఎం. కోటేశ్వరరావు

రెండవ ప్రపంచ యుద్ధం తరువాత సామ్రాజ్యవాదులు జరిపిన అనేక యుద్ధాలు దశాబ్దాల తరబడి సాగినవి ఉన్నప్పటికీ 2022 ఫిబ్రవరి 24న ప్రారంభమైన ఉక్రెయిన్ యుద్ధం ప్రపంచాన్ని కుదిపివేసింది. ఇప్పటికీ దాని ప్రతికూల పర్యవసానాలు ప్రభావం చూపుతూనే ఉన్నాయి. రష్యా ప్రారంభించిన మిలిటరీ చర్య శుక్రవారంనాడు రెండవ ఏడాదిలో ప్రవేశించనుంది. దాన్ని మరింతగా రెచ్చగొట్టేందుకు అవసరమైన అస్త్ర, శస్త్రాలను అందిస్తామని ఉక్రెయిన్ రాజధానికి సోమవారంనాడు ఆకస్మికంగా వచ్చిన అమెరికా అధినేత జో బైడెన్ వాగ్దానం చేసి వెళ్లాడు. ముందుగా ప్రకటిస్తే ఎటు నుంచి ఏ ముప్పు ఉంటుందోనని భయపడిన కారణంగానే కొద్ది గంటల ముందే సమాచారాన్ని వెల్లడించి కేవలం ఐదు గంటలు మాత్రమే కీవ్‌లో గడిపి పక్కనే ఉన్న పోలెండ్ వెళ్లాడు. గతవారంలో మ్యూనిచ్ నగరంలో జరిగిన భద్రతా సమావేశం తరువాత ఈ పరిణామం చోటు చేసుకుంది.

మ్యూనిచ్ సమావేశంలో చైనా ప్రతినిధి మాట్లాడుతూ కొన్ని శక్తులు సంప్రదింపులు జయప్రదం కావాలని గానీ పోరు త్వరగా ముగియాలని గానీ కోరుకోవటం లేదన్నాడు. పశ్చిమ దేశాలు ఉక్రెయిన్‌కు ఆయుధాలు అందించటం పాతబడిన సంగతి. పోరును సాగదీసేందుకు, కొత్త ప్రాంతాలలో ఏదో ఒకసాకుతో చిచ్చుపెట్టేందుకు పూనుకోవటం అన్నది తాజా పరిణామాలు ప్రపంచానికి ఇస్తున్న సూచికలు. రష్యాతో సాగుతున్న ప్రతిఘటన కార్యకలాపాలను చక్కదిద్దేందుకు ఉక్రెయిన్ వెళుతున్నట్లు అధికారికంగా చేసిన ప్రకటనలో జో బైడెన్ పేర్కొన్నాడు. ప్రపంచ శాంతి కోసం సామ్రాజ్యవాదుల పన్నాగాలను మరింతగా వివరించటం, జనాన్ని కూడగట్టేందుకు శాంతిశక్తులు మరింతగా రంగంలోకి దిగాల్సిన అవసరాన్ని ఇవి వెల్లడిస్తున్నాయి.

పదిహేను సంవత్సరాల తరువాత అమెరికా అధ్యక్షుడు ఉక్రెయిన్ రావటం ఇదే ప్రథమం. గతంలో బిల్ క్లింటన్ 1994, 1995, 2000 సంవత్సరాలలో, తరువాత 2008లో జార్జి డబ్ల్యు బుష్ కీవ్ సందర్శనకు వచ్చారు. జూనియర్ బుష్ పెట్టిన చిచ్చు చివరకు 2014లో ఉక్రెయిన్ ఏలుబడిలో ఉన్న తన ప్రాంతమైన క్రిమియాను విలీనం చేసుకొనేందుకు రష్యాను పురికొల్పింది. దాని కొనసాగింపుగా సామ్రాజ్యవాదులు పన్నిన రష్యా ముంగిటకు నాటో విస్తరణ అన్న కుట్ర తన రక్షణకు 2022లో రష్యాను మిలిటరీ చర్యకు పురికొల్పింది. తొలుత సంప్రదింపు లంటూ లోకాన్ని నమ్మింప చేసేందుకు చూసినప్పటికీ తరువాత పశ్చిమ దేశాలకు అలాంటి ఉద్దేశ్యం లేదని స్పష్టమైంది. ఈ పూర్వరంగంలో ఇప్పుడు జో బైడెన్ పర్యటన ఏ కొత్త పరిణామాలకు దారి తీస్తుందో చెప్పలేము.

జెలెనెస్కీ కోరుతున్న విమానాలు తప్ప టాంకులతో సహా ఉక్రెయిన్ పౌరులను రక్షించేందుకు అన్ని రకాల అస్త్రాలను మరింతగా సరఫరా చేస్తామని, రష్యామీద మరిన్ని ఆంక్షలను అమలు చేస్తామని జో బైడెన్ చెప్పాడు. ఒక వైపు ఇలాంటి ప్రకటనలు చేస్తున్న పశ్చిమ దేశాల నాటో కూటమి మరోవైపు శాంతికోసం పుతిన్ వైపు నుంచి ఎలాంటి సూచనలు లేవంటూ ప్రచారదాడి చేస్తున్నది. ఇప్పటి వరకు పది దఫాలుగా రష్యా మీద ఆంక్షల తీవ్రతను పెంచుతున్నారు. మరో దఫాను ప్రతిపాదించారు. నాటో కూటమి ప్రకటనలను చూస్తుంటే మరో యుద్ధ రంగాన్ని తెరిచేందుకు సిద్ధం అవుతున్నట్లు చెబుతున్నారు. మ్యూనిచ్ భద్రతా సమావేశం(ఎంఎస్‌సి) సందర్భంగా శనివారం నాడు నాటో ప్రధాన కార్యదర్శి జేన్స్ స్టోలెన్‌బర్గ్ మాట్లాడుతూ ఈ రోజు ఐరోపాలో జరుగుతున్నది రేపు ఆసియాలో జరగవచ్చు అన్నాడు. ఎప్పటి నుంచో ఇప్పుడు ఉక్రెయిన్ తదుపరి తైవాన్ అన్న ప్రచారం సంగతి, వరుసగా చైనాను రెచ్చగొడుతున్న సంగతి తెలిసిందే. దీనికి తోడు రష్యాకు మరింతగా చైనా ఆయుధాలు అంద చేయనున్నది అనే ప్రచారం కూడా జరుగుతున్నది. అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ అదే సమావేశంలో దాన్ని పునశ్చరణ గావించారు. భారత్-చైనా రెండూ ఉక్రెయిన్ వివాదంలో తటస్థంగా ఉన్నాయి. రష్యా నుంచి మన దేశం ఎంత చమురు కొనుగోలు చేసినా ఆ మేరకు పుతిన్ సర్కార్‌కు లబ్ది చేకూర్చినా కనపడని తప్పు అదేపని చేస్తున్న చైనాలో పశ్చిమ దేశాలు చూస్తున్నాయి. రష్యా చమురును మన దేశం శుద్ధి చేసి డీజిల్ ఇతర ఉత్పత్తులను అమెరికా, ఐరోపాతో సహా అనేక దేశాలకు ఎగుమతి చేస్తున్నది.

నాటో కూటమిలోని జర్మనీ, ఫ్రాన్సు వంటి దేశాలు రష్యాను శత్రువుగా పరిగణిస్తున్న మాదిరి చైనా పట్ల లేవు. కానీ మొత్తం నాటోను, ఐరోపాను తమ గుప్పిట్లో ఉంచుకోవాలంటే రెండు దేశాల నుంచీ ముప్పు ఉందని, ఐరోపాను తాము తప్ప మరొకరు కాపాడలేరని నమ్మించేందుకు అమెరికా చూస్తున్నది. అందుకే రెండు దేశాలూ ఒకటే అని నూరిపోస్తున్నది. తైవాన్ సమస్యలో కూడా అందరం కలసి కట్టుగా ఉండాలని చెబుతున్నది. రష్యా గనుక ఉక్రెయిన్‌లో గెలిస్తే మొత్తం ఐరోపాకే ముప్పు అని చెబుతున్నది. తాము తమ దేశ స్వేచ్ఛ కోసమే గాక మొత్తం ఐరోపా కోసం పోరు సల్పుతున్నట్లు నిరంతరం జెలెనెస్కీతో చెప్పించటం కూడా దానిలో భాగమే. రష్యాను బూచిగా చూపి ఐరోపా రక్షణ బడ్జెట్లను పెంచుకోవాలని ఆ సొమ్ముతో తమ ఆయుధాలను కొనుగోలు చేయాలని ఒత్తిడి తెస్తున్నది. మరోవైపు జర్మనీ వంటి కొన్ని దేశాలు అమెరికా పట్ల అనుమానంతో చూస్తున్నాయి. రష్యా నుంచి ఐరోపా దేశాలకు ఇంధనాన్ని సరఫరా చేసే నోర్డ్ స్ట్రీమ్ పైప్ లైన్ పేలుళ్ల వెనుక అమెరికా హస్తం ఉందని తెలిసిన తరువాత అవి ఉలిక్కిపడ్డాయి.

ఏడాది కాలంలో ఉక్రెయిన్ వివాదం ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు కలిగిస్తున్న నష్టం ఎంత అన్నది ఎవరూ చెప్పలేని స్థితి. ఈ ఏడాది చివరి నాటికి నష్టం 2.8లక్షల కోట్ల డాలర్లని ఓయిసిడి దేశాల సంస్థ అంచనా. ప్రపంచ ఆర్థికవేదిక ప్రపంచంలోని 87.4శాతం జనాభా ఉన్న 116దేశాలలో ఇంధన ధరల పెరుగుదల గురించి సర్వే జరిపింది. ప్రత్యక్ష, పరోక్ష కారణాలతో ఒక్కో కుటుంబానికి 63 నుంచి 113శాతం వరకు పెరిగాయి. అనేక దేశాల్లో చలికాచుకొనేందుకు అవసరమైన ఇంధనాన్ని కొనుగోలు చేయలేని కారణంగా ఇంధన దారిద్ర్యంలో మునిగిన వారు, ఇతర జీవన వ్యయం పెరుగుదల వలన ప్రపంచబ్యాంకు దారిద్ర్య, దుర్భర రేఖకు దిగువకు వెళ్లిన వారు 7.8 నుంచి 14.1 కోట్ల మంది వరకు ఉంటారు. అమెరికా అంచనా ప్రకారం నలభైవేల మంది ఉక్రెయిన్ పౌరులు, రెండు దేశాలకు చెందిన సైనికులు లక్ష మంది చొప్పున మరణించి ఉంటారు. మరి కొందరు చెప్పినదాని ప్రకారం రెండు లక్షల మంది పుతిన్ సైనికులు మరణించిగానీ గాయపడి గానీ ఉంటారు. వీటిని ఎవరూ నిర్ధారించలేదు. అరవైఎనిమిది లక్షల మంది ఉక్రెయిన్ పౌరులు దేశం విడిచి వెళ్లగా మరో 66లక్షల మంది స్వదేశంలో నెలవులు తప్పారు. జర్మనీకి చెందిన కెల్ సంస్థ చేసిన విశ్లేషణ ప్రకారం గతేడాది జనవరి-అక్టోబరు కాలంలో పశ్చిమ దేశాలు అందించిన మిలిటరీ మద్దతు విలువ 40బిలియన్ డాలర్లు కాగా మానవతా పూర్వక సాయం15బి.డాలర్లు మాత్రమే. ప్రపంచ దేశాల సరఫరా గొలుసులన్నీ ఈ సంక్షోభంతో దెబ్బతిన్నాయి. వాటిని పునరుద్ధరించటం లేదా కొత్త వాటిని ఏర్పాటు చేసుకొనేందుకు ఎంతో సమయం పడుతుంది.



కొద్ది వారాల్లోనే ఉక్రెయిన్‌ను దారికి తెచ్చుకుంటామన్న పుతిన్ అంచనాలు ఎలా తప్పాయో రష్యాను తరిమికొట్టామని చెప్పిన జెలెనెస్కీ మాటలు, పశ్చిమదేశాల ప్రచారం కూడా వాస్తవం కాదని ఏడాదిలో జరిగిన పరిణామాలు స్పష్టం చేశాయి. నిజానికి ఒక్క ఉక్రెయిన్ మిలిటరీ మాత్రమే రంగంలో ఉంటే వారాలు కాకున్నా నెలల్లో పరిష్కారం దొరికి ఉండేది. కానీ పశ్చిమ దేశాలు తమ సైనికులను పంపలేదు తప్ప తమ దగ్గర ఉన్న అధునాతన అస్త్రాలన్నింటినీ రంగంలోకి దించటంతో అంచనాలు తప్పాయి. ఇరవైశాతం ఉక్రెయిన్ ప్రాంతం స్వాతంత్ర్యం ప్రకటించుకొని గానీ, రష్యా అదుపులో ఉందని గానీ చెబుతున్నారు. అనేక ఎదురు దెబ్బలు తగిలిన తరువాత పుతిన్ సేనలు ఎత్తుగడలు మార్చుకున్నాయి. ఒక వైపు సాధారణ పౌరుల ప్రాణనష్టం జరగకుండా చూడటం, పశ్చిమ దేశాల దన్ను ఉన్న జెలెనెస్కీ సేనలు, కిరాయి దళాలను అదుపులోకి తెచ్చుకొనేందుకు సరికొత్త దాడులకు సిద్ధం అవుతున్నట్లు వార్తలు. ఐరోపాలో చలికాలం ముగిసిన తరువాత అవి ప్రారంభం కావచ్చు. దానికి గాను అవసరమైన సరంజామా సిద్ధం చేసుకుంటున్నట్లు చెబుతున్నారు. కొత్తగా మిలిటరీలోకి మూడులక్షల మందిని చేర్చుకున్నట్లు పశ్చిమ దేశాలు అంచనా వేస్తున్నాయి. జెలెనెస్కీ కోరినంత వేగంగా పశ్చిమ దేశాల సరఫరా ఉండటం లేదు.

రష్యాకు ఆయుధాలు, మందుగుండు ఇచ్చేందుకు చైనా సిద్ధం అవుతున్నదని అమెరికా విదేశాంగశాఖ మంత్రి బ్లింకెన్ సిబిఎస్ టీవీలో ఆరోపించాడు. ఇప్పటికే మారణాయుధాలు కాని వాటిని ఇస్తున్నదని త్వరలో వాటిని కూడా అందచేయ నుందని చెప్పాడు. చైనాలో ప్రయివేటు, ప్రభుత్వ కంపెనీలకు తేడా లేదని ఎవరు ఇచ్చినా ప్రభుత్వం ఇచ్చినట్లుగానే భావిస్తామన్నాడు. పశ్చిమ దేశాల ఆంక్షలను నీరు గార్చేందుకు చైనా పుతిన్‌కు తోడ్పడుతోందని, చమురు, గ్యాస్, బొగ్గు దిగుమతి చేసుకుంటున్నదని ఆరోపించాడు. అనవసరంగా తమ వైపు వేలు చూపితే, బెదిరింపులకు దిగితే అంగీకరించేది లేదని చైనా స్పష్టం చేసింది. మ్యూనిచ్ సమావేశంలో చైనా ప్రతినిధి మాట్లాడుతూ కొన్ని శక్తులు సంప్రదింపులు జయప్రదం కావాలని గానీ పోరు త్వరగా ముగియాలని గానీ కోరుకోవటం లేదన్నాడు. పశ్చిమ దేశాలు ఉక్రెయిన్‌కు ఆయుధాలు అందించటం పాతబడిన సంగతి. పోరును సాగదీసేందుకు, కొత్త ప్రాంతాలలో ఏదో ఒకసాకుతో చిచ్చుపెట్టేందుకు పూనుకోవటం అన్నది తాజా పరిణామాలు ప్రపంచానికి ఇస్తున్న సూచికలు. రష్యాతో సాగుతున్న ప్రతిఘటన కార్యకలాపాలను చక్కదిద్దేందుకు ఉక్రెయిన్ వెళుతున్నట్లు అధికారికంగా చేసిన ప్రకటనలో జో బైడెన్ పేర్కొన్నాడు. ప్రపంచ శాంతి కోసం సామ్రాజ్యవాదుల పన్నాగాలను మరింతగా వివరించటం, జనాన్ని కూడగట్టేందుకు శాంతిశక్తులు మరింతగా రంగంలోకి దిగాల్సిన అవసరాన్ని ఇవి వెల్లడిస్తున్నాయి.

సెల్: 8331013288



1,800 కి.మీ. = 5,800 కి.మీ!

1,800 కి.మీ. = 5,800 కి.మీ. ఇదెక్కడి లెక్క అనుకుంటున్నారు కదూ... వస్తున్నా అక్కడికే.. అయితే అంతకు ముందు ఒక సామెత గురించి చెప్పాలి. "వడ్డించేవాడు మనవాడైతే బంతిలో ఎక్కడ ఉన్నా నీకు కావాల్సింది లభిస్తుంది" ఇదీ సామెత. అలాగే ప్రభుత్వంలో మనవాడుంటే నీ లాభానికి కొరతేమీ ఉండదు. ఇతెందుకు చెప్పాల్సి వస్తుందంటే... ఈ మధ్య దేశంలో జరుగుతున్న విషయాలు మనకు తెలుసు. ముఖ్యంగా అదానీ షేర్ల పతనం గురించి. అదానీ షేర్ల ధరలు అధఃపాతాళానికి దిగజారాయి. ఆయన కంపెనీల్లో పెట్టుబడి పెట్టినవాళ్ళు మునిగిపోతున్నారు. దానిమీద రెండు సభల్లో ఆందోళనలు జరుగుతున్నాయి. విపక్షాలు జేపీసీ (జాయింట్ పార్లమెంటరీ కమిటీ) డిమాండ్ చేస్తున్నాయి. అంతేకాదు లోక్‌సభలో రాహుల్ గాంధీ సంభాషణలోని చాలాభాగాలను సభ రికార్డుల నుంచి తొలగించారు. రాజ్యసభలో కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే సంభాషణాల్లోంచి కూడా కొన్ని భాగాలను సభ రికార్డులకు ఎక్కకుండా చూశారు. ఇంత జరుగుతున్నా మోడీ కానీ, కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తనట్లుంది. పైగా అదానీకి ఏదోవిధంగా లాభం చేకూర్చడానికి ఎంత చేయాలో అంత చేస్తోంది. అందుకో తాజా ఉదాహరణ ఇది. కేంద్ర ప్రభుత్వ మినిస్టరీ ఆఫ్ పవర్, శ్రమశక్తి భవన్ నుండి అధికారిక లేఖ ఒకటి పంజాబ్ పవర్ కార్పొరేషన్ సి & ఎండికి దాని కాపీ ఒకటి పంజాబ్ ప్రభుత్వంలోని సంబంధిత అధికారికి కూడా వెళ్ళింది. ఈ లేఖలో ఏముందో తెలుసుకోవటానికి ముందు మరో మాట. పంజాబ్ పవర్ కార్పొరేషన్ తమ రాష్ట్రంలోని విద్యుత్ ఉత్పాదనకి కావలసిన బొగ్గుని MCL (Mahanadi Coal Fields Limited) నుంచి తెప్పించుకుంటుంది. అది ఒరిస్సా, ఝార్ఖండ్‌లోని తమ బొగ్గుగనుల ద్వారా బొగ్గు రవాణా చేస్తుంది. ఒరిస్సా నుంచిగాని, లేదా ఝార్ఖండ్ నుంచి కానీ పంజాబ్‌కి దూరం 1800 కి.మీ. బొగ్గు రైలు ద్వారా అక్కడికి చేరడానికి 5 లేదా 6 రోజుల్లో చేరుతుంది. అయితే కేంద్ర ప్రభుత్వ విద్యుత్ శక్తి మంత్రాలయం ఇచ్చిన లేఖప్రకారం ఇప్పుడు పంజాబ్ ప్రభుత్వం అదే బొగ్గుని నేరుగా కాకుండా వయా శ్రీలంక, గుజరాత్‌ల మీదుగా తెప్పించుకోవాలి. దానికి వాళ్ళిచ్చిన భాష్యం ఆర్ఎస్ఆర్ అంటే రైల్, షిప్, రైల్. ఒరిస్సా ఝార్ఖండ్‌ల బొగ్గు ఇప్పుడు మొదట రైలు ద్వారా పోర్ట్‌కి చేరాలి. అక్కడినుండి ఓడ ద్వారా శ్రీలంక మీదుగా గుజరాత్‌లోని ముంద్రా పోర్ట్‌కు లేదా దహేజ్ పోర్టుకి చేరుతుంది. అక్కడి నుండి మళ్ళీ రైల్ ద్వారా పంజాబ్ చేరాలి. ఇదీ ఆలేఖ సారాంశం.

దీనివల్ల ఎవరికీ లాభం? భారత ప్రభుత్వానికా? లేక రాష్ట్ర ప్రభుత్వాలకా..? లేక ప్రజలకా? అంటే వీరెవరికీ కాదు. మరి? అదానీకి లాభం చేకూర్చిడానికి ఈ తంతంగమంతా. బొగ్గుతో నిండిన ఓడలు ఎక్కడ ఆగుతాయి. ముంద్రా పోర్ట్ లేదా దహేజ్ పోర్ట్‌లో. ఈ రెండూ కూడా అదానీ పోర్టులే! ఆదానీకి లాభం చేకూర్చడానికి మోడీ చేస్తున్న కుట్ర ఇది. ఒరిస్సా నుంచి సముద్రమార్గంలో భారతదేశం చుట్టూ తిరిగి గుజరాత్‌కి దూరం 5800 కిలోమీటర్లు. ఎక్కడ 1,800కి.మీ ఎక్కడ 5,800కి.మీ. ఏకంగా నాలుగు వేల కిలోమీటర్ల దూరం పెరిగింది. అంతే కాదు వారం రోజుల్లో చేరే బొగ్గు ఇప్పుడు చేరడానికి 25రోజులపైనే పడుతుంది.

ముందు కేవలం రవాణా ఛార్జీలే, కానీ ఇప్పుడు రవాణా ఛార్జీలకు అదనంగా పోర్ట్ ఛార్జీలు కూడా చెల్లించాలి. అంటే లాభం ఎవరికీ? అర్థం చేసుకోండి. అప్పుడు ఏకంగా ఒకసారి వాగన్‌లో లోడ్ చేస్తే తిరిగి గమ్యస్థానం వద్ద అన్‌లోడ్ అయ్యేది. మరిప్పుడు? మొదట రైలులో లోడ్ చేయాలి. దాన్ని పోర్ట్ వద్ద అన్‌లోడ్ చేయాలి. తిరిగి దాన్ని ఓడలో లోడ్ చేయాలి. గుజరాత్‌లో అన్‌లోడ్ చేయాలి. పంజాబ్ చేరడానికి తిరిగి రైల్లో లోడ్ చేయాలి. మళ్లీ గమ్యస్థానంలో అన్‌లోడ్ చేయాలి. ఈ నాలుగువేల కిలో మీటర్ల అదనపు రవాణా ఖర్చు, లోడింగ్ అన్‌లోడింగ్ లేబర్ ఖర్చు.

పంజాబ్ విద్యుత్‌శాఖ మంత్రి చెప్పిన ప్రకారం ముందు టన్ను బొగ్గు రూ.4,500కు లభిస్తే, ఇప్పుడది రూ.6750కు లభిస్తుంది. ఈ ఖర్చంతా ప్రజలు భరించాల్సి వస్తుంది. ప్రజలు ఒక యూనిట్ విద్యుత్తుకి రూ.1.40 నుండి 1.50 పైసలు ఎక్కువ చెల్లించాల్సి వస్తుంది. ఇదీ నేను పైన చెప్పిన సామెతకి సరిపోతుంది కదా...! -పి. జయప్రకాష్, 837485426



భాషా రక్షణ

ఆలోచనల అంకురం,
సృజనకు వేదికైన మాతృభాష
పరిపూర్ణ మూర్తిమత్వంతో
మిసమిసలాడే అజంతా సుందరి.

ఓ మనిషీ! శ్వాసలో శ్వాస అయిన
సొంత భాష వైశిష్ట్యాన్ని గుర్తించక,
స్వార్థాల జోలెలు నింపుకుంటూ
కుహనా మేధస్సుకై
వెంపర్లాడే బతుకూ ఒక బతుకేనా?
ఆత్మగౌరవంలేని పయనం
విలువలేని కాగితపు పువ్వుల హారమేగా!

స్వీయ ప్రతిభను మరచి
పరులకు దాసోహమంటూ
వారి అడుగులకు మడుగులొత్తే
మనిషి మనిషేకాదు, జీవచ్ఛవం మాత్రమే
అట్టి వానికి మిగిలేది
చరిత్ర ఛీత్కారమేనని గుర్తెరిగి,
దేశరక్షణ ఎంత గొప్పదో
భాషా పరిరక్షణా అంతే గొప్పదని తెలుసుకో.
అమ్మభాష విలువల వలువలు కాపాడు.

వేమూరి శ్రీనివాస్,
9912128967

'ఎయిర్ ఇండియా' ఒప్పందం మరో రఫేల్‌డీల్ కాకూడదు!

ఎయిర్ ఇండియా కంపెనీ పూర్తిగా టాటా గ్రూపు సంస్థల హస్తగతమైన ప్రయివేట్ కంపెనీ. అలాంటి కంపెనీ అమెరికాకు చెందిన బోయింగ్ అనబడే విమానాల ఉత్పత్తి సంస్థతో 350 విమానాలు కొనడానికి, ఫ్రాన్స్ దేశంతో మరిన్ని ఎయిర్ బస్సులను కొనడానికి ఒప్పందం చేసుకున్నది. ఇది ఇరు కంపెనీల మధ్య సర్వ సాధారణ వ్యాపార ఒప్పందం. రోజూ అనేక సంస్థల్లో, అనేక దేశాలలోని వ్యాపార వ్యవహారాల్లో ఇట్లాంటి అగ్రిమెంట్లు జరుగుతూ ఉంటాయి. కానీ ఎయిర్ ఇండియా చేసుకున్న ఈ ఒప్పందం సందర్భంగా భారతదేశంలోని మీడియా సంస్థలు, అధికారంలో ఉన్న రాజకీయ పార్టీ సోషల్ మీడియా విభాగం, అన్నింటికి మించి వాట్సప్‌లను, ఫేస్‌బుక్‌ను అత్యంత పవిత్రంగా భావించి వచ్చిన మెసేజర్లు ఉన్నతడవే అందరికీ ఫార్వర్డ్ చేసి అదే దేశభక్తి అనుకునే మధ్యతరగతి మేధావులు ఎయిర్ ఇండియా కొనుగోలు వ్యవహారాన్ని విపరీతంగా పొగుడు తున్నారు. భారతదేశంలో యుద్ధాన్ని గెలిచినంత స్థాయిలో సంబరాలు చేసుకుంటున్నారు. అంతే కాకుండా దానికి సహకరించారని, ప్రోత్సహించారని ప్రధానమంత్రిని ఆకాశానికి ఎత్తారు. ఈ పరిణామాలన్నీ ఆందోళన కలిగిస్తున్నాయి. ఇతర అనేక రంగాలలో భవిష్యత్తులో కుదిరే ఒప్పందాలన్నింటికీ కేంద్ర ప్రభుత్వం ఈ విధంగా సహకరించగలదా? ప్రభుత్వ రంగంలో నడుస్తున్న ఎయిర్ ఇండియా సంస్థను టాటా గ్రూపునకు అమ్మేనాటికి దాని విలువ రూ.52,000 కోట్లు. దానిని కేవలం రూ.18వేల కోట్లకి టాటా సంస్థకు అమ్మేశారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో వైభవంగా నడవవలసిన ఎయిర్ ఇండియా సంస్థ, ప్రభుత్వం చేతకాక టాటా గ్రూపునకు అమ్మిందా లేక వాస్తవ విలువకు అమ్మకపు విలువకు మధ్యన ఉన్న తేడాను పంచుకున్నారా? అనే సందేహం సహజంగా కలుగుతుంది. ప్రభుత్వం చేయలేని పని ఒక ప్రయివేటు కంపెనీ ఎలా చేయగలుగుతుంది అన్న అంశాన్ని ప్రజలకు వివరించాలి. టాటా సంస్థ చేతిలో మాయా దండం (మ్యాజిక్ వ్యాండ్) ఏమైనా ఉన్నదా? ప్రభుత్వం నడపలేని సంస్థకు ప్రభుత్వమే దగ్గర ఉండి వేల కోట్ల రూపాయల విలువచేసే విమానాలను కొనేలా సామ్రాజ్య వాద దేశాలను ఒప్పించడం ఎందుకు? ఎలా సాధ్యమైంది? అనగా ఇలా కుదిర్చిన ఒప్పందాలలో కూడా రాజకీయ లబ్ది కోసం ఆశ్రిత పెట్టుబడిదారులకు ఉపయోగపడు తున్నారనే సందేహం కలగడంలో తప్ప ఏమీ లేదు.



జి. తిరుపతయ్య
9951300016

అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఈ ఒప్పందం పట్ల స్పందిస్తూ, తమ దేశంలో రాబోయే రోజులలో టాటా గ్రూపుకు ఇవ్వవలసిన విమానాల తయారీ సందర్భంగా పది లక్షల మందికి ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని, ఇలాంటి అవకాశం కల్పించిన నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు మక్రాన్ ఇమ్మాన్యుయేల్ కూడా ఇదే రకమైనటువంటి కృతజ్ఞతా భావాన్ని వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఇలాంటి ఒప్పందాలు మా దేశంతో కూడా జరగనున్నాయన్న సంకేతానిస్తూ బ్రిటన్ ప్రధాని రిషీ సునక్ అభినందనలు తెలిపారు. విదేశీ పెట్టుబడులను ఆహ్వానించి ఉత్పాదక రంగాన్ని విస్తరించి ఉపాధి అవకాశాలను మెరుగుపరచ వలసింది పోయి, కేవలం విదేశాలలో ఉత్పత్తి కాబడుతున్న విమానాలను కొనుగోలు చేయడం తిరోగమన ఆర్థిక వ్యవస్థకు నిదర్శనం. దేశంలో పెట్టుబడులకు కొదవ ఏమీ లేనప్పుడు కేవలం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆహ్వానించి ఇక్కడే ఉత్పత్తి చేసే ప్రయత్నాలు ఎందుకు చేయలేదో ప్రజలకు వివరిస్తే బాగుండేది.

ఎయిర్ ఇండియా సంస్థ ఒరిజినల్‌గా టాటా గ్రూపునకు చెందినదే కానీ స్వతంత్రానంతరం బలవంతంగా అప్పటి ప్రభుత్వం లాక్కుని దానిని సరిగ్గా నడప లేక పోయింది, ఆ తర్వాత ప్రభుత్వాలు కూడా అదే విధంగా విఫలమయ్యాయి... అనే వాదనను బహు ప్రచారంలో కుహనా మేధావులు పెడుతున్నారు. ఇందులో ఏమాత్రం వాస్తవం లేదు. ఎందుకంటే స్వాతంత్రానికి పూర్వమే 'బాంబే



ప్లాన్' అనబడే వ్యూహకర్తలలో ఒకరుగా జే.ఆర్.డి టాటా ఉన్నారు. ఎయిర్ ఇండియా విస్తరణకు తమ దగ్గర నిధులు సరిపోవని, మహలనోబిస్ అనబడే అప్పటి వ్యూహకర్త ప్రణాళిక ప్రకారం చిన్న మొత్తాలను సమీకరించి ప్రభుత్వ రంగాలను విస్తరించే భాగంలో ఎయిర్ ఇండియా కూడా ప్రభుత్వ రంగంలో ఉండాలని వారు సూచించినట్లుగా, టాటా ఒప్పుకున్నట్లుగా చరిత్ర చెబుతుంది. ఆ తర్వాత కాలంలో అంతర్జాతీయ సెక్యూరిటీ దృష్ట్యా ఎయిర్ ఇండియా ప్రభుత్వ రంగంలోనే కొనసాగి దినదినాభివృద్ధి చెందింది. కానీ భారత విమానయాన రంగాన్ని ప్రయివేటీకరించిన తర్వాత ఎయిర్ ఇండియాను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ, ప్రయివేటు రంగానికి ఎక్కువ ప్రోత్సాహాన్ని ప్రభుత్వాలు ఇచ్చాయి. అంతేగాకుండా ఎయిర్ ఇండియాను ప్రభుత్వాలు తమ సొంత పనులకు వినియోగిస్తూ సరైన చెల్లింపులు చేయలేదు. భారత ప్రజాస్వామ్యపు ఎన్నికల వ్యవస్థ లోపభూయిష్టంగా మారి ఎన్నికలన్నీ పూర్తిగా డబ్బుమయమై చెదలు పట్టిన సందర్భంలో బూర్జువా పార్టీలన్నీ ప్రయివేటు పెట్టుబడిదారుల కొమ్ము కాయడం ప్రారంభించాయి. దీనిని అదునుగా చేసుకుని ఇట్లాంటి అనేక రంగాల్లోని పెట్టుబడిదారులు ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పడిన మౌలిక వసతులపై (ఇన్ఫ్రాస్ట్రక్చర్) ఆధారపడి తమ కంపెనీలను అందలమెక్కించుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఎయిర్ పోర్టులను నిర్మించాయి. ఆ ఎయిర్‌పోర్టుల నిర్మాణానికి అత్యంత చౌకధరకు భారతదేశంలో వ్యవసాయంపైనే ఆధారపడిన అనేకమంది పేదలు తమ భూములను ధారదత్తం చేశారు. 'కన్స్ట్రక్ట్ అండ్ కలెక్ట్' అనే పేరు మీద ఎన్నో రాయితీల నిచ్చి ప్రభుత్వాలు ఎయిర్‌పోర్టులను నిర్మించాయి. బిఎస్ఎన్ఎల్ నిర్మించిన వేల టవర్లను ప్రయివేటు కంపెనీలు వాడుకునేలా అవకాశం ఇచ్చి అదే బిఎస్ఎన్ఎల్‌కు 4జి నెట్వర్కు ఇవ్వకుండా దానిని కూలదోసిన వాస్తవం మన కళ్ళ ఎదుట ఉన్నది. బ్యాంకు రుణాల ఎగవేతదారులకు ఇన్సాలెన్సీ బ్యాంక్రప్టసి అనే పేరు మీద అత్యంత తక్కువ రోజులలో తమను తాము రుణ విముక్తులను చేసుకునేలా చట్టాలను మార్చి మధ్యతరగతి ప్రజలు దాచుకున్న సొమ్మును కాజేసే పథకాలు రూపొందిస్తున్నదీ ప్రభుత్వాలే.

ప్రభుత్వ రంగాలు నష్టపోవడానికి అందులో పని చేస్తున్న ఉద్యోగులే కారణమని ప్రచారంలో పెడతారు. దీనిని బలపరుస్తూ ప్రభుత్వ రంగంలో పని చేస్తున్న ఉద్యోగులు కూడా సామాజిక మాధ్యమాల్లో ఫార్వర్డ్ చేస్తుంటారు. ఇది

ప్రభుత్వ రంగాలు నష్టపోవడానికి అందులో పని చేస్తున్న ఉద్యోగులే కారణమని ప్రచారంలో పెడతారు. దీనిని బలపరుస్తూ ప్రభుత్వ రంగంలో పని చేస్తున్న ఉద్యోగులు కూడా సామాజిక మాధ్యమాల్లో ఫార్వర్డ్ చేస్తుంటారు. ఇది ఆత్మహత్య సదృశమే. ప్రభుత్వ రంగ సంస్థల్లో కొందరిలో అలసత్వం ఉండవచ్చు. దానిని కచ్చితంగా తప్పుబట్టాలి, అధిగమించాలి. కానీ ఒక సంస్థ లాభాలకు ప్రధాన కారణం దాని విధానం, అమలుపరిచే సామర్థత, ప్రభుత్వ జోక్యంలేని స్వతంత్రత ప్రధానమవుతాయి.

ఆత్మహత్య సదృశమే. ప్రభుత్వ రంగ సంస్థల్లో కొందరిలో అలసత్వం ఉండవచ్చు, దానిని కచ్చితంగా తప్పుబట్టాలి, అధిగమించాలి. కానీ ఒక సంస్థ లాభాలకు ప్రధాన కారణం దాని విధానం, అమలుపరిచే సామర్థత, ప్రభుత్వ జోక్యంలేని స్వతంత్రత ప్రధానమవుతాయి. ప్రభుత్వ రంగాలకు స్వతంత్ర ప్రతిపత్తిని కల్పించి సరైన విధంగా మానిటర్ చేస్తే మూడు లాభాలు కలుగుతాయి. ఒకటి, వచ్చిన ప్రతిఫలం అంతా ప్రజలకే చెందుతుంది, రెండు, ప్రభుత్వానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుంది, మూడు, ఆ సంస్థ అభివృద్ధికి కారకులైన ఉద్యోగుల జీవితాలు ఉన్నత ప్రమాణాల్లో సాగుతాయి. ప్రయివేటు రంగం విరాజిల్లినచోట దీనికి భిన్నమైన ఫలితాలు ఉంటాయి. భద్రతలేని ఉపాధి వలన కార్మికుల జీవన విధానంలో అనిశ్చితి ఎల్లప్పుడూ రాజ్యమేలుతుంది. స్టాక్ మార్కెట్లను ఉపయోగించుకొని ప్రజల పొదుపును సమీకరించుకొని ప్రయివేట్ యాజమాన్యాలు విపరీతంగా లాభాలు ఆర్జించి తాము మాత్రమే అందలమెక్కుతారు. తమకు సహకరించిన ప్రభుత్వాలకు ఎన్నికల నిధులు సమకూర్చి లబ్ది పొందుతారు. నేటి ఎయిర్ ఇండియా వ్యవహారం మరో రఫేల్ డీల్‌లా మారి వేల కోట్ల కుంభకోణంగా మారదని చెప్పలేం. అందుకే కీలక రంగాలను ప్రభుత్వ రంగంలో కొనసాగించాలి, ప్రయివేటు కంపెనీలకు విధి విధానాల రూపకల్పనకు గాక మరెక్కువ జోక్యం చేసుకుంటే అపవాదు మూటగట్టుకోవాల్సిందే! •

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SAM V బ్రాంచ్, మొదటి అంతస్తు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బిల్డింగ్, బ్యాంక్ స్ట్రీట్, కోటి, హైదరాబాద్-500 095.
PH: 040 23468903 Mob : Mob :9909969477, 9831999562 E-mail: cgmsamhyde@centralbank.co.in

అక్నాలెడ్జ్‌మెంట్ ద్వారా రిజిస్టర్డు పోస్టు
అనుబంధం-4-ఏ
(రూల్ 8(6)కు నియమం చూడండి)

SAM HYD:2022-23/457 ప్రదేశం: సంతవెల్లూరు, శ్రీపెరుంబుదూర్ తేది: 21-02-2023

09.03.2023న స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్స్(6) నియమంతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు ప్రకటన ఇవ్వడమేమనగా, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటర్)కు తాకట్టు పెట్టబడిన/చార్జ్ చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తిని, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటర్)యొక్క అధీకృత అధికారిచే లాంఛనపాయంగా స్వాధీనం చేసుకోబడినది, వాటిని దిగువ రుణగ్రహీత(లు) & హామీదారు(ల) నుండి సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటర్)కు బకాయిలు దానిపై వడ్డీ & ఖర్చులతో 04.07.2017 నాటికి బకాయిలు రూ.61,04,62,355 (రూపాయలు అరవైఒక కోట్ల నాలుగు లక్షల అరవైరెండు వేల మూడు వందల యాభై ఐదు మాత్రమే)ల (రూ.132,31,21,896.20 రూపాయలు ఒకవంద ముప్పై రెండు కోట్ల ముప్పై ఒకటి లక్షల ఇరవై ఒకటి వేల ఎనిమిది వందల తొంభై ఆరు మరియు తొంభై పైసలు మాత్రమే తేది:21-02-2023 నాటికి) రికవరీ కొరకు 09.03.2023న "ఎక్కడ ఎలా ఉన్నది మరియు అక్కడ అలాగే" ప్రతిపాదికన ఇ-వేలం ద్వారా విక్రయించబడును.

ఋ, రుణగ్రహీతల పేరు మరియు పూర్తి చిరునామా: 1) మెసర్స్ ఐవీఆర్ హోటల్స్ అండ్ రిసార్ట్స్ లిమిటెడ్ (కార్పొరేట్ కార్యాలయం) ఎం22/3ఆర్‌టి, విజయనగర్ కాలనీ,హైదరాబాద్-500057.

హామీదారుల పేరు మరియు పైని పూర్తి చిరునామా: 1) మెసర్స్ దువ్వాడ డెవలపర్స్ ప్రయివేట్ లిమిటెడ్ (హామీదారు): ఎంబిహెచ్‌బిఆర్, 8-2-350/5/ఏ/24/1బి, రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. 2) మెసర్స్ ఏలూరు డెవలపర్స్ ప్రయివేట్ లిమిటెడ్ (హామీదారు):ఎంబిహెచ్‌బిఆర్, 8-2-350/5/ఏ/24/1బి & 2, రోడ్ నెం.2, పంచవటి కాలనీ, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. 3) మెసర్స్ ఫస్ట్ ఎస్‌టిపి ప్రయివేట్ లిమిటెడ్ (హామీదారు): నెం.30ఏ, సౌత్ ఫేజ్, 6వ క్రాస్ రోడ్డు, తిరు వి.కె.ఇండస్ట్రియల్ ఎస్టేట్, గుండి-600032 4) మెసర్స్ జియో డెవలపర్స్ ప్రయివేట్ లిమిటెడ్(హామీదారు)ఎంబిహెచ్‌బిఆర్, 8-2-350/5/ఏ/24/1బి, రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. 5) మెసర్స్ ఐవీఆర్‌సిఎల్ క్లబ్స్ ప్రయివేట్ లిమిటెడ్(హామీదారు), ఎం22/3ఆర్‌టి, విజయనగర్ కాలనీ,హైదరాబాద్-500057. 6) మెసర్స్ ఐవీఆర్ ఇన్ఫ్రో ప్రాజెక్ట్స్ ప్రయివేట్ లిమిటెడ్(హామీదారు), ఎం22/3ఆర్‌టి, విజయనగర్ కాలనీ,హైదరాబాద్-500057. 7) ఐవీఆర్‌సిఎల్ మెగామాల్స్ లిమిటెడ్(హామీదారుడు), ఎం22/3ఆర్‌టి, విజయనగర్ కాలనీ,హైదరాబాద్-500057. 8) మెసర్స్ ఐవీఆర్‌సిఎల్ పివిసిని సైన్స్ ప్రయివేట్ లిమిటెడ్(హామీదారుడు), ఎం22/3ఆర్‌టి, విజయనగర్ కాలనీ,హైదరాబాద్-500057. ప్రత్యేకంగా విక్రయించబడు తాకట్టుపెట్టిన ఆస్తి వివరాలు.

"అవిసా"ప్రాజెక్టు ప్రతిపాదించబడింది మరియు దీన్ని ప్రమోట్ చేస్తున్నవారు మెసర్స్ ఐవీఆర్ హోటల్స్ మరియు రిసార్ట్స్ లిమిటెడ్, దీని యొక్క పూర్తి విస్తీర్ణం 254 ఎకరాలు, ఇది వివిధ సర్వే నెంబర్లలో ఉన్నది మరియు నెం.34లో భాగంగా పార్ట్ 1నుండి 52 వరకు పేర్కొనబడి ఉన్నాయి, సంతవెల్లూరు గ్రామం, శ్రీపెరుంబుదూర్ తాలూకా, కంచీపురం జిల్లా, రిజిస్ట్రేషన్ సబ్-డిస్ట్రిక్ట్ వలజాబాద్.

పార్ట్ 1: మెసర్స్ నేదుర్‌వాడ డెవలపర్స్ ప్రయివేట్ లిమిటెడ్ పేరిట ఉన్న ఆస్తి కంచీపురం జిల్లా, శ్రీపెరుంబుదూర్ తాలూకా, సంతవెల్లూరు (చిత్తూరు) గ్రామంలో నెం.34లో కలిగిన స్థలాలు ఉన్నవి. వలజాబాద్ సబ్-రిజిస్ట్రేషన్ వద్ద రిజిస్టర్ అయి ఉన్న సదరు స్థలాల సర్వే నెంబర్లు 628/14 మరియు 623/4ఏ, వీటి యొక్క విస్తీర్ణం 0.26 ఎకరాలు మరియు 0.36 ఎకరాలు మొత్తం కలిపి 0.62ఎకరాలు, వాటిపై ఉన్న అన్ని భవనాలు మరియు నిర్మాణాలతో పాటు, భూమికి జోడించిన ఫిట్టింగులు మరియు అన్ని ప్లాంట్ మరియు యంత్రాలు లేదా ప్రస్తుతం మరియు భవిష్యత్తులో శాశ్వతంగా భూమికి అనుసంధానించబడు వాటితోసహా.

పార్ట్ 2: మెసర్స్ ఐవీఆర్ హోటల్స్ అండ్ రిసార్ట్స్ లిమిటెడ్ (ఇంతకుముందు మెసర్స్ ప్రైమ్ డెవలపర్స్ (వెల్లూరు) ప్రయివేట్ లిమిటెడ్ పేరిట ఉన్న ఆస్తి కంచీపురం జిల్లా, శ్రీపెరుంబుదూర్ తాలూకా, సంతవెల్లూరు (చిత్తూరు)గ్రామంలో నెం.34లో కలిగిన స్థలాలు ఉన్నవి. వలజాబాద్ సబ్-రిజిస్ట్రేషన్ వద్ద రిజిస్టర్ అయి ఉన్న సదరు స్థలాల సర్వే నెంబర్లు 626/3 మరియు 626/9ఏ, వీటి యొక్క విస్తీర్ణం 21 సెంట్లు మరియు 23 సెంట్లు మొత్తం కలిపి 44 సెంట్లు, వాటిపై ఉన్న అన్ని భవనాలు మరియు నిర్మాణాలతో పాటు, భూమికి జోడించిన ఫిట్టింగులు మరియు అన్ని ప్లాంట్ మరియు యంత్రాలు లేదా ప్రస్తుతం మరియు భవిష్యత్తులో శాశ్వతంగా భూమికి అనుసంధానించబడు వాటితోసహా.

పార్ట్ 3: మెసర్స్ ఐవీఆర్ హోటల్స్ అండ్ రిసార్ట్స్ లిమిటెడ్ (ఇంతకుముందు మెసర్స్ గమ్మా డెవలపర్స్ ప్రయివేట్ లిమిటెడ్ పేరిట ఉన్న ఆస్తి కంచీపురం జిల్లా, శ్రీపెరుంబుదూర్ తాలూకా, సంతవెల్లూరు(చిత్తూరు) గ్రామంలో నెం.34లోక కలిగిన స్థలాలు ఉన్నవి. వలజాబాద్ సబ్-రిజిస్ట్రేషన్ వద్ద రిజిస్టర్ అయి ఉన్న సదరు స్థలాల సర్వే నెంబర్లు 628/13బి, 622/8 మరియు 625/2 వీటి యొక్క విస్తీర్ణం 0.27ఎకరాలు, 0.28ఎకరాలు మరియు 0.23 ఎకరాలు మొత్తం కలిపి 0.78 ఎకరాలు సదరు ప్రాంతంలో నిర్మితమైన భవనాలు మరియు నిర్మాణాలు, ఫిట్టింగ్‌లు మరియు ప్లాంట్ అండ్ మిషినరీతో పాటుగా కలుపుకొని వర్తమానంలో మరియు భవిష్యత్ నిర్మాణాలను కలుపుకొని పరిగణించాలి.

పార్ట్ 4: మెసర్స్ ఐవీఆర్ హోటల్స్ అండ్ రిసార్ట్స్ లిమిటెడ్ (ఇంతకుముందు మెసర్స్ ఐఓటిపి డెవలపర్స్ ప్రయివేట్ లిమిటెడ్ పేరిట ఉన్న ఆస్తి కంచీపురం జిల్లా, శ్రీపెరుంబుదూర్ తాలూకా, సంతవెల్లూరు(చిత్తూరు) గ్రామంలో నెం.34లో కలిగిన స్థలాలు ఉన్నవి. వలజాబాద్ సబ్-రిజిస్ట్రేషన్ వద్ద రిజిస్టర్ అయి ఉన్న సదరు స్థలాల సర్వే నెంబర్ 629/1 యొక్క విస్తీర్ణం 0.68ఎకరాలువాటిపై ఉన్న అన్ని భవనాలు మరియు నిర్మాణాలతో పాటు, భూమికి జోడించిన ఫిట్టింగులు మరియు అన్ని ప్లాంట్ మరియు యంత్రాలు లేదా ప్రస్తుతం మరియు భవిష్యత్తులో శాశ్వతంగా భూమికి అనుసంధానించబడు వాటితోసహా.

[illegible]

పార్ట్ 52: వాలాజాబాద్ సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలోని కాంచీపురం జిల్లా, శ్రీపెరుంబుదూర్ తాలూకా, సంథవెల్లూరు (చిత్తూరు) గ్రామం, నెం.34 వర్గంగల మెసర్స్ ఐవీఆర్ హోటల్స్ మరియు రిసార్ట్స్ లిమిటెడ్ (గతంలో మెసర్స్ వెల్లొరసాత డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారిపేరున గల ఆస్తి మొత్తం భాగం మరియు పూర్తి 8.95 ఎకరాలకు సంబంధించి వరుసగా 0.17 ఎకరాలు, 0.46ఎకరాలు, 0.46ఎకరాలు, 0.27ఎకరాలు, 0.19 ఎకరాలు, 0.10ఎకరాలు, 0.32ఎకరాలు, 0.15ఎకరాలు, 0.25ఎకరాలు, 0.20ఎకరాలు, 0.17ఎకరాలు, 0.30ఎకరాలు, 0.30ఎకరాలు, 0.15ఎకరాలు, 0.45ఎకరాలు, 0.30ఎకరాలు, 0.25ఎకరాలు, 0.17ఎకరాలు, 0.65ఎకరాలు, 0.46ఎకరాలు, 0.54ఎకరాలు, 0.73ఎకరాలు, 0.12ఎకరాలు, 0.21ఎకరాలు, 0.48ఎకరాలు, 0.35ఎకరాలు మరియు 0.12 ఎకరాల విస్తీర్ణంతో సర్వే నెం.లు 444/5, 445/5ఏ, 445/6బి, 445/6సి, 446/1ఏ, 446/1బి, 446/4ఏ, 446/4బి, 446/5ఏ, 446/8బి, 447/4, 447/6, 447/7, 447/10, 447/11, 447/13, 445/4, 457/4, 447/3, 447/12, 458/2ఏ, 457/2, 442/1, 438/2, 457/10ఏ, 457/3, 445/5, 446/5బి మరియు 446/8ఏ లలో ఉన్నాయి. వాటిపై ఉన్న అన్ని భవనాలు మరియు నిర్మాణాలతో పాటు, భూమికి జోడించిన ఫిట్టింగులు మరియు అన్ని ప్లాంట్ మరియు యంత్రాలు లేదా ప్రస్తుతం మరియు భవిష్యత్తులో శాశ్వతంగా భూమికి అనుసంధానించబడు వాటితోసహా.

ఆస్తి ఐటెం నెం.	రిజర్వు ధర	ఈఎండి	ఈఎండి & పత్రాలు సమర్పించుటకు ఆఖరు తేది	బిడ్ పెంపుదల మొత్తం	ఆస్తులు తనిఖీచేయు తేది
1	Rs.107,25,00,000/-	Rs.10,72,50,000/-	08.03.2023	Rs.10,00,000/-	06.03.2023 between 10.00 AM and 03.00 PM

వేలం తేది& సమయం: 09.03.2023న మ.01.00గం.ల నుండి సా.05.00గం.ల వరకు వేలం ముగింపుకు చివరి ఐదు నిమిషాలలోపు బిడ్ చేయబడితే ప్రతి 5 నిమిషాలు వేలం ముగియు సమయం వరకు పొడగించబడును.

చెల్లింపు విధానం: 1) ధరావత్తు మొత్తాలను హైదరాబాద్ వద్ద చెల్లుబాటగునట్లుగా "అథారైజ్డ్ ఆఫీసర్", సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎస్ఏఎం వి బ్రాంచ్, హైదరాబాద్ వారిపేరున డిమాండ్ డ్రాఫ్టు/ పే ఆర్డర్ రూపంలో లేదా క్రెడిట్ ఆఫ్ ఖాతా నెం.3774093197, ఖాతా పేరు: ఎస్ఏఎం వి హైదరాబాద్ సర్దుబాటు ఖాతా, ఐఎఫ్ఎస్‌సి కోడ్: సిబిఐఎన్0280808కు ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి/ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ రూపంలో (ధరావత్తు మొత్తం మినహాయించి) బిడ్ మొత్తాలను చెల్లించుటకు M/s IBAPI.in/mstoecommerce హెచ్1 బిడ్డర్ చే కల్పించిన వ్యాలెట్‌కు చెల్లించాలి.

అమ్మకపు నియమ నిబంధనలు:

1. ఆస్తి అమ్మకం "ఎక్కడ ఎలా ఉన్నది మరియు అక్కడ అలాగే" ప్రతిపాదికన నిర్వహించబడును.
2. నిర్ణీత బిడ్డరుదారులు బిడ్ సమర్పించుటకు ముందు ఆస్తులకు సంబంధించి ఏదేని ఉన్నచో లిటిగేషన్ వివరాలు, బ్యాంకుచే నిర్వహించిన ఆస్తి పత్రాలు మరియు ఆస్తులను తనిఖీ చేయాలి. ఆ తరువాత అధీకృత అధికారి లేదా సెక్యూర్డు క్రెడిటర్ బ్యాంకుచే ఏలాంటి క్లెయిం అనుమతించబడవు.
3. వేలం/బిడ్డరుదారుల సర్వీసు ప్రొవైడర్ వెబ్‌సైట్ అనగా https://centralbank.auctiontiger.net ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ మోడ్" ద్వారా మాత్రమే నిర్వహించబడును.
4. బిడ్డరుదారులు వారి ఎంపికచేసిన ప్రదేశాల నుండి బిడ్డింగ్ కొరకు ఇ-వేలంలో పాల్గొనాలి. ఇంటర్నెట్ కనెక్టివిటీ బిడ్డరుదారుచే రూఢీచేసుకోవాలి. బ్యాంకు/ సర్వీసు ప్రొవైడర్ ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, సిస్టం క్రాష్ డౌన్, పవర్ ఫెయిల్యూరు కొరకు బాధ్యత వహించదు.
5. వివరాలు, సహాయం, విధానం & ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణకు నిర్ణీత బిడ్డరుదారు వెబ్‌సైట్ https://ibapi.in లేదా www.ibapi.in ద్వారా సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి.
6. ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్ ఫారం, డిక్లరేషన్ కలిగిన ఇ-వేలం బిడ్ పత్రం సర్వీసు ప్రొవైడర్: https://ibapi.in లేదా www.ibapi.in లో లభించును.
7. ఆసక్తిగల బిడ్డరుదారులు వ్యాలిడ్ ఇమెయిల్ ఐడి కలిగిఉండాలి మరియు పై సర్వీసు ప్రొవైడర్ వెబ్‌సైట్‌కు లాగిన్‌కు వారిపేరు/ఖాతా నమోదు చేసుకోవాలి. పై సర్వీసు ప్రొవైడర్ వెబ్‌సైట్‌కు యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌తో కల్పించబడును, ఇ-వేలం ప్రొసీడింగ్స్‌లో పాల్గొనుటకు ఉపయోగించాలి. తదుపరి వివరాలకు దయచేసి సర్వీసు ప్రొవైడర్ వెబ్‌సైట్: https://ibapi.in లేదా www.ibapi.in సంప్రదించండి (లాగిన్ & పాస్‌వర్డ్ ద్వారా వెబ్‌సైట్ https://ibapi.in లేదా www.ibapi.in లో పేరు నమోదుచేయుట ద్వారా యూజర్ ఐడి & పాస్‌వర్డ్‌ను ఉచితంగా పొందండి)
8. ఇ-వేలంలో పాల్గొనుటకు, ఆసక్తిగల బిడ్డరుదారు నిర్ణీత చెల్లింపు విధానంలో పైన పేర్కొన్నట్లుగా రీఫండబుల్ ధరావత్తు డిపాజిట్ చేయాలి & ధరావత్తుకు ఎలాంటి వడ్డీ ఇవ్వబడదు.
9. నిర్ణీత ఫార్మాట్‌లోని బిడ్డను ఫోటో, పాన్ కార్డు & చిరునామా రుజువుతోకలిపి కెవైసి పత్రాలయొక్క స్కాన్ కాపీ & ధరావత్తుతోసహా పోర్టల్ ద్వారా "ఆన్‌లైన్"లో అధీకృత అధికారి & సర్వీసు ప్రొవైడర్ వారికి 08.03.2023న సా.4.00గం.లకు ముందుగా సమర్పించాలి.
10. ఆన్‌లైన్ వేలం అమ్మకం పై పేర్కొన్న తేది & సమయానికి ప్రారంభమగును. అమ్మకం ముగిసేంతవరకు ప్రతి 5 నిమిషాల ఆటో పొడగింపుతో 240 నిమిషాల కాలవ్యవధిలోపు వేలం/ బిడ్డింగ్ ప్రారంభమగును.
11. ఆస్తి అనునది రిజర్వు ధర కంటే తక్కువకు విక్రయించబడదు.
12. అధీకృత అధికారికి అత్యధిక బిడ్ లేదా అన్ని బిడ్లు ఆమోదించవలసినవచ్చు మరియు ఎటువంటి కారణాలు తెలుపకుండానే ఏదేని లేదా అన్ని బిడ్లను ఆమోదించు లేదా తిరస్కరించు లేదా ఇ-వేలంను రద్దుచేయు, వాయిదావేయు అధికారం ఉంటుంది.
13. సఫలీకృత బిడ్డరుదారుగా ప్రకటించిన వెంటనే బిడ్ మొత్తం (ధరావత్తుతోకలిపి) 25%ను డిపాజిట్ చేయాలి మరియు బిడ్ మొత్తంలో మిగిలిన 75%ను సెక్యూర్డు క్రెడిటర్‌చే అమ్మకం నిర్ధారణ తేది నుండి 15 రోజుల్లోపు చెల్లించాలి. అన్ని డిపాజిట్లు & చెల్లింపులు నిర్ణీత చెల్లింపు రూపంలో ఉండాలి.
14. బిడ్ ఫారంలో వారిచే కల్పించిన బ్యాంకుఖాతా వివరాలకు ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్ ద్వారా సఫలీకృతంకాని బిడ్డరుదారుల ఐబిఏపిఐ వ్యాలెట్‌లో డిపాజిట్ ధరావత్తు తిరిగి ఇవ్వబడును మరియు ఐబిఏపిఐ ద్వారా మాత్రమే ఇమెయిల్ ద్వారా ప్రారంభించబడును.
15. ఇ-వేలం ప్రకటన ఏలాంటి కన్స్టిట్యూట్ కాదుమరియు బ్యాంకుచే ఏదేని కామిట్‌మెంట్ లేదా ఏదేని ప్రాతినిధ్యం ఇవ్వదు. ఏదేని థర్డ్ పార్టీ క్లెయింలు/ హక్కులు/బకాయిలకు అధీకృత అధికారి/ సెక్యూర్డు క్రెడిటర్ బాధ్యులు కాదు.
16. నిర్ణీత సమయంలోపు సఫలీకృత బిడ్డరుదారు/ వేలంకొనుగోలుదారు చే ఏదేని స్థాయిలో చెల్లింపు డిఫాల్ట్ చెందిన విషయంలో, అమ్మకం రద్దు అగును మరియు చెల్లించిన జప్తు చేయబడును మరియు ఆస్తి తిరిగి విక్రయించుటకు పెట్టబడును.
17. బ్యాంకుకు తెలిసిన ఆస్తులపై రుణభారాలు: నిల్
18. ఆస్తికి సంబంధించి రేట్లు మరియు అన్ని పన్నులతోకలిపి, అన్ని ఇతర ఇన్సిడెంటల్ ఖర్చులు, చార్జీలు, ఆస్తికి సంబంధించి సెస్, అమ్మకపు పన్ను (ఒకవేళ వర్తిస్తే) మరియు ఏదేని ఇతర చట్టబద్ధమైన బకాయిలు లేదా ఇతర బకాయిలు అనగా మున్సిపల్ పన్ను, ఎలక్ట్రిసిటీ చార్జీలు, ల్యాండ్ యూజ్ కన్వర్షన్ చార్జీలు, సొసైటి చార్జీలు, నిర్వహణ చార్జీలను కొనుగోలుదారు భరించాలి.
19. తదుపరి వివరాలు, నియమ నిబంధనలకు, ఆసక్తిగల బిడ్డరుదారు మా బ్యాంకు వెబ్‌సైట్: https://www.centralbankofindia.co.in & https://www.ibapi.in ను దర్శించండి. మరియు ఇ-వేలం పోర్టల్: https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp లో బిడ్‌ను సమర్పించాలి.

గమనిక: తనిఖీ మరియు ఆస్తులకు సంబంధించిన పూర్తి వివరాలకు సంబంధించి ఆసక్తిగల బిడ్డరుదారులు దయచేసి శ్రీ.రాజేష్ కుమార్ సింగ్ గారిని, ఏజిఎం మొబైల్ నెం.9909969477పై సంప్రదించగలరు.

ప్రదేశం : సంతవెల్లూరు శ్రీపెరుంబుదూర్
తేది: 21-02-2023

సం/- అధీకృత అధికారి
సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

గూడు లేని 'పక్షులు'..

జాగా కోసం పేదల ఉద్యమం

- రాష్ట్రవ్యాప్తంగా వెలిసిన గుడిసెలు
- వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలో పోరాటాలు
- పట్టాలు ఇవ్వాలని డిమాండ్: మద్దతుగా నిలిచిన సీపీఐ(ఎం), కమ్యూనిస్టులు
- ఖాళీ స్థలాలు, ఇండ్ల లెక్కల సేకరణలో రెవెన్యూ అధికారులు

గూడులేని పక్షులైన పేదలు గింత జాగా కోసం గుడిసెలు వేసుకున్నారు.. పట్టాల కోసం నెలల తరబడి ఆందోళనలు కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న తమకు పట్టాలు పంపిణీ చేయాలని, ఇల్లు కట్టుకునేందుకు స్థలాన్ని కేటాయించాలని గొంతెత్తి నినది స్తున్నారు. వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పేదల ఆందోళనలు జరుగు తున్నాయి. దాడులు.. పోలీసులు లాఠీలు ఝుళిపించినా.. కేసులు పెట్టి భయపెట్టినా.. వెనుకంజ వేయకుండా పోరాడుతున్నారు. వారి పోరాటానికి సీపీఐ(ఎం), కమ్యూనిస్టులు అండగా నిలిచారు. ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ క్రమంలో. ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలు, ప్రభుత్వం నిర్మించిన ఇండ్లు ఖాళీగా ఎన్ని ఉన్నా యన్న దానిపై రెవెన్యూ అధికారులు లెక్కించే పనిలో నిమగ్నమయ్యారు. ఎందుకోసమన్నది తమకు తెలియదని, ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం జాబితా సిద్ధం చేస్తున్నామని చెబుతున్నారు.

నవతెలంగాణ-మొఫిసిల్ యంత్రాగం

డబుల్ బెడ్‌రూమ్‌లను కట్టి అర్హులందరికీ అందజేస్తామని ప్రభుత్వం గతంలో ప్రకటించింది. వీటికోసం ఇండ్లు లేని ఎంతోమంది దరఖాస్తు చేసుకున్నారు. అధికారిక లెక్కల ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షలమంది పైగా దరఖాస్తు చేసుకున్నట్టు సమాచారం. ఇంకా ఇంటి జాగా లేని వారు లక్షల్లో ఉన్నారని తెలుస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 2.96 లక్షల డబుల్‌బెడ్ రూమ్‌ల నిర్మాణం చేయగా .. ఇప్పటివరకు 36 వేల మందికే పంపిణీ జరిగినట్టు తెలుస్తోంది. మరోవైపు సొంత స్థలం ఉంటే ఇంటి నిర్మాణం కోసం మూడు లక్షల రూపాయలు అందిస్తామని ప్రభుత్వ ప్రకటన చేసినా.. అది ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదు. ఎంతోకాలంగా ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుని ఉంటున్న పేదలు తమకు పట్టాలు పంపిణీ చేయాలని అడుగుతున్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలో 50 ప్రాంతాలకుపైగా గుడిసెల కేంద్రాలు వెలువగా.. ఆ కేంద్రాలన్నీ ఇప్పుడు ఉద్యమ కేంద్రాలుగా మారాయి. రాష్ట్రవ్యాప్తంగా 17 జిల్లాల్లో 278 ఎకరాల్లో పేదలు 20 వేల పైగా గుడిసెలు వేసుకున్నారు. ప్రతిచోటా ఇంటి జాగా కోసం దరఖాస్తులు చేసుకుంటూనే ఉన్నారు. ఇదే క్రమంలో ఎక్కడికక్కడ ఆందోళనలు జరుగుతూనే ఉన్నాయి. గుడిసెలు వేసుకున్న వారికి ఇండ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ డబుల్ బెడ్‌రూమ్ కేటాయించాలని, ఇంటి నిర్మాణం కోసం మూడు లక్షల రూపాయలు అందించాలని సీపీఐ(ఎం), ఇతర వామపక్షాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి.

ముఖ్యమైనవి కొన్ని..

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 30 శాతం కుటుంబాలకు సొంత గూడు లేదని ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి. పరిగి, చేవెళ్ల, షాబాద్, షాద్‌నగర్, వికారాబాద్, అబ్దుల్లాపూర్‌మెట్ మండల కేంద్రాల్లో పేదలు గుడిసెలు వేసుకున్నారు. 2006లో నాటి ప్రభుత్వం ఉమ్మడి జిల్లాలో లక్షా 50 వేల మందికి ఇండ్ల జాగాల సర్టిఫికెట్లు అందించేందుకు భూములు గుర్తించింది. కానీ ఆ భూములు పూర్తి స్థాయిలో పేదలకు కేటాయించలేదు. ఆ పట్టా సర్టిఫికెట్లు రెవెన్యూ అధికారుల దగ్గరే మూలగడంతో పేదలకు కేటాయించిన భూములు కబ్జాకు గురయ్యాయి. మరోవైపు పట్టాలు తీసుకున్న పేదలకూ స్థలాల హద్దులు చూపలేదు. దాంతో 17 ఏండ్లుగా ఇంటి జాగాల కోసం లబ్దిదారులు కండ్లలో ఒత్తులు వేసుకుని ఎదురుచూస్తున్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని రామోజీ ఫిల్మ్ సిటీ ప్రాంతంలో సర్వే నెంబర్ 189, 203 సర్వే నెంబర్ 20 ఎకరాల భూమిని 600 కుటుంబాలకు నాటి ప్రభుత్వం కేటాయించింది. కానీ నేటికీ ఆ భూములు వారికి దక్కలేదు.

వరంగల్ జిల్లాలో 5 కేంద్రాల్లో 7 వేల 300 మంది భూపోరాటాల్లో పాల్గొన్నారు. వరంగల్ నగరంలో జక్కలొద్దిలో 50 ఎకరాల్లో భూపోరాటం చేసి 4 వేల కుటుంబాలు గుడిసెలు వేసుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్బంధం విధించి.. రెండుసార్లు వందలాది పోలీసులను రంగంలోకి దించి గుడిసెలను ఖాళీ చేయించి, పీకేయించింది. 1000 మందిపై కేసులు పెట్టారు. 15 మంది సీపీఐ(ఎం) నేతలపై కేసులు నమోదు చేశారు. బెస్తం చెరువులో 10 ఎకరాల్లో 1000 కుటుంబాలు గుడిసెలు వేసుకున్నాయి. కరీమాబాద్‌లో 8 ఎకరాల్లో 700 కుటుంబాలు గుడిసెలు వేసుకున్నాయి. హన్మకొండ జిల్లాలో 9 కేంద్రాల్లో జరిగిన భూపోరాటంలో 9,500 కుటుంబాలు పాల్గొని గుడిసెలు వేసుకున్నాయి. హన్మకొండలోని గోపాలపురం చెరువులో 20 ఎకరాల ప్రభుత్వ భూమిలో 9 ఎకరాలు ఆక్రమణకు గురైంది. మిగతా భూమిలో 2,000 కుటుంబాలు గుడిసెలు వేసుకున్నాయి. హన్మకొండ న్యూశాయంపేటలోని కోట చెరువులో 10 ఎకరాల్లో 2,000 కుటుంబాలు గుడిసెలు వేసుకున్నాయి. ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామంలో 10 ఎకరాల్లో 600 కుటుంబాలు గుడిసెలు వేసుకున్నాయి. ఎల్కతుర్తి మండల కేంద్రంలో జరిగిన భూ పోరాటంలో 2.20 ఎకరాల్లో 110 కుటుంబాలు తొలిదశలో గుడిసెలు వేసుకుని తాజాగా ఇండ్ల నిర్మాణం చేసుకున్నాయి. జనగాం జిల్లా నెల్లుట్లలో ఏడు ఎకరాల్లో పేదలు గుడిసెలు వేసుకుని ఆందోళనలు చేస్తున్నారు. ఎన్ని నిర్బంధాలు పెట్టినా.. మాకు పట్టాలు ఇవ్వాల్సిందేనంటూ వారంతా డిమాండ్ చేస్తున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో డబుల్‌బెడ్ ఇండ్ల నిర్మాణ పథకం 13శాతమే పూర్తయింది. అందులో 5శాతం ఇండ్లు మాత్రమే లబ్దిదారులకు కేటాయించారు. మరో 20శాతం పనులు నిర్మాణ దశలో ఉండగా.. ఇంకా మొదలు పెట్టని ఇండ్లు 70శాతం వరకు ఉన్నాయి. ఉమ్మడి జిల్లా మొత్తంగా 4438 ఇండ్లు అసంపూర్తిగా వదిలేయగా.. అసలు టెండర్లు తీసుకోవడానికి ముందు రానివి 16వేలా 338 ఇండ్లు ఉన్నాయి.



గ్రేటర్ హైదరాబాద్..

గ్రేటర్ హైదరాబాద్‌లో రూ.9,714.59కోట్లతో లక్ష ఇండ్లు నిర్మించాలని సర్కార్ నిర్ణయించింది. 40ప్రాంతాల్లో ఇన్‌సిటూ(పాత ఇండ్లను కూల్చేసి కొత్త నిర్మించడం)లో భాగంగా 8,898 ఇండ్లను, 71ప్రాంతాల్లోని ఖాళీ స్థలాల్లో 91,102ఇండ్లు నిర్మించాలని నిర్ణయించారు. వీటిలో హైదరాబాద్ జిల్లాలో 9,453, రంగారెడ్డి జిల్లాలో 23,908, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో 38,419, సంగారెడ్డి జిల్లాలో 28,220 ఇండ్లు ఉన్నాయి. 10లక్షల దరఖాస్తులు వచ్చినట్టు తెలిసింది. ఇన్‌సిటూ ఇండ్లతో పాటు ఖాళీ స్థలాల్లో నిర్మించిన మొత్తం 67,782 ఇండ్లు పూర్తయి పంచడానికి రెడీగా ఉన్నాయి. మరో 32,218 ఇండ్ల పనులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ ఏడాది మార్చి చివరి నాటికి అన్ని ఇండ్లనూ పూర్తిచేస్తామని ప్రభుత్వం చెబుతోంది. లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం రూ.9,714.59కోట్లు ఖర్చు చేస్తున్నట్టు ప్రకటించింది. అయితే, లబ్దిదారుల ఎంపికను నిబంధనల పేరుతో కాలయాపన చేస్తున్నారనే ఆరోపణలున్నాయి.

'తెలుగు' అమలుకు రాష్ట్ర సర్కారు కట్టుబడి ఉంది : జూలూరు




నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలుగు భాష సంపూర్ణ అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మెన్ జూలూరు గౌరీశంకర్ నొక్కిచెప్పారు. సీఎం కేసీఆర్‌కు తెలుగు భాషపై ఉన్న ప్రేమతోనే హైదరాబాద్‌లో ప్రపంచ తెలుగు మహాసభలను నిర్వహించారనీ, సాహిత్య అకాడమిని పునరుద్ధరించారని గుర్తుచేశారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యాలయంలో కవులు, రచయితలతో సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ దార్శనిక ఆలోచనలకు అనుగుణంగా తెలుగు భాషాభివృద్ధికి అకాడమి ద్వారా కృషి చేస్తున్నామని తెలిపారు. అందులో భాగంగానే 'మన ఊరు - మన చెట్టు' పేరుతో కథల పోటీలు నిర్వహిస్తే ఐదు లక్షల మంది పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఆయాచితం శ్రీధర్ మాట్లాడుతూ మాతృభాషను బతికించుకునే పని ప్రతిఒక్కరూ తమ ఇంటి నుంచే మొదలుపెట్టాలని పిలుపునిచ్చారు. తెలుగు మాధ్యమంలో ఉన్న టీవీ ఛానళ్లలో సులభమైన తెలుగు పదాలను వాడాలని సూచించారు. ప్రొఫెసర్ పులికొండ సుబ్బాచారి మాట్లాడుతూ.. ప్రతిపాఠశాలలోనూ తెలుగును సబ్జెక్టుగా బోధించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ సాహితీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఆనందాచారి మాట్లాడుతూ.. మాతృభాష క్షీణించడానికి కారణాలు అన్వేషించకుండా ఎన్ని ప్రయత్నాలు చేసినా ఉపయోగం ఉండదనీ, మనం మనుషులుగా బతికితేనే భాష కూడా సజీవంగా ఉంటుందని అన్నారు. ప్రపంచీకరణలో మనిషి అన్నింటిని వదిలేసుకుంటున్నాడనీ, భాషను కాపాడుకోవటానికి ప్రతి ఒక్కరు తప్పనిసరిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. భాషా సాంస్కృతిక వైవిధ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పారు. కార్యక్రమంలో తెలంగాణ సాహిత్య అకాడమి కార్యదర్శి డాక్టర్ ఎన్. బాలాచారి, ప్రముఖ కవయిత్రులు జ్వలిత, సలీమా, ప్రముఖ రచయితలు రూప్ కుమార్ డబ్బీకార్, కందుకూరి శ్రీరాములు, చీకోలు సుందరయ్య, తంగిరాల చక్రవర్తి, షెహనాజ్ బేగం, ఎం. నారాయణ శర్మ, కోట్ల వెంకటేశ్వరరెడ్డి, కేపీ అశోక్ కుమార్, అనంతోజు మోహనకృష్ణ, షెహబాజ్, శరత్ సుదర్శి, ఎం. రేఖ తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- మల్టీపర్పస్ పని విధానాన్ని రద్దు చేయాలి : జీపీ కార్మికుల పాదయాత్రలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్



గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, కనీస వేతనం ఇవ్వాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గ్రామపంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 12న జనగామ జిల్లా పాలపర్తి నుంచి ప్రారంభమైన పాదయాత్ర మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్‌పోచంపల్లి మండలం నుంచి రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న ఓ ఫంక్షన్‌హాల్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ.. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, మల్టీ పర్పస్ పని విధానం రద్దు చేయాలని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దుమ్ము ధూళి మింగుతూ అర్ధాకలితో సమాజసేవలో ముందు వరుసలో ఉంటున్నారన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులు, కనీస వేతనాలు లేక, ఆర్థిక అసమానతలకు గురవుతూ ఉద్యోగ భద్రత లేక, వెట్టిచాకిరీ చేస్తున్నా రన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో పాలకులు విఫలమయ్యా రని విమర్శించారు. జీపీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. కార్మికుల సమస్యలు, భవిష్యత్ పోరాట కార్యాచరణ ప్రణాళిక అంశాలపై వివరించారు. కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో సీఐటీయూ ముందుంటుందన్నారు. ఈనెల 28న ఇందిరాపార్కు వద్ద జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. . తెలంగాణలో మల్టీ పర్పస్ పని విధానాన్ని ప్రవేశ పెట్టడం వల్ల కారోబార్ పరిస్థితి దీనంగా మారిందన్నారు. జీవో నెంబర్ 60 ప్రకారం జీపీ కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని కోరారు. కార్మికులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, స్థలాలు ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం ప్రభుత్వం వెంటనే అందించాలన్నారు. తమ పాదయాత్ర ముగిసేలోగా కార్మికుల సమస్యలను పరిష్కరించాలని.. లేకుంటే సీఐటీయూ, జీపీ కార్మికుల ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిం చారు.పాదయాత్రకు రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆశయ్య, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఏర్పుల గాలయ్య, నాయకులు చంద్రయ్య, రాములు, అంబేద్కర్ సంఘం నాయ కులు శ్రీనివాస్ సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గ్యార పాండు, రాష్ట్ర నాయకులు వెంకటేశ్, గణపతి రెడ్డి, మహేష్ సుధాకర్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్, ఉపాధ్యక్షులు కిషన్ పాల్గొన్నారు.

తాటి ఈత వనాలను సంరక్షించాలి ప్రభుత్వం తన వాగ్దానాలను అమలు చేయాలి

- కల్లుగీత కార్మిక సంఘం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో ఐదు లక్షల కల్లుగీత కార్మికుల కుటుంబాలకు ఉపాధి కల్పించే తాటి, ఈత చెట్లను రియల్టర్లు ధ్వంసం చేస్తున్నారని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆ సంఘం అధ్యక్షులు ఎంవీ రమణ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం పెరగడం వల్ల తాటి, ఈత చెట్లను విపరీతంగా నరికేస్తున్నారని తెలిపారు. వాటికి రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వం..నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం హరితహారంలో లక్షలాది చెట్లను నాటుతున్న సర్కారు.. తాటి, ఈత చెట్లను రక్షించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. గత ప్రభుత్వం భూమి కొనుగోలు పథకంలో 439 సొసైటీలకు ఐదెకరాల చొప్పున భూములు ఇచ్చిందని తెలిపారు. జీవో 560 ప్రకారం ప్రభుత్వ స్థలం ఉన్నచోట కొన్ని సొసైటీలకు పట్టాలిచ్చారని గుర్తుచేశారు. వీటన్నిటిని ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకొని చెట్ల పెంపకం చేపట్టాలని డిమాండ్ చేశారు. వాటిని నరికిన వారిని కఠినంగా శిక్షించే చట్టం తేవాలని కోరారు. ప్రభుత్వం ఉదాసీనంగా ఉంటే రాబోయే కాలంలో చెట్లు లేకుండా పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో నిర్ణయించిన గౌడ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి కేటీఆర్ ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలోని గీత కార్మికులందరికీ ఉపాధి కలిగే చర్యలు చేపట్టాలనీ, వృత్తిలో ప్రమాదాలు జరగకుండా, మరణాలు సంభవించకుండా చూడాలని కోరారు ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. వెంకట నరసయ్య, బాల్నే వెంకట మల్లయ్య, గౌని వెంకన్న, బొలగాని జయరాములు సహాయ కార్యదర్శులు చౌగాని సీతారాములు, ఎస్ రమేష్ గౌడ్, బండ కింది అరుణ్ కుమార్, గాలి అంజయ్య పాల్గొన్నారు.

పోలీసుల పనితీరు మెరుగుదలలో రిసెప్షన్ అధికారులు కీలకపాత్ర

- వీడియో కాన్ఫరెన్స్‌లో డీజీపీ దిశానిర్దేశం

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్ర పోలీసు పని తీరును మెరుగుపరచటంలో పోలీసు స్టేషన్లలోని రిసెప్షన్ అధికారులు ఎంతగానో ఉపయోగపడతారని రాష్ట్ర డీజీపీ అన్నారు. తన కార్యాలయం నుంచి వివిధ పోలీసు స్టేషన్లకు చెందిన 750 మంది పోలీసు రిసెప్షన్ అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. పోలీసు స్టేషన్లలో రిసెప్షన్ అధికారులను నియమించటంలోని ఉద్దేశ్యాన్ని, లక్ష్యాన్ని ఆయన వివరించారు. పోలీసు స్టేషన్‌కు వివిధ సమస్యలతో వచ్చే బాధితులను స్వాంతన పరిచి వారి ఫిర్యాదును స్వీకరించడంలో రిసెప్షనిస్టుల పాత్ర కీలకమైందని డీజీపీ అన్నారు. ముఖ్యంగా పోలీస్ స్టేషన్లకు వచ్చే మహిళలపట్ల మర్యాద పూర్వకంగా వ్యవహరించి వారిలో ధైర్యాన్ని నూరి పోయడంలోనూ వారి పాత్ర ఎంతో ఉంటుందన్నారు. న్యాయం దొరుకుతుందన్న నమ్మకంతో స్టేషన్‌కు వచ్చినవారికి ఆ నమ్మకాన్ని కల్పించటంలో రిసెప్షనిస్టులు ప్రధాన పాత్ర పోషించాలని డీజీపీ అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సీఐడీ అదనపు డీజీ మహేశ్ భగవత్ తతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

రైల్వే గురుకృపా యాత్ర స్పెషల్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

బైసాఖి మాసంలో భారత్ గౌరవ్ పర్యాటక రైలు ద్వారా గురు కృపా యాత్రలో భాగంగా ప్రసిద్ధ సిక్కు పుణ్యక్షేత్రాలకు ప్రయాణించే అవకాశాన్ని కల్పిస్తున్నట్టు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. దేశంలోని వివిధ గురుద్వారాలు, సిక్కు గురు సంద, వివిధ సిక్కు సంఘాలతో జరిపిన సంప్రదింపుల అనంతరం ఈ పర్యటనను ప్రత్యేకంగా రూపొందించారు. 11 రోజులు లేదా 10 రాత్రులతో కలిపి ఉన్న ఈ పర్యటన లక్నో నుంచి ఏప్రిల్ 5న ప్రారంభమై 15వ తేదీ ముగుస్తుంది. ఆనంద్‌పూర్ సాహిబ్‌లోని శ్రీ కేస్‌ఘర్ సాహిబ్ గురుద్వారా, విరాసత్-ఎ-ఖల్సా, కిరాత్‌పూర్ సాహిబ్‌లోని గురుద్వారా శ్రీ పాతాల్‌పురి సాహిబ్, సిర్హింద్‌లోని గురుద్వారా శ్రీ ఫతేగర్ సాహిబ్, అమృత్‌సర్‌లోని శ్రీ అకల్ తఖ్త్ మరియు గోల్డెన్ టెంపుల్, శ్రీ దామ్‌దామ సఖ్‌దాబ్ వద్ద ఉన్న సిక్కు పవిత్ర స్థలాలను, నాందేడ్‌లోని శ్రీ హజూర్ సాహిబ్, బీదర్‌లోని గురుద్వారా శ్రీ గురునానక్ ఝీరా సాహిబ్, పాట్నాలోని గురుద్వారా శ్రీ హర్మాందర్జీ సాహిబ్వద్ద ఉన్న సిక్కు మత పవిత్ర స్థలాలను దర్శించవచ్చని తెలిపారు. ఈ ప్రత్యేక రైలులో 678 మంది యాత్రీకులు ప్రయాణించవచ్చు. దీనిలో 9 స్లీపర్ క్లాస్ కోచ్‌లు, 1 ఏసి-3 టైర్, 1ఏసి -2 టైర్ కోచ్, 1 ప్యాంట్రీ కారు, 2 జనరేటర్ కోచ్‌లతో కలిపి ఉంటుంది. ఐఆర్‌సీటీసీ ద్వారా స్టాండర్డ్, సుపీరియర్, కంఫర్ట్ కేటగిరిల్లో సేవల్ని అందిస్తున్నారు. ప్రయాణీకులు లక్నో, సీతాపూర్, పిలిభిత్, బరేలీ స్టేషన్లలో ఎక్కి, దిగొచ్చు. ఈ ప్యాకేజీ ధర వ్యక్తికి రూ.19,999 నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు.

బీజేపీకి వ్యతిరేకంగా

ఐక్యపోరాటాలకు సిద్ధం కావాలి

ప్రజా సమస్యలపై కేసీఆర్‌ను నిలదీస్తాం

- గోపురాలు కూల్చడం.. మసీదులను తవ్వడమే బీజేపీ విధానం
- నరసింహ ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి: సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



దేశంలో మతమౌఢ్యాన్ని ప్రచారం చేస్తూ.. హింస, ఉన్మాదాన్ని ప్రేరేపిస్తున్న బీజేపీని ఓడించడానికి ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. గోపురాలను కూల్చడం.. మసీదులను తవ్వడమే బీజేపీ విధానమని విమర్శించారు. సోమవారం వనపర్తి జిల్లా పీపనగండ్ల మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో సీపీఐ(ఎం) నాయకులు నరసింహ 32వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పుట్టిన ప్రతి వ్యక్తీ చనిపోక తప్పదని, చావు పుట్టుకల మధ్య ఉన్న జీవితమే చరిత్రగా నిలుస్తుందన్నారు. 32 ఏండ్ల తర్వాత నరసింహ వర్ధంతిని ఇంత ఘనంగా నిర్వహిస్తున్నారంటే ఆయన జీవితం సార్ధకం అయిందన్నారు. ఫొటో ముందు దండం పెట్టి గుర్తు చేసుకోవడం కాదు.. ఆయన ఆశయం కోసం ఉద్యమాల బాట పట్టాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎర్రజెండానే మార్గమని నమ్మిన నరసింహ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కమ్యూనిస్టు సమాజమే ప్రత్యామ్నాయమని చెప్పారు. వ్యక్తిని, ముఖ్యమంత్రిని, పార్టీని మార్చడం కాదు దోపిడీ వ్యవస్థనే మార్చాలన్నారు. పేదలకు సంక్షేమ పథకాల వల్ల తాత్కాలిక ఉపశమనం కలుగుతుందేమో కానీ పేదరిక నిర్మూలనకు శాశ్వత పరిష్కారం దక్కదన్నారు. సమ సమాజం ఏర్పడాలంటే కమ్యూనిజమే పరిష్కారమన్నారు. విద్య వైద్యం ఉపాధి కమ్యూనిస్టు సమాజంలోనే సాధ్యమవుతుందని చెప్పారు. దున్నేవాడికి భూమి ఉండాలన్నారు. దున్నేవాడికే భూమి.. నినాదంతో తెలంగాణలో భూస్వాములకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చేసిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకి ఉందన్నారు. దళిత బంధు, బీసీ, మైనార్టీ బంధులను అందరికీ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై సీఎం కేసీఆర్‌ను నిలదీస్తూనే ఉంటామని చెప్పారు.

కేంద్రంలో అధికారాన్ని వెలగబెడుతున్న మోడీ ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న హామీని మరిచి కరోనా సమయంలో ఉన్న ఉద్యోగాలు ఊడబెరికారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతన చట్టం అమలు, స్వయం ఉపాధి బలోపేతం వంటి కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర పాలకులు ఎల్ఐసీ, పోస్టల్, రైల్వే, విమానయానం వంటి ప్రభుత్వ రంగాలను ప్రయివేటుపరం చేసి అదానీలాంటి పెట్టుబడిదారీ వ్యక్తులను పోషిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే దేశవ్యాప్తంగా బీజేపీకి వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని చెప్పారు.

అంతకుముందు నరసింహ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్, పీపనగండ్ల మండల కార్యదర్శి బాల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, నాయకులు నాగిరెడ్డి ఆనంద్, ఉప సర్పంచ్ మౌలాలి, మండల రాజు, గిరిజన సంఘం నాయకులు బాల్యానాయక్, మంజుల, ఎస్ఎఫ్ఐ నాయకులు ఆది, ఐద్వా నాయకులు ఉమా, నరసింహ కుటుంబీకులు తదితరులు పాల్గొన్నారు.

భాషా పరిరక్షణ అమల్లో అస్పష్టత

గ్లో'బలి'లో కొట్టుకుపోతున్నాయి

- బ్యాంక్ ఆఫ్ బరోడా మాతృభాషా వేడుకల్లో తెలకపల్లి రవి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

అన్ని భాషలకు సమాన ప్రతిపత్తి కల్పిస్తున్నట్టు భారత రాజ్యాంగ అధికరణాల్లో ఉన్నా, ఇప్పటికీ దానిపై అస్పష్టతే ఉన్నదని ప్రముఖ భాష, రాజకీయ విశ్లేషకులు తెలకపల్లి రవి అన్నారు. ప్రపంచవ్యాప్తంగా అమెరికా ఆధిపత్యానికి ఇంగ్లీషు భాష కూడా ఓ కారణమని కారల్‌మార్క్స్ పేర్కొన్నారని చెప్పారు. మంగళవారం ఎమ్‌హెచ్ భవన్‌లోని బ్యాంక్ ఆఫ్ బరోడా ప్రాంతీయ కార్యాలయంలో 'అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం' నిర్వహించారు. బ్యాంక్ రీజినల్ మేనేజర్ టీవీవీఎస్ శర్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలకపల్లి రవి ప్రధాన వక్తగా మాట్లాడారు. పాలనాభాష, న్యాయభాష, వైద్య భాష ఓ పట్టాన ఎవరికీ అర్థం కావని చెప్పారు. వాటిని మాతృభాషల్లోకి మారిస్తే, ప్రజలకు సంపూర్ణ అవగాహన కలుగుతుందని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం భాషా పరిరక్షణ తిరోముఖంగా ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంగ్లీషు భాష నేర్చుకోవడం తప్పు కాదనీ, మాతృభాషను విస్మరించడం సరికాదనీ చెప్పారు. ఇంట్లో తల్లిదండ్రులు పిల్లలతో మాతృభాషలోనే మాట్లాడాలనీ, అవసరమైతే తప్ప ఆంగ్లం వాడొద్దని సూచించారు. మాతృభాషలోనే భావ వ్యక్తీకరణ స్పష్టంగా ఉంటుందన్నారు. ఇద్దరు తెలుగువాళ్లు కలిసి ఆంగ్లంలో మాట్లాడుకోవాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఆంగ్ల పదాలు లేకుండా మాట్లాడితే తనలోనే ఏదో లోపం ఉందనుకుంటారనే భావన పెరిగిపోతున్నదనీ, ఫలితంగా చిత్ర విచిత్ర పదాలు పుట్టుకొస్తున్నాయన్నారు. భాషా, సంస్కృతులు ప్రపంచీకరణ (గ్లోబలి) ప్రభావంలో కొట్టుకుపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అంకెలు పలకడం మొదలు బంధుత్వాల్లోనూ భాష మారుతున్నదనీ, ఆధిపత్యధోరణే దీనికి ప్రధాన కారణమని విశ్లేషించారు. తల్లిభాషలోనే ప్రాథమిక విద్యను సులభంగా నేర్చుకుంటారనీ, దీన్ని ప్రభుత్వాలు గుర్తించాలని సూచించారు. సొంత భాషపై పట్టులేకుంటే, పరాయి భాషను పూర్తిగా అభ్యసించలేరని అన్నారు. ప్రతిభాషకూ సౌందర్యం ఉంటుందనీ, తెలుగు భాష లయాత్మకమైందని తెలిపారు. భాషా నైపుణ్యాల మీద జరిగిన అధ్యయనాల్లో మన విధానం సమగ్రంగా లేదని తేలిందన్నారు. 1961 జనాభా లెక్కల ప్రకారం దేశంలో 120కి పైగా భాషలు అంతరించిపోయాయని చెప్పారు. ప్రజా ఉద్యమాలు మాతృభాష నుంచే పుట్టుకొస్తాయన్నారు. భారత జాతీయోద్యమం గ్రంథాలయాలు వేదికగా సాగిందనీ, ఇక్కడ భాష ప్రధాన పాత్ర పోషించిందని ఉదహరించారు. అనంతరం బ్యాంక్ ఆఫ్ బరోడా ప్రాంతీయ కార్యాలయం ముద్రించిన మాతృభాష మేగజైన్‌ను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ బరోడా సెంట్రల్ ప్రాసెసింగ్ సెంటర్ విభాగాధిపతి సాయిరెడ్డి, ఆపరేషన్స్ విభాగాధిపతి జీ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఇది కాంగ్రెస్‌పై జరిగిన దాడి

- ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్‌పై కేసు నమోదు చేయాలి
- టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

యూత్ కాంగ్రెస్ నేత పవన్‌పై వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ హత్యాయత్నం చేశారని, వెంటనే ఆయనపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం హనుమకొండలోని ఏకశిలా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తోట పవన్‌ను రేవంత్‌రెడ్డి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్ల నుంచి ఆరా తీశారు. అనంతరం హైదరాబాద్‌లోని అపోలో ఆస్పత్రికి పవన్‌ను వైద్య సేవల నిమిత్తం తరలించారు. అనంతరం వరంగల్ పోలీసు కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను కలిసి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్‌పై కేసు పెట్టి అరెస్ట్ చేయాలని కోరారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. పాదయాత్రలో భాగంగా తోట పవన్‌పై జరిగిన దాడిని కాంగ్రెస్ పార్టీపై జరిగిన దాడిగా పరిగణిస్తున్నట్టు చెప్పారు. పాదయాత్రలో పాల్గొనడానికి వచ్చిన యూత్ నాయకుడు పవన్‌పై దాడి చేయడం హేయమైనదన్నారు. వినయ్‌భాస్కర్ అనుచరులు పవన్‌ను చంపాలనే చూశారని, చైతన్యవంతమైన వరంగల్ గడ్డపై ఇలాంటి దాడులు జరగడం దారుణమన్నారు. పలువురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్టు పోలీసు కమిషనర్ తెలిపారని, వారి సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొని కాల్ డేటాను పరిశీలించి విశ్లేషించాలని తెలిపారు. నిందితులు గంజాయి, డ్రగ్స్‌కు బానిసలని, వారి రక్తనమూనాలు సేకరించి నిర్ధారించాలన్నారు. మా కార్యక్రమాలపై నిఘా పెట్టి ఎలాంటి అవాంఛనీయమైన ఘటనలు జరగకుండా చూడాల్సిన పోలీసు అధికారులు పాదయాత్రలో పాల్గొన్న నేతపై దాడి జరుగుతుంటే నిస్సహాయతతో ఉండటం దుర్మార్గమన్నారు. ఇదే పరిస్థితి కొనసాగిస్తే రేపు సీఎం కేసీఆర్ ఏ గ్రామంలో తిరుగలేరని హెచ్చరించారు.

ఇటీవల మహబూబాబాద్, వరంగల్ పార్లమెంటు నియోజకవర్గాల్లో పాదయాత్ర సందర్భంగా మంత్రి దయాకర్‌రావు, ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మేం తలుచుకుంటే మీరు పాదయాత్ర చేయలేరని రెచ్చగొట్టే ప్రయత్నాలు చేశారని, ఆ ప్రకటనలే ఈ దాడికి ప్రేరేపితమయ్యాయన్నారు.

మహిళా ప్రాతినిధ్యం తగ్గితే భవిష్యత్తుకు ప్రమాదం



సాంకేతిక పరిశ్రమలో మహిళల ప్రాతినిధ్యం చాలా తక్కువగా ఉంది. భవిష్యత్ సాంకేతికతను రూపకల్పన చేయడంలో మహిళల సంఖ్య తక్కువగా ఉంటే వినూత్నమైన రూపకల్పను చేయడంలో మనం వెనకబడిపోతామని పలువురు పరిశ్రమ నిపుణులు ఆందోళన చెందుతున్నారు. ఆ సర్వే వివరాలేంటో మనమూ తెలుసుకుందాం...



అన్ని రంగాల్లోనూ మహిళలు తమ సత్తా చాటుతున్నారు. తమ అద్భుతమైన విజయాల ద్వారా చరిత్ర సృష్టించిన అనేక మంది ఆదర్శప్రాయమైన మహిళా నిపుణులు ఉన్నారు. అయినప్పటికీ పని ప్రపంచంలో లింగ వివక్ష కొనసాగుతూనే ఉంది. సాంప్రదాయకంగా పురుషుల ఆధిపత్యంలో ఉన్న సాంకేతికతతో సహా చాలా పరిశ్రమలలో ఇది ఇప్పటికీ లింగ సమానత్వం సుదూర కలగా మిగిలిపోయింది. భారతదేశంలోని టాప్ 50 కంపెనీల (మార్కెట్ క్యాప్ ప్రకారం) మొత్తం ఉద్యోగుల్లో మహిళలు 25శాతం మాత్రమే ఉన్నారని కొన్ని పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. ఇది ఆందోళన చెందాల్సిన విషయం. అయితే డిగ్రీలు పొందే విషయంలో మాత్రం మహిళలు పురుషులతో సమానంగా ఉన్నారు.

సర్వే ప్రకారం

మరింత ఆందోళనకరమైన విషయం ఏమిటంటే సీనియర్ స్థానాల్లో ఉన్న మహిళల సంఖ్యను పరిశీలిస్తే ఈ సంఖ్య మరింత తగ్గుతుంది. 2022 నాటి స్కిల్‌సాఫ్ట్ ఉమెన్ ఇన్ టెక్ నివేదిక సాంకేతిక పరిశ్రమలో మహిళలు కేవలం 7శాతం ఎగ్జిక్యూటివ్-స్థాయి స్థానాలు, 13శాతం సీనియర్ లీడర్‌షిప్ స్థానాలను మాత్రమే కలిగి ఉన్నారని వివరిస్తుంది. ఇంకా సర్వేలో పాల్గొన్న మహిళల్లో 66శాతం మంది పురుషులు 2:1 లేదా అంతకంటే ఎక్కువ నిష్పత్తిలో టెక్ సంస్థల్లో నాయకత్వ స్థానాల్లో తమ కంటే ఎక్కువగా ఉన్నారని చెప్పారు.

కారణాలు అనేకం

టెక్ పరిశ్రమలో మహిళల ప్రాతినిధ్యం తక్కువగా ఉండటానికి అనేక కారణాలు ఉన్నాయి. మొట్టమొదట భవిష్యత్తులో సిద్ధంగా ఉన్న టెక్ టాలెంట్ పూల్‌ను ఇంకా నిర్మించాలని ఆకాంక్షిస్తున్న India Inc.కి చూస్తే పరిస్థితి మరింత తికమక పెడుతుంది. మహిళా సాంకేతిక ప్రతిభను పెంపొందించడం ద్వారా ఈ అంతరాన్ని తగ్గించే భారీ అవకాశాన్ని కోల్పోతోంది. ఇంకా సాంకేతిక పరిశ్రమలో మహిళలు తక్కువగా ప్రాతినిధ్యం వహిస్తే భవిష్యత్ సాంకేతికతను రూపొందించడం చాలా కష్టమని పలువురు పరిశ్రమ నిపుణులు ఆందోళన చెందుతున్నారు.

లింగ వ్యత్యాసం

టెక్ వర్క్‌ప్లేస్‌లో అందరూ పురుషులే ఉంటే ఒకే విధంగా ఆలోచించే నాయకులతో పనులు ముగుస్తాయని, అందువల్ల ఉత్పత్తి ఆవిష్కరణ దెబ్బతింటుందని చాలా మంది భయపడుతున్నారు. ఎందుకంటే ఇది విభిన్న వినియోగదారుల అవసరాలను పొందుపరచడంలో, ముఖ్యంగా మహిళల దృక్పథాన్ని ఏకీకృతం చేయడంలో విఫలమవుతుంది. ఈ రోజు టెక్ ఉద్యోగాలు ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. బాగా వేతనం పొందుతున్న ఉద్యోగాలు కాబట్టి ఇది ప్రస్తుత లింగ వేతన వ్యత్యాసాన్ని శాశ్వతం చేస్తుంది. ఈ వివక్షను మరింత విస్తృతం చేస్తుంది.

అదనపు బాధ్యతలు

టెక్ పరిశ్రమలో లింగ అసమతుల్యతకు దోహదపడే కొన్ని కారకాలు నియామకంలో వివక్ష, మహిళలకు అందుబాటులో ఉన్న అవకాశాలలో ఈక్విటీ లేకపోవడం, పరిశ్రమలో మహిళల రోల్ మోడల్‌లు, మార్గదర్శకులు పరిమితంగా ఉండడం లేదా అసలు లేకపోవడం, అధిక విజిబిలిటీ ప్రాజెక్ట్‌లకు తక్కువ కేటాయింపులు. దీనికి అదనంగా పిల్లల బాధ్యతలు చూడడం వంటి అదనపు బాధ్యతలు మహిళలకు ఉన్నాయి. కొన్నిసార్లు ఇంట్లో పెద్దలను కూడా చూసుకోవల్సి వస్తుంది. ఈ కారణాల చేత కొన్నిసార్లు మహిళలు ఉద్యోగం నుండి తప్పుకుంటున్నారు. మరికొంత మందికి విరామం తర్వాత (ఉదా. ప్రసూతి సెలవు తర్వాత) పనికి తిరిగి రావడం చాలా కష్టంగా ఉంటుంది.

ప్రాతినిధ్యం అంతర్భాగం

ప్రత్యేకించి పురుషుల ఆధిపత్య వాతావరణంలో మహిళలు తమ అభిప్రాయాలు, సామర్థ్యాలు పట్టించుకోలేదని లేదా తక్కువ అధికారాన్ని కలిగి ఉంటారని తరచుగా భావిస్తారు. ఇంకా వారు తమ సామర్థ్యాన్ని నిరూపించుకోవడానికి తమ సహోద్యోగులతో పోలిస్తే మరింత కష్టపడాలని వారు భావిస్తారు. కార్యాలయంలో స్త్రీ దృక్పథం లేకపోవడం, విషపూరితమైన, ప్రత్యేకమైన పని సంస్కృతుల సృష్టికి దారి తీస్తుంది. దీనిని సాధారణంగా టెక్ బ్రో సంస్కృతి అని కూడా పిలుస్తారు. ఇది ప్రైవేట్ ఇన్-జోక్స్, అభ్యంతరకరమైన లైంగిక వేధింపుల ద్వారా వర్గీకరించబడుతుంది. సమగ్రమైన, వినూత్నమైన డిజిటల్ భవిష్యత్తును నిర్మించడంలో సాంకేతికతలో మహిళా ప్రాతినిధ్యం అంతర్భాగం.



సహాయక వాతావరణం

సాంకేతికతలో వృత్తిని కొనసాగించడానికి మహిళా నిపుణుల సంఖ్యను ప్రోత్సహించడం కంటే పరిశ్రమలో లింగ అసమానతలను పరిష్కరించడానికి చాలా చేయాల్సి ఉంది. వ్యాపార నాయకత్వం, సంస్కృతులను వైవిధ్యం, సమానత్వం, సమ్మిళితత గురించి సున్నితం చేయడం మొదటి దశ. మహిళలను ప్రోత్సహించడానికి సహాయక వాతావరణాలను సృష్టించాలి. అదనంగా నైపుణ్యాల అంతరాలను పరిష్కరించడానికి వనరులకు సమానమైన ప్రాప్యతను అందించడం ద్వారా ఈ అసమతుల్యతను పరిష్కరించడానికి ఒక కేంద్రీకృత ప్రయత్నం అవసరం. మహిళలకు తమ ఆందోళనలు, అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి మాత్రమే కాకుండా, వారి వృత్తిపరమైన విజయాలు పొందేందుకు సమాన వృత్తిపరమైన అవకాశాలను, వాయిస్ ప్లాట్‌ఫారమ్‌ను అందించాలి.

సున్నితమైన సమయాల్లో

మహిళలు సీనియర్ స్థాయి, నాయకత్వ స్థానాల కోసం ప్రయత్నించడానికి ప్రేరేపించబడాలి, ప్రోత్సహించాలి. వారి ప్రత్యేకమైన కెరీర్ పథాలను నిర్వచించడానికి స్పాన్సర్‌షిప్ స్కీమ్‌ల ద్వారా ఫ్లగ్ చేయబడే రోల్ మోడల్‌లు, మార్గదర్శకుల కొరత లేకుండా చూడాలి. ఇంకా వారి జీవసంబంధమైన బాధ్యతలు, వారి కెరీర్ పురోగతికి ఆటంకం కలిగించకుండా చూసుకోవడానికి, ప్రసూతి వంటి సున్నితమైన సమయాల్లో వారికి అవసరమైన సమతుల్యత, సౌలభ్యాన్ని అందించడం సంస్థలు లక్ష్యంగా పెట్టుకోవాలి.

గణనీయంగా రూపొందిస్తారు

లింగ వైవిధ్యం అనేది కేవలం ఉత్పత్తిపైనే ప్రభావం చూపదు. ఇది నేరుగా వ్యాపారాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ చేసిన ఒక అధ్యయనం ప్రకారం అధిక లింగ వైవిధ్యం ఉన్న కంపెనీలు తగినంత లింగ వైవిధ్యం లేని వాటి కౌంటర్-పార్ట్‌ల కంటే 34శాతం అధిక వ్యాపార ఆదాయాలను కలిగి ఉన్నాయి. టెక్ పరిశ్రమలు, దానిలో పనిచేసేవారు ప్రపంచ భవిష్యత్తును గణనీయంగా రూపొందిస్తారు. కాబట్టి ఆ భవిష్యత్తును నిర్వచించడంలో మహిళలకు ఎక్కువ ప్రాతినిధ్యం ఉంటేనే అన్ని విధాలుగా మంచిది.

విరామం తర్వాత ఉద్యోగమా..?

పెండ్లి, పిల్లలు, ఇంట్లో పెద్దల బాధ్యతలు... కారణాలేవైనా ఉద్యోగానికి తాత్కాలిక విరామం తర్వాత కొత్తగా కొలువులో చేరాలనుకుంటున్నారా? ఇలాంటప్పుడు ఏ మాత్రం తడబడొద్దంటున్నారు కెరియర్ నిపుణులు. ఉద్యోగాన్ని సంపాదించడంలో ఈ సూత్రాలు మీకు సాయపడతాయని సూచిస్తున్నారు.

- కెరియర్‌లో బ్రేక్ తీసుకుని తిరిగి ఉద్యోగంలో చేరే మొదటి వ్యక్తో, చివరి వ్యక్తో మీరు కాదు. విరామం తీసుకోవడం తప్పు కాదు. దానికి చిన్నబుచ్చుకోవడం, తప్పు చేసినట్టుగా మిమ్మల్ని మీరు తక్కువ చేసుకోవడం వంటివి చేయొద్దు. ముఖాముఖిలో అందుకు కారణాలు వెల్లడించాల్సి వచ్చినప్పుడు నిజాయతీగా చెప్పండి. పిల్లలనో, పెద్దలనో చూసుకోవడానికి ఆ పని చేయాల్సి వస్తే అది ప్రశంసనీయమే కదా.
- గతంలో ఎప్పుడో తయారు చేసిన రెజ్యూమెను ఇప్పుడు ఉద్యోగానికి వాడకండి. ఇప్పటి పరిశ్రమ అవసరాలను గుర్తించి అందుకు తగ్గ మీ నైపుణ్యాలను ప్రస్తావిస్తూ కాస్త సృజనాత్మకంగా దాన్ని తయారు చేయండి. కెరియర్ విరామాన్ని స్పష్టంగా చెప్పాల్సి వచ్చినా కూడా... దాన్ని హైలైట్ చేయాల్సిన అవసరం రాకుండా నాన్‌క్రోనలాజికల్ విధానంలో దీన్ని రూపొందించండి.



- ఇంటర్వ్యూకి వెళ్లే ముందు సాధన చేయడం మరిచిపోవద్దు. గతంలో మీరెదుర్కొన్న ముఖాముఖిలకు భిన్నంగా ఇది ఉండొచ్చు. ఇప్పటి మార్కెట్ అవసరాలూ, వచ్చిన మార్పులకు అనుగుణంగా మిమ్మల్ని మీరు ఎంత మార్చుకున్నారో చెప్పాల్సి రావొచ్చు. ఇందుకోసం ముందుగానే డిజిటల్ టెక్నాలజీ, నూతన సాఫ్ట్‌వేర్లలో సర్టిఫికేషన్ కోర్సులు చేయండి. ఇవన్నీ మీరు ఆత్మవిశ్వాసంతో అడుగులు వేసేలా చేస్తాయి.
- ఉద్యోగ వేటలో ఉన్నప్పుడు మార్కెట్ పోకడల్నీ, ఇండస్ట్రీ అవసరాల్నీ గుర్తించాలంటే ముందు మీరు సంబంధిత నెట్‌వర్క్‌లో భాగం కావాలి. ఇందుకోసం ఇప్పుడు లింక్డిన్ వంటి ప్రొఫెషనల్ మాధ్యమాలెన్నో ఉన్నాయి. ఇవన్నీ మిమ్మల్ని అప్‌టూ డేట్‌గా ఉంచుతాయి.

కండ్లు అలసినట్టు



కంటి అందాన్ని మరింతగా పెంచి చూపించడానికి చాలామంది కాటుక, ఐషాడో, మస్కారా వంటివి రాస్తూ ఉంటారు. అయితే చాలామంది ముఖానికి వేసుకున్న మేకప్ తొలగించేటప్పుడు వీటి గురించి మర్చిపోతారు. దీనివల్ల మరుసటి రోజు ఉదయానికి కండ్లు అలసినట్టుగా కనిపిస్తాయి. అంతేకాదు.. కంటి చుట్టూ నల్లని వలయాలు వచ్చే అవకాశం కూడా ఎక్కువగానే ఉంటుంది. కాబట్టి కండ్లకు వేసుకున్న మేకప్‌ని పూర్తిగా తొలగించాక గానీ నిద్రకు ఉపక్రమించకపోవడం మంచిది. ఆ తర్వాత ఐడ్రాప్స్ కూడా వేసుకుంటే కండ్లలో పడిన దుమ్ము వల్ల ఇన్ఫెక్షన్లు రాకుండా ఉంటాయి. వీటితో పాటు కనురెప్పలు, కనుబొమ్మలకు కొద్ది మొత్తంలో నూనె రాసి మృదువుగా మర్దన చేసుకోవాలి.

సర్కారు భూములు స్వాహా...

(మొదటిపేజీ తరువాయి)

చేయడం పరిపాటిగా మారింది. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో రాజంపేట రోడ్డు చౌహాన్ ఫంక్షన్‌హాల్ ఎదురుగా 403 సర్వే నెంబర్‌లో 11 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుపేదలకు ఇండ్లు కట్టించారు. రామచంద్రారెడ్డి కాలనీ పేరిట పేదలు నివసిస్తున్నారు. ఈ కాలనీ ముందు రాజంపేట-ముంబయి హైవే బైపాస్‌కు వెళ్లే ప్రధాన రోడ్డుకు ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూమి 2 ఎకరాలు కొందరు కబ్జా చేశారు. రోడ్డు పేస్ కావడంతో గజం ధర రూ.50 వేలపైనే ఉంది. కాలనీ ప్రజలు మూడు నెలల కిందట అధికారులకు ఫిర్యాదు చేశారు. సర్వే చేసిన తహసీల్దార్ 403 సర్వే నెంబర్‌లో ఉన్న భూమంతా ప్రభుత్వ భూమేనంటూ నిర్ధారించారు.

కబ్జాదారులు కట్టిన గోడను కూల్చారు. ఇటీవల అధికార పార్టీ నాయకుడితో పాటు ఇతరులు రూ.20 కోట్ల విలువ చేసే భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. రోడ్డు అవతలి భాగంలో 239 సర్వే నెంబర్‌లో ఉన్న భూముల్ని అమ్ముకున్న కొందరు ప్రభుత్వ భూమిలోని 403 సర్వే నెంబర్‌లో తమ భూమిగా నకిలీ డాక్యుమెంట్లు చూపుతూ కబ్జాకు పాల్పడుతున్నారు.

గుమ్మడిదల మండలం హైదరాబాద్-నర్సాపూర్ ప్రధాన రహదారికి ఆనుకుని అన్నారం గ్రామంలో 261 సర్వే నెంబర్ భూమి రింగ్ రోడ్డుకు సమీపంలో ఉండటంతో వివాదస్పదంగా మారింది. మొత్తం 588 ఎకరాల్లో 315 ఎకరాల వరకు పట్టా భూమి ఉంది. మిగతాదాంట్లో ఇందిరమ్మ కాలనీ, కేసీఆర్ కాలనీ, డంపింగ్ యార్డ్, ఈద్గా, శ్మశానవాటికల ఏర్పాటు కోసం 37 ఎకరాలను కేటాయించారు. మూడు దశాబ్దాల కిందటే 117 ఎకరాల భూమిని 108 మంది రైతులకు అసైన్డ్ చేశారు. ఇదే సర్వే నెంబర్‌లో 20 ఏండ్ల కిందట మాజీ సైనికులకు 119 ఎకరాల్ని ప్రభుత్వం కేటాయించింది.

ఏండ్లు గడుస్తున్నా కొంత మంది మాజీ సైనికులు పొజిషన్‌లో లేకపోవడంతో వారికి కేటాయించిన స్థలాన్ని ప్రభుత్వం రద్దు చేసింది. దాంతో 75 ఎకరాల్లో 17 మంది మాజీ సైనికులు మాత్రమే పొజిషన్‌లో ఉన్నారు. 119 ఎకరాలను కేటాయించిన తర్వాత కేవలం 75 ఎకరాల్లో మాత్రమే సైనికుల కుటుంబాలు పొజిషన్‌లో ఉండటంతో 44 ఎకరాల భూమి ఎక్కడ ఉందనేది తేల్చడంలేదు. కొందరు మాజీ సైనికులమంటూ ఇక్కడి భూముల పత్రాలున్నాయంటూ అసైన్డ్ భూమి నాదంటున్నారు. ఇలా 44 ఎకరాల్ని నకిలీ పత్రాలు చూపి కాజేస్తున్నారు. ఎకరం ధర రూ.6 కోట్ల వరకు ఉంది. ఈ లెక్కన రూ.264 కోట్ల విలువ చేసే భూముల్ని కాజేసే ఆక్రమణలు జరుగుతున్నాయి.

సంగారెడ్డి పట్టణానికి ఆనుకుని ఉన్న కందిలో 108 సర్వే నెంబర్‌లో 77 ఎకరాల భూమి ఉంది. అందులోంచి 20 ఏండ్ల కిందట కొందరు పేదలకు 100 గజాల చొప్పున అసైన్డ్ చేశారు. ఆ ప్లాట్ల పక్కన కొంత అసైన్డ్ భూమి కూడా ఉంది. పేదలను బెదిరించి, కొందరికి డబ్బులిచ్చి పట్టా సర్టిఫికెట్లు పొందిన బడాబాబులు యద్దేచ్ఛగా అసైన్డ్ భూముల్లో పెద్ద పెద్ద భవనాలు నిర్మిస్తున్నారు. ఇలా రూ.10 కోట్ల విలువ చేసే అసైన్డ్ భూముల్లో నిర్మాణాలు జరుగుతున్నాయి. కంది మండలం ఎల్దనూరు గ్రామంలో 45 ఎకరాల ప్రభుత్వ భూమిని 70 మంది రైతులకు అసైన్డ్ చేశారు. రైతులు సాగు చేసుకుంటుండగా ఓ మైనింగ్ కంపెనీ వాళ్లు అట్టి భూముల్ని కబ్జా చేసి కంకర మిల్లు పెట్టి మైనింగ్ చేస్తున్నారు. ఇలా సంగారెడ్డి చుట్టూరా అసైన్డ్, ప్రభుత్వ భూములన్నీ కబ్జా కోరల్లో చిక్కుకుంటున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదు. ఫిర్యాదులు వచ్చినప్పుడు సర్వే చేసి చేతులు దులుపుకుంటున్నారు.

హత్నూర మండలంలో బొర్పట్లలో అసైన్డ్ భూముల్ని కాజేసేందుకు ఓ పెద్ద లీడర్ పేదలకు అసైన్డ్ చేసిన స్థలాల్ని గుంజుకున్నాడు. దళితులు ప్రశ్నించే సరికి ఆ స్థలంలో డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు కడుతున్నామని చెప్పి తమకు నచ్చిన వాళ్లకు కట్టబెట్టారు. చింతల్‌చెరువు శివారు తుర్కల్‌కుంటను పూర్తిగా పూడ్చేసి ఆక్రమించారు. శివంపేట మండలంలో కొంతాన్‌పల్లి కరీంకుంట చుట్టూ కంచె వేసి 3.20 ఎకరాల్ని కొందరు కబ్జా చేశారు. నర్సాపూర్‌లో సర్వే నెంబర్ 79లో ఉన్న భూముత్వ భూముల్లో కొంద పేదలకు పంపిణీ చేశారు. మిగతా భూమిని రియల్టర్లు ఆక్రమించేశారు.

ఫిర్యాదులొస్తే చర్యలు : నగేష్, ఆర్డీఓ సంగారెడ్డి

ప్రభుత్వ భూముల్ని ఎవరు కబ్జా చేసినా చర్యలు తీసుకోబడుతుంది. రామచంద్రారెడ్డి కాలనీ భూమిని సర్వే చేయించి హద్దులు నిర్ధారిస్తాం. ఇతర చోట్ల కూడా ఫిర్యాదులొస్తే వెంటనే విచారించి కబ్జాను అరికట్టే ప్రయత్నం జరుగుతుంది.

ప్రతిపక్షాలపై బురద జల్లుతున్నారు

న్యూఢిల్లీ : ఓట్ల కోసం బీజేపీ మత ఘర్షణలకు పాల్పడుతోందని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి విమర్శించారు. మంగళవారం నాడిక్కడ సీపీఐ(ఎం) కేంద్ర కార్యాలయంలో సీతారాం ఏచూరి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన కేంద్ర ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. ఓట్ల కోసం రాష్ట్రాల్లో మత ఘర్షణలు రెచ్చగొట్టడం కేంద్ర ప్రభుత్వ పెద్దలకు అలవాటుగా మారిందని మండిపడ్డారు. కేవలం కేరళలో మాత్రమే కాదనీ, దేశంలోని అన్ని బీజేపీయేతర రాష్ట్రాల్లో బీజేపీ మతఘర్షణలకు పాల్పడుతోందని అన్నారు. మత ఘర్షణలపై ఎవరెన్ని ఫిర్యాదులు చేసినా కేంద్ర ప్రభుత్వంగాని, ప్రధాని మోడీగాని సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేయలేదని ఏచూరి విమర్శించారు. పైగా ప్రతిపక్షాలపై బురద జల్లుతున్నారని దుయ్యబట్టారు. ప్రతిపక్షాలకు కళంకం అంటగట్టడంలో బీజేపీ మాత్రమే ఎక్స్‌పర్ట్ అని ఆయన ఎద్దేవా చేశారు.

గతంలో ఎన్నడూ లేని విధంగా రాజ్యసభ నిబంధనలు

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా రాజ్యసభ చైర్మన్ అనుసరించిన తీరుపై కూడా ఏచూరి విమర్శలు చేశారు. అదానీ అవినీతిపై సభలో చర్చకు డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష పార్టీలు రూల్ నెంబర్ 267 కింద తీర్మానాలు సమర్పించడంపై రాజ్యసభ చైర్మెన్ జగదీప్ ధన్కర్ ప్రివిలేజ్ కమిటీకి ఫిర్యాదు చేయడం విడ్డూరంగా ఉన్నదన్నారు. సభ్యులు ప్రతిరోజు నోటీసులు ఇచ్చారని తన ఫిర్యాదులో పేర్కొన్నారని అన్నారు. సభ్యులు రోజూ నోటీసులిస్తున్నారని రాజ్యసభ చైర్మెన్ ప్రివిలేజ్ కమిటీకి ఫిర్యాదు చేయడం గతంలో ఎన్నడూ చూడలేదన్నారు. ఎంపీలు రోజూ తీర్మానాలు ఇవ్వవచ్చని రాజ్యసభ నిబంధనలే చెబుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

భగత్‌సింగ్ పరిపూర్ణ కమ్యూనిస్టు

(మొదటిపేజీ తరువాయి)

23న అతిచిన్న వయస్సులో ఉరికంబం ఎక్కిన గొప్ప దేశభక్తుడు ఆయన అని చెప్పారు. 1925లో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించిందని గుర్తు చేశారు. భారతదేశంలో మార్క్సిజం పట్ల పూర్తిస్థాయి అవగాహన లేని కాలంలో పరిపూర్ణ కమ్యూనిస్టుగా భగత్‌సింగ్ పరిణతి చెందారని అన్నారు. అయితే ప్రగతిశీల భావాలున్న బుద్ధుడు, అంబేద్కర్, సుభాష్ చంద్రబోస్ వంటి వారిని కమ్యూనిస్టులు సొంతం చేసుకోలేదని వివరించారు. మనువాదాన్ని తీవ్రంగా వ్యతిరేకించి పోరాడిన అంబేద్కర్‌ను బీజేపీ సొంతం చేసుకుంటున్నదని చెప్పారు. అభ్యుదయ భావాలను ఒడిసి పట్టుకోవాలనీ, అలాంటి వారిని కమ్యూనిస్టు పార్టీ సొంతం చేసుకోవాలని కోరారు. దోపిడీని, అన్యాయాన్ని ఎదిరించడం, సమాజాన్ని మార్చడమే విప్లవమని వివరించారు. సమసమాజంగా మార్చడం విప్లవ లక్ష్యమన్నారు.

దేవున్ని విమర్శించడానికే పరిమితం కావొద్దు

మానవ సమాజాన్ని, డార్విన్ పరిణామ క్రమ సిద్ధాంతాన్ని అర్థం చేసుకున్న తర్వాత భగత్‌సింగ్ హేతువాదిగా మారాడని తమ్మినేని చెప్పారు. విమర్శించినంత మాత్రాన మనుషుల భావాల్లోనుంచి దేవుడు పోడని అన్నారు. దేవుడు ఎందుకు అవసరమయ్యారనే, ఆ కారణాన్ని తార్కికంగా ఆలోచించి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. 'హృదయం లేని సమాజంలో హృదయం లాంటివాడు, ఊరటలేని సమాజంలో ఊరటనిచ్చే వాడు దేవుడు. అందుకే మతం మత్తు మందు లాంటిది'అంటూ మార్క్స్ అన్నారని గుర్తు చేశారు. అంటే దేవుని అవసరం లేకుండా చేయాలన్నారు. ప్రజల కన్నీళ్లు, కష్టాలు, ఇబ్బందులు, దోపిడీ, పీడన, వివక్ష, నిరక్షరాస్యత, నిరుద్యోగం, పేదరికం లేకుండా చేయాలని కోరారు. అంతే తప్ప దేవున్ని విమర్శించడం వరకే పరిమితం కావొద్దని పార్టీ కార్యకర్తలకు ఆయన సూచించారు. క్రమశిక్షణ ద్వారా కాకుండా విషయ విశ్లేషణ ద్వారా చైతన్యాన్ని పెంపొందించాలని సూచించారు. దేవుడుంటే మనుషులంతా సమానంగా ఎందుకు లేరని ప్రశ్నించారు. దీనికి పెట్టుబడిదారీ విధానమే కారణమని విమర్శించారు. అందుకే భగత్‌సింగ్ తీవ్రవాది నుంచి మార్క్సిస్టుగా మారాడని గుర్తు చేశారు. మార్క్స్, లెనిన్ రచనలు చదివిన ఆయన భారత విప్లవ కార్యక్రమం ఎలా ఉండాలో ప్రతిపాదించారని అన్నారు. గ్రూపులు, హింస, తుపాకుల ద్వారా విప్లవం రాదని తమ్మినేని వ్యాఖ్యానించారు.

సాధారణ ప్రజలను సమీకరించి పోరాడితేనే విప్లవం వస్తుందంటూ భగత్‌సింగ్ చెప్పారని గుర్తు చేశారు. రైతాంగం, కార్మికుల్లో చైతన్యం పెంచినప్పుడే విప్లవం జయప్రదమవుతుందని వివరించారు. తాత్కాలిక కోర్కెల కోసం రాజీపడాలనీ, అంతిమ లక్ష్యాన్ని వీడొద్దని సూచించారు. వ్యక్తిగత జీవితం కంటే సిద్ధాంతం ఎంతో గొప్పదని చెప్పారు. వృత్తి విప్లవకారులు ఆ దిశగా పయనించాలని కోరారు. భగత్‌సింగ్‌ను ప్రతిఒక్కరూ మార్గదర్శిగా తీసుకోవాలని సూచించారు.

రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తున్న బీజేపీ : బి వెంకట్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తున్నదని సీపీఐ(ఎం) పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్ విమర్శించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. మనుధర్మాన్ని అమలు చేయాలనీ, హిందూ రాజ్యాన్ని నిర్మించాలనీ బీజేపీ కుట్ర పన్నుతున్నదని చెప్పారు. ఈ రాజ్యాంగముంటేనే దేశ ప్రజలు ఐక్యంగా ఉంటారనీ, హక్కులు పరిరక్షించబడతాయనీ, ప్రభుత్వరంగ సంస్థలుంటాయనీ వివరించారు. పుస్తకాలను చదివి విజ్ఞానాన్ని పెంచుకోవాలనీ, సమాజాన్ని అర్థం చేసుకోవాలని సూచించారు. అధ్యక్షత వహించిన సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి సాగర్ మాట్లాడుతూ సామూహిక పుస్తక పఠనం కార్యక్రమం వచ్చేనెల 23 (భగత్‌సింగ్ వర్ధంతి) వరకు కొనసాగుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ పుస్తకాలను చదవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డిజి నరసింహారావు, టి జ్యోతి, మల్లు లక్ష్మి, పి ప్రభాకర్, హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అప్పు డప్పు

(మొదటిపేజీ తరువాయి)

గమనిస్తే, వారు ఎంతటి సమస్యల్లో ఉన్నారన్నది అర్థమవుతోంది. పెరిగిన అప్పులకు అనుగుణంగా వారి ఆదాయం పెరగలేదు. రైతు ఆదాయం రెట్టింపు చేస్తామని ప్రస్తుత పాలకులు ఎన్నో వాగ్దానాలు చేశారు. తాజా డాటా ప్రకారం రైతు రుణాలు రెండింతలు అయ్యాయి. రైతులు, వ్యవసాయ కూలీల ఆత్మహత్యలకు అప్పులే ప్రధాన కారణం.

భారీగా పెరిగిన సాగు వ్యయం : రాజేంద్ర ఖిమానీ, వైస్ ఛాన్స్‌లర్, గుజరాత్ విద్యాపీఠ్

పంట సాగు వ్యయం విపరీతంగా పెరిగింది. దీనికి అనుగుణంగా పంట చేతికొచ్చాక..వాటికి కనీస మద్దతు ధర లభించటం లేదు. దాంతో రైతు తీవ్రంగా నష్టపోతున్నాడు. అప్పుల్లో కూరుకుపోతున్నాడు. ఇన్‌పుట్ ధరలు గత మూడేండ్లలో 60శాతం పెరిగాయి. పంట ఉత్పత్తి ధరలు కనీసం 30శాతం కూడా పెరగలేదు. సాగు ఖర్చులు, పంట అమ్మకం ధరకు మధ్య తేడా చాలా ఎక్కువగా ఉంది. ఆహార పంటలు (వరి, గోధుమ, పప్పుదినుసులు) కాకుండా వాణిజ్య పంటలైన పత్తి, పొగాకు, కాఫీ, నూనె గింజలు, చెరుకు సాగు చేయటానికి రైతులు ఆసక్తి చూపుతున్నారు. మార్కెట్ శక్తులు వ్యవసాయరంగాన్ని శాసించటం మొదలైంది. రైతుల అప్పులు పెరగటానికి ఇది కూడా ఒక కారణం.

గతంలో తీసుకున్నవి తీర్చలేకపోతున్నాం : రమేష్ పటేల్, దక్షిణ గుజరాత్‌కు చెందిన రైతు

ఎరవుల ధరలు పెరిగాయి. విత్తనాల ధరలు రెండింతలు అయ్యాయి. వ్యవసాయ యంత్రాలు, ట్రాక్టర్లకు వినియోగించే డీజిల్ ధర విపరీతంగా పెరిగింది. ఇన్‌పుట్ ఖర్చులు భారీగా పెరగటంతో రైతుల ఆదాయం తగ్గింది. గతంలో తీసుకున్న అప్పులు తీర్చడానికే రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.

వీధి కుక్కల దాడిలో 50 గొర్రెలు మృత్యువాత

(మొదటిపేజీ తరువాయి)

ప్రకారం.. చందాపూర్‌కు చెందిన పాపమొల్ల ఎల్లయ్య సోమవారం రాత్రి తన గొర్రెల మందను పాకలోకి కొట్టి నిద్రకు ఉపక్రమించాడు. ఈ మందపై రాత్రి సమయంలో వీధి కుక్కలు ఒక్కసారిగా దాడి చేయడంతో 50 గొర్రెలు మృత్యువాతపడ్డాయి.

కాగా సుమారు రూ.5 లక్షల వరకు నష్టం జరిగిందని బాధితుడు వాపోతున్నాడు. ఒక్కరాత్రిలో జీవనోపాధి లేకుండా పోయిందని కన్నీటి పర్యంతమవుతున్నాడు. ప్రభుత్వమే తనను ఆదుకోవాలని కోరుతున్నాడు. కాగా గ్రామంలో కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ.. పశువులు, గొర్రెలు, మనుషులపై కూడా దాడులు చేస్తున్నాయని, వాటిని అరికట్టే విధంగా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

డ్వాక్రా మహిళల ఉత్పత్తులకు కామన్ బ్రాండింగ్

- ఆన్‌లైన్ మార్కెటింగ్ సంస్థలతో మరిన్ని ఒప్పందాలు :మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ పేరు ప్రతిష్టలు ఉట్టిపడేలా, మహిళా ఉత్పత్తులు సులువుగా అంతర్జాతీయ మార్కెట్‌లో అమ్ముడు పోయేలా కామన్ బ్రాండింగ్ చేయాలనీ, అందుకు తగ్గట్టు పలు పేర్లను పరిశీలించాలని సెర్ప్ అధికారులను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశించారు. ఆకర్షణీయమైన ప్యాకింగ్, లేబిలింగ్ కోసం ప్రయత్నాలు చేయాలని సూచించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి కార్యదర్శి, సెర్ప్ సీఈఓ సందీప్ కుమార్ సుల్తానియా, పంచాయతీరాజ్ కమిషనర్ హనుమంతరావు, సెర్ప్ అధికారి రజిత, ఇతర అధికారులతో మంగళవారం హైదరాబాద్‌లోని తన క్యాంపు కార్యాలయంలో డ్వాక్రా ఉత్పత్తులపై మంత్రి సమీక్ష నిర్వహించారు.

12 మంది ప్రతిపక్ష ఎంపీలపై గురి..!

(మొదటిపేజీ తరువాయి)

ఆమ్ ఆద్మీ పార్టీకి చెందినవారు. పార్లమెంటరీ ప్రివిలేజ్ కమిటీకి సిఫారసు చేసిన వారిలో కాంగ్రెస్ ఎంపీలు శక్తి సిన్హా గోయల్, నార్ బాయ్, సయ్యద్ నాసిర్ హుస్సేన్, కుమార్ కేత్కర్, ప్రతాప్ గర్హి ఎల్. హనుమంతయ్య, ఫూలో దేవి నేతమ్, మాథర్ హిషామ్ , రంజిత్ రంజన్ లు కాగా, ఆప్ ఎంపీలు సంజయ్ సింగ్ , సుశీల్ కుమార్ గుప్తా, సందీప్ కుమార్ పాఠక్ లు ఉన్నారు.

అమ్మ దొంగా..!

(మొదటిపేజీ తరువాయి)

పెయిడ్ ఎడిటర్లు, సాక్‌పప్పెట్స్‌ను బ్లాక్ చేసినట్టు వికీపీడియా తెలిపింది. ఇలా ఎడిట్ చేసిన వారిలో అదానీ గ్రూప్ కంపెనీ ఉద్యోగులూ ఉన్నారని పేర్కొంది. అదానీ గ్రూప్ ఐపీ అడ్రస్‌లు గుర్తించినట్టు తెలిపింది.

"అదానీ గ్రూప్‌నకు చెందిన ఓ పెయిడ్ ఎడిటర్ ఆ కంపెనీకి సంబంధించి ఆర్టికల్‌నే పూర్తిగా మార్చివేశారు. ఇదంతా అదానీ గ్రూప్ ఐపీ అడ్రస్ నుంచే జరిగింది. పరస్పర విరుద్ధ ప్రయోజనాలకు సంబంధించిన వార్నింగ్‌లను కూడా తొలగించారు. వికీపీడియా క్వాలిటీ కంట్రోల్ సిస్టమ్స్‌కు సైతం దొరక్కకుండా కొన్ని ఆర్టికల్స్‌ను రూపొందించారు" అని వికీపీడియా పేర్కొంది. ఇలాంటి ఆర్టికల్స్‌ను రివ్యూ చేసేందుకు ఉన్న రివ్యూయర్ అయిన హాచెన్స్ తన స్థానాన్ని దుర్వినియోగం చేశారనీ, అతడిపై నిషేధం విధించామని వికీపీడియా పేర్కొంది. అదానీకి సంబంధించి తొమ్మిది ఆర్టికల్స్‌లో ఏడింటిని ఆయన ఆమోదించారనీ, అవినీతికి పాల్పడి ఈ పని చేసి ఉండొచ్చని పేర్కొంది. వికీపీడియాలో వచ్చిన ఈ కథనాన్ని హిండెన్‌బర్గ్ రీసెర్చ్ వ్యవస్థాపకుడు నాథే ఆండర్సన్ ట్వీట్ చేశారు. వికీపీడియాను సైతం ఏమార్చారంటూ ఆయన పేర్కొన్నారు. వికీపీడియాలో గతంలోనూ పలువురు బిలీయనీర్లు ఇలా పెయిడ్ ఎడిటింగ్‌లకు పాల్పడ్డ ఉదంతాలు ఉన్నాయని ఈ సందర్భంగా వికీ తెలిపింది. ఈ ఆరోపణలపై ఇప్పటివరకూ అదానీ గ్రూప్ స్పందించలేదు.

రోడ్లపై మద్యం సేవించిన ఆకతాయిల రిమాండ్



నవతెలంగాణ-బోడుప్పల్
రోడ్లపై మద్యం సేవించి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన సంఘటన మేడిపల్లి పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. మేడిపల్లి సీఐ గోవర్ధనగిరి తెలిపిన వివరాల ప్రకారం బోడుప్పల్‌లో సోమారం నాడు రాత్రి నలుగురు వ్యక్తులు శివ వైన్స్ వద్ద రోడ్డుపై మద్యం సేవించి రాకపోకలకు ఇబ్బందులు కలిగించిన అబ్దుల్ మాజీద్ ఖాన్ (26), గువ్వల ప్రణీత్ కుమార్(24), మజ్జిగ సాయి చందర్ (25), ఎలుక సాయిరాం (24)లను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

మానసిక వికలాంగుల అనాథ ఆశ్రమంలో పండ్లు పంపిణీ



నవతెలంగాణ-తుర్కయాంజల్
సద్గురు శ్రీశ్రీశ్రీ సంత సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని సేవాలాల్ మహారాజ్ యూత్ ఆధ్వర్యంలో వనస్థలిపురంలోని శాంతినికేతన్ మానసిక వికలాంగుల ఆశ్రమంలో మంగళవారం పండ్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ ప్రెసిడెంట్ నరేష్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఆశ్రమంలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నరేష్, వెంకన్న, శ్రీనివాస్, రాజేష్, శ్రీనివాస్, జైపాల్, దంజలాల్, రమేష్, దేవరాజ్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

పార్క్ స్థలాన్ని కాపాడాలని దివ్యాంగుల ధర్నా

నవతెలంగాణ-బోడుప్పల్
కాలనీ ప్రజల అవసరాల కోసం వినియోగించాల్సిన పార్క్ స్థలాన్ని కబ్జాదారుల నుండి కాపాడాలని కోరుతూ కాలనీకి చెందిన దివ్యాంగులు ధర్నాకు దిగిన సంఘటన మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి మేడిపల్లి 15వ డివిజన్ క్రాంతి కాలనీలో సుమారు యాభై గజాల పార్క్ స్థలాన్ని కొంత మంది కబ్జాదారులు ఆక్రమించుకుని నిర్మాణం చేపట్టారు. దీంతో కాలనీవాసులు అధికారులకు ఫిర్యాదు చేయగా గతంలో కూల్చివేశారు. మరలా మంగళవారంనాడు తిరిగి నిర్మాణం చేపట్టారు. దీంతో కాలనీలో నివాసం ఉంటున్న దివ్యాంగులు సదరు స్థలం వద్ద ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ ప్రజా అవసరాల కోసం ఉపయోగపడే పార్క్ స్థలాన్ని కాపాడాల్సిన అధికారులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా కనీసం స్పందించక పోవడం వెనుక ఏమైనా రాజకీయ వత్తిడిలు ఉన్నాయా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడిచేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగులు వెంకటరమణ, బుచ్చయ్య, యాదగిరి, శ్రీహరి, పిచ్చిరెడ్డిలు ధర్నాలో పాల్గొనగా దివ్యాంగులకు మద్దతుగా వివిధ ప్రజా సంఘాల నాయకులు శేషగిరిరావు, సంతోష్, పంగ ప్రణయ్, మనోజ్, పంగా రాజు, బాగ్యమ్మ, మంగమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.



మంత్రి ఇంద్రకరణ్ రెడ్డితో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి భేటీ

నవతెలంగాణ-నాగోల్
రాష్ట్ర అటవీ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డితో ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మంగళవారం అరణ్య భవనంలో భేటీ అయ్యారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని నాగోల్ డివిజన్లో గల ఇందూ అరణ్య ఫారెస్ట్‌లో ఉన్న కొంత స్థలాన్ని గోల్డెన్ లీవ్స్ విల్లాకు కేటాయించాలని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మంత్రి ఇంద్రకరణ్ రెడ్డిని కోరారు. స్థలాన్ని కేటాయిస్తే ఆ స్థలంలో వాకింగ్ ట్రాక్, యోగ, ఓపెన్ జిమ్లను ఏర్పాటు చేయనున్నట్లు సుధీర్‌రెడ్డి వివరించారు. గోల్డెన్ లీవ్స్ విల్లాలో వందల సంఖ్యల కుటుంబాలు నివసిస్తున్నారని, దీంతో ఈ ప్రాంతంలో వాకింగ్ ట్రాక్, యోగ, ఓపెన్ జిమ్ ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ భూమి లేకపోవడంతో ప్రజలు ఒకింత అసహనానికి గురవుతున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పక్కనే ఉన్న ఇందు అరణ్య ఫారెస్ట్‌లో కొంత స్థలాన్ని కేటాయించాలని ఎమ్మెల్యే మంత్రిని కోరారు. ఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు స్పందించిన మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ ఈ విషయాన్ని అటవీ శాఖ అధికారులతో చర్చించి అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. త్వరలోనే తానే స్వయంగా ఆ ప్రాంతాన్ని సందర్శించడం జరుగుతుందని తెలిపారు. మంత్రి స్పందన పట్ల ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మంత్రిని కలిసిన వారిలో నాగోల్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తూర్పాటి చిరంజీవి, గోల్డెన్ లీవ్స్ విల్లా సభ్యులతో పాటు పలువురు ఉన్నారు.



అన్నదానం చేయడం చాలా సంతోషంగా ఉంది

డాక్టర్ ముజీబ్

నవతెలంగాణ-సిటీబ్యూరో
మెహదీ నవాబ్ జంగ్ క్యాన్సర్ ఆస్పత్రి ఆవరణలో సుమారు 600 మంది రోగుల సహాయకులకు టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ ఎస్.ఎం. హుస్సేని (ముజీబ్) ఆధ్వర్యంలో మంగళవారం పౌష్టిక అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

వివిధ ప్రాంతాల నుంచి ఆస్పత్రికి వచ్చి ఆకలితో బాధపడుతున్న వారికి ఒక పూట భోజనం పెట్టడం తనకు చాలా సంతోషకరమైన సందర్భమని ముజీబ్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యులు కె.ఆర్.రాజ్ కుమార్, కుర్రాడి శ్రీనివాస్, ఖాలీద్ అహ్మద్, వైదిక్ శస్త్ర, శ్రీధర్, ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రి అధ్యక్షురాలు అరుణ్ జ్యోతి, కార్యదర్శి చంద్రశేఖర్, సభ్యులు నాగరాజ్, నిజాముద్దీన్, నాల్గవ తరగతి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ ముజీబ్, ఏపీఆర్వో మహమ్మద్ వహీద్, కృష్ణ, రామకృష్ణా రెడ్డి పాల్గొన్నారు.



ఎస్ఎన్‌డీపీ ప్రాజెక్టు పనులు ఎక్కడిదాక వచ్చినయ్

- తాగునీటి సమస్యతో డివిజన్ ప్రజలు అల్లాడుతుంటే అధికారులకు పట్టడం లేదు
- హాత్ సే హాత్ జోడో యాత్రలో టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్





నవతెలంగాణ-బోడుప్పల్
ముంపు ప్రాంతాల ప్రజల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు గాను 110 కోట్ల రూపాయల వ్యయంతో భారీ ఎత్తున ఎస్ఎన్డీపీ ప్రాజెక్టు ద్వారా మూసీ కాల్వకు అనుసంధానం చేస్తామని గొప్పలు చెప్పుకున్న ప్రాజెక్టు పనులు కూడా ఎందాకా వచ్చాయో మంత్రి మల్లారెడ్డి సమాధానం చెప్పాలని టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ డిమాండ్ చేశారు. హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా మంగళవారం నాడు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 6,18 డివిజన్లలో ఇంటింటికీ కాంగ్రెస్ యాత్రను నిర్వహించారు. అనంతరం వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజల సమస్యలపై మంత్రి మల్లారెడ్డి ఏనాడూ అసెంబ్లీలో లేవనెత్తిన పాపాన పోలేదని అన్నారు. గతేడాది ఫిబ్రవరి నెలలో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా అట్టహాసంగా ప్రారంభించిన ఎస్ఎన్డీపీ ప్రాజెక్టు ఎంతవరకు వచ్చిందో ప్రజలకు తెలపాలని డిమాండ్ చేశారు. వర్షాకాలం వచ్చిందంటే బోడుప్పల్‌లోని ముంపు ప్రాంతాల ప్రజలు భయం గుప్పిట్లో జీవనం సాగిస్తున్నారని, సాక్షాత్తు కేటీఆర్ ప్రారంభించిన ప్రాజెక్టు ఏడాదైనా ముందుకు సాగలేదని విమర్శించారు.

స్వరాష్ట్ర అభివృద్ధి - నిరుద్యోగుల ఆకాంక్ష నెరవేరడం కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యం

కార్పొరేటర్ అజయ్ యాదవ్

గత తొమ్మిదేళ్ల పాలనలో రాష్ట్రంలోని ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తోటకూర అజయ్ యాదవ్ అన్నారు. టీపీసీసీ ఆదేశాల మేరకు చేపట్టిన హాత్ సే హాత్ అనంతరం కార్పొరేటర్ తోటకూర అజయ్ యాదవ్ మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో అప్పులే మిగిలాయని, అభివృద్ధి ఏమాత్రం లేదన్నారు. అమరవీరుల త్యాగాలు - స్వరాష్ట్ర అభివృద్ధి - నిరుద్యోగుల ఆకాంక్ష నెరవేరడం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్‌గౌడ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి కొత్త ప్రభాకర్ గౌడ్, తెలంగాణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొన్నం తరుణ్‌గౌడ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ బొమ్మక్ కల్యాణ్, మధుసూదన్ రెడ్డి, రాపోలు శంకరయ్య, సింగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, వెంకటేష్ గుప్త, పోగుల దిలీప్‌రెడ్డి, హరినాథ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తోటకూర రాజు యాదవ్, సింగిరెడ్డి రాజు రెడ్డి, మేకల యాదగిరి, కాంగ్రెస్ రాపోలు రామస్వామి, మైసగళ్ల రాజు, చీరాల జంగయ్య, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కందుకూరి నవీన్, అశోక్ నగర్ కాలనీ అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, విశ్వం గుప్త, ఎ.రాములు, బీరప్ప, రామగళ్ల చంటి తదితరులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

అధికార సమన్వయ లోపం ప్రజల పాలిట శాపం

పాలకులు పట్టించుకోరు అధికారులు స్పందించరు

నవతెలంగాణ-ఉప్పల్
ఉప్పల్ సర్కిల్ పరిధిలో అధికారుల సమన్వయ లోపం ప్రజల పాలిట శాపంగా మారింది. ప్రజా సమస్యలు విన్నవించిన తమ పరిధికాదంటూ ఇంజనీరింగ్ అధికారులు తమకు సంబంధం లేదంటూ వాటర్ బోర్డ్ అధికారుల సమన్వయ లోపం ప్రజలకు ఇబ్బందులకు గురిచేస్తున్నారు అని కాలనీవాసులు వాపోతున్నారు చిల్కానగర్ డివిజన్ పరిధిలోని బీరప్పగడ్డ ప్రాంతంలో గత పది రోజులుగా వాటర్ పైప్లైన్ పగిలి నీరు వృధాగా పోతున్నా, మంచినీటి పైప్ లైన్‌లో డ్రైనేజీ నీరు కలుషితమవుతున్న కాలనీవాసులు ప్రజలు తమ గోడు వెళ్లబోసుకున్నారు. కానీ ఇక్కడ అధికారులు మాత్రం తమ పరిధి కాదంటూ ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ సమస్యను మాత్రం పరిష్కరించకుండా సమస్యను మరింత జఠలం చేస్తున్నారని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నా అధికారుల మాత్రం స్పందన లేకపోవడం విడ్డూరంగా ఉందని వాపోతున్నారు.



సమస్యలు పరిష్కరించని అధికారులు ఎందుకు : పెద్ద స్వామి
ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని, ప్రభుత్వం చెబుతుంటే ఉప్పల్ సర్కిల్ పరిధిలోని అధికారులు మాత్రం, ప్రజలు సమస్యలు పరిష్కరించాలని, కాళ్ళు అరిగేలా తిరిగినా, ఎన్నిసార్లు విన్నవించినా అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదు.

నిరుపేదలకు ఆపన్న హస్తం సీఎం సహాయనిధి పథకం

మంత్రి సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట్
రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం అమలు చేస్తున్న సీఎం సహాయ నిధి పథకం హాపన్న హస్తంగా మారిందని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మంగళవారం మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని జల్‌పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీకి చెందిన బి.ప్రవీణ్ కుమార్ తండ్రి సైదులు తీవ్ర అనారోగ్యంతో నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. మెరుగైన చికిత్స కొరకు ఆర్థిక స్థోమత లేక కౌన్సిలర్ కే.లక్ష్మీనారాయణని సంప్రదించగా, ఆయన మంత్రి సబితా ఇంద్రారెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన మంత్రి ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నుండి ముందస్తు చికిత్స నిమిత్తం ఎల్ఓసి రూ.2లక్షల 50వేల రూపాయలు మంజూరు చేయించి మంత్రి ఆ చెక్కును బాధితుడు తల్లికి అందచేశారు. అనంతరం చెక్కును స్వీకరించిన బాధితుని కుటుంబ సభ్యులు స్థానిక కౌన్సిలర్ కే.లక్ష్మీనారాయణతో కలిసి మంత్రికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 19వ వార్డు కౌన్సిలర్ పల్లపు శంకర్, జల్‌పల్లి మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నం రాజేష్, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

ప్రారంభించిన మరుసటి రోజే పనులు నిలిచిపోవడం ఏంటి?

కార్పొరేటర్ కళ్లెం నవజీవన్



నవతెలంగాణ-హయత్‌నగర్
హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి గత నెల 28వ తేదీన డివిజన్‌లో పలు భూగర్భ డ్రైనేజీ ప్రనులను ప్రారంభించారు. ప్రారంభించిన మరుసటి రోజు నుండి ఇప్పటివరకు కూడా పనులు జరగకపోవడంతో అధికారుల నిర్లక్ష్యమా, మరి అధికార పార్టీ నేతలు ఎవరైనా అధికార బలంతో అభివృద్ధి పనులకు అడ్డుపడుతున్నారా అని జలమండలి అధికారి జనరల్ మేనేజర్ వినోద్‌ని ఆయన కార్యాలయంలో మంగళవారం కలిసి విన్నవించారు. తాను చేస్తున్న అభివృద్ధి పనులకు ఓర్వలేక, ప్రతినిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా అవసరాలకు అనుగుణంగా పనిచేస్తున్న తనపై టీఆర్ఎస్ నేతలు తప్పుడు ఆరోపణలు వచ్చే విధంగా ఇలా అభివృద్ధి పనులకు అడ్డంపడుతూ డివిజన్ ప్రజలను మభ్యపెట్టే యత్నం చేస్తున్నారని ఆరోపించారు. కావున మరో రెండు రోజుల్లో ఇన్ఫర్మేషన్, పలు కాలనీలలో ప్రారంభించిన పనులను మొదలు పెట్టాలని, లేనిచో జలమండలి కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు.

వీధి కుక్కల దాడిలో బాలుడు మృతిచెందడం బాధాకరం

- వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి మేయర్ ఆరాటం
- కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి అంజన్



నవతెలంగాణ- సరూర్‌నగర్
వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి మేయర్ గద్వాల విజయలక్ష్మి ఆరాటపడుతుంది అని సరూర్‌నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి అంజన్ అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆకుల శ్రీవాణి మాట్లాడుతూ అంబర్‌పేట్‌లో వీధి కుక్కల దాడిలో బాలుడు చనిపోయిన సంఘటనపై మేయర్ విజయలక్ష్మి, మంత్రి కేటీఆర్ రాసిన స్క్రిప్ట్ చదివినట్లుందన్నారు. మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్, జీహెచ్ఎంసి వైఫల్యంతో ఇలాంటి సంఘటనలు జరిగి ప్రజలు మరణిస్తే కేవలం వచ్చి సారీ అని తమాషా చేయటం వారి చేతగానితనానికి నిదర్శనం అని అన్నారు. ప్రజాప్రతినిధులైన మేము విన్నపాలు చేస్తేనే పట్టించుకోని మేయర్ ఈరోజు 4సంవత్సరాల బాబు మరణించిన తర్వాత మీడియా సమావేశంలో అందరి అభిప్రాయాలు తీసుకోవడానికి రెడీ అని చాలా విచిత్రంగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. మీ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి మొసలి కన్నీరు కారుస్తున్నారు అని, ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడే మీకు సమస్యలు గుర్తుకువస్తాయి అని అన్నారు. తూతూ మంత్రంగా ప్రెస్‌మీట్‌లు పెట్టి అధికారులను ఆదేశిస్తున్నాము, పునరావృతం కానివ్వం అని జూటా మాటలు మాట్లాడుతారు అని ధ్వజమెత్తారు.

త్రిబుల్ రైడింగ్... రాంగ్‌రూట్ వద్దు

- టాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించిన ఏసీపీ



నవతెలంగాణ-సిటీబ్యూరో
కొందరు వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడంతో అధిక సంఖ్యలో రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలని బేగంపేట్‌లోని ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏసీపీ జీ.శంకర్ రాజు అన్నారు. మంగళవారం పికెట్‌లోని కేంద్రీయ విద్యాలయంలో రోడ్డుభద్రతా, ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కార్యాక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడారు. ప్రతీ ఒక్క వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, రాంగ్ రూట్‌లో వెళ్లొద్దని, త్రిబుల్ రైడింగ్ చేయవద్దన్నారు. రెడ్ సిగ్నల్ దాటొద్దన్నారు. స్టాప్‌లైన్‌కు ముందే వాహనాలు నిలుపాలని చెప్పారు. సెల్‌ఫోన్ డ్రైవింగ్ ఎంతో ప్రమాదకరమని సూచించారు. అంతేకాకుండా ప్రస్తుతం జరుగుతున్న నేరాలపై అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బేగంపేట్ టీటీఐ ఇన్‌స్పెక్టర్ జీ.నాగరాజు, ఎస్ఐ సీహెచ్ జ్యోతి, హెడ్‌కానిస్టేబుల్ పద్మావతి, ప్రిన్సిపాల్ రూపేందర్ సింగ్, హేమచందర్, పీటీ పవన్‌కుమార్‌తోపాటు దాదాపు 300 మంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో వార్డ్ ఆఫీసర్ మృతి



నవతెలంగాణ-బోడుప్పల్
గుండె పోటుతో వార్డ్ ఆఫీసర్ మృతి చెందిన సంఘటన పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 21 డివిజన్ వార్డ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న సూరారం రతన్ కుమార్(32) మంగళవారం గుండెపోటుతో మరణించారు. సోమవారం నాడు కొద్దిగా అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చెకప్ చేయించుకొగా గుండెకు సంబంధించిన ఈసీజీ చేయించడంతో కొద్దిగా సమస్య ఉందని వెంటనే టూడీకో చేయించాలని వైద్యులు సూచించగా వెంటనే పరీక్షలు చేయించారు. మంగళవారం నాడు మరోసారి పరీక్షలకు రావాలని సూచించారు. దీంతో మంగళవారం నాడు ఉదయం పూట విధులకు హజరైన రతన్ కుమార్ 11 గంటలకు ఇంటికి వెళ్ళి ఛాతీలో నొప్పి వస్తుందని కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చాడు. వెంటనే పీర్జాదిగూడలోని ప్రయివేటు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

కార్పొరేషన్ నుండి ఆర్థిక సహాయం

కార్పొరేషన్‌లో వార్డ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న రతన్‌కుమార్ హఠాన్మరణం చాలా బాధాకరమైన విషయమని కమిషనర్ డాక్టర్ ఆర్.రామకృష్ణారావు అన్నారు. రతన్ కుమార్ మరణ వార్త తెలిసిన వెంటనే ఆస్పత్రికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణ సహాయం కింద రూ.20వేలు కుటంబ సభ్యులకు అందించారు. పరామర్శించిన వారిలో మేనేజర్ జ్యోతి, డీఈఈ శ్రీనివాస్, ఉద్యోగులు ఉన్నారు.

సమస్యల పరిష్కారం కోసమే ఐక్య పోరాటాలు

ఎమ్మెల్యే రఘునందన్ రావు



నవతెలంగాణ-బడంగ్‌పేట్
సమాజంలో ప్రతి ఒక్కరు తమ సమస్యల పరిష్కారం కోసం ఐక్య పోరాటాలు తప్పవని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డిలు అన్నారు. మంగళవారం మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని జీఎంఆర్ గార్డెన్స్‌లో ప్రైవేట్ ఎలక్ట్రికల్ అండ్ టెక్నీషియన్ యూనియన్ వారి 3వ వార్షికోత్సవ మహాసభ కార్యక్రమంలో దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి,మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కారం చేయటంలో పూర్తిగా విఫలమైనట్లు తెలిపారు. ధనార్జనే ధ్యేయంగా సీఎం కేసీఆర్ నాయకత్వంలో పాలన సాగుతుందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని మండి పడ్డారు. కార్మికులకు ఈఎస్ఐ, పి.ఎఫ్ సౌకర్యం కల్పించాలని, మృతి చెందిన కార్మికులకు రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు భూమిలేని పేద ప్రజలకు భూములను పంపిణీ చేయటం జరిగిందని, ప్రస్తుతం అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజల భూములను లాక్కొని వ్యాపారం చేస్తుందని ఆరోపించారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో అసమతి పెరిగిందని, రానున్న ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించటం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు ఎలెక్ట్రికల్, టెక్నీషియన్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి,నాయకులు నిరంజన్, బెనర్జీ, ఉదయ్ కుమార్, పాషా, బాల్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతలో లోపాలు రావొద్దు

బీటీ రోడ్డు పనులను పరిశీలించిన మేయర్ సామల బుచ్చిరెడ్డి



నవతెలంగాణ-బోడుప్పల్
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులలో ఎలాంటి నాణ్యత లోపాలు లేకుండా పూర్తి చెయ్యాలని కార్పొరేషన్ మేయర్ సామల బుచ్చిరెడ్డి అన్నారు. కార్పొరేషన్ పరిధిలోని 15,16 డివిజన్లలో రూ.75 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులను మేయర్ సామల బుచ్చిరెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన పనులలో ఎక్కడ కూడా నాణ్యత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని అన్నారు. అదేవిధంగా బీటీ రోడ్డు నిర్మాణం ఉన్నందున నల్లా కనెక్షన్లు లేని ఇండ్లకు డమ్మీ కనెక్షన్లు ఇచ్చేలా అధికారులు సిద్ధం చేయాలని అన్నారు. ఇలా చేయడం ద్వారా భవిష్యత్తులో రోడ్డును పదే పదే తవ్వే అవసరం ఉండదని అన్నారు. అదే విధంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లేని కాలనీలను గుర్తించి వెంటనే ఎస్టీమెట్ సిద్ధం చెయ్యాలని సూచించారు.

అనంతరం రూ.7కోట్ల నిధులతో చేపడుతున్న సమీకృత మార్కెట్ పనులను డీఈఈ శారదతో కలిసి పరిశీలించారు. పనుల నాణ్యతలో ఏ మాత్రం తేడా లేకుండా చూడాలని ఎన్నో సంవత్సరాలు ఉపయోగపడే మార్కెట్ పటిష్టంగా ఉండేలా పనులు జరగాలని సూచించారు. తదుపరి పక్కనే ఉన్న డంపింగ్ యార్డు యందు చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు తరలించాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్ జాన్‌పాల్ రెడ్డిని ఆదేశించారు. చెత్త తరలింపులో ఎటువంటి సమస్యలు రానీయకుండా జీహెచ్ఎంసీ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమలో వాటర్ బోర్డు డీజీఎం నిర్మల, మేనేజర్ మమత ,మున్సిపల్ సిబ్బంది సతీష్, రాజేష్ పాల్గొన్నారు.

జూలూరు గౌరీ శంకర్‌కు గ్రంథం అందజేత



నవతెలంగాణ-సిటీబ్యూరో

336 మంది తెలంగాణ మహనీయుల జీవిత చరిత్రలను ఒక దగ్గర చేర్చి తెలంగాణ దారి దీపాలు పేరుతో బృహత్ గ్రంథాన్ని వెలువరించిన సంపాదకుడు ఘంటా జలంధర్ రెడ్డి మంగళవారం తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యాలయంలో చైర్మెన్ జూలూరు గౌరీ శంకర్‌కు అందజేశారు ఆనాటి తరం యోధుల జీవిత విశేషాలను బృహత్ గ్రంథంగా ముద్రించిన జలంధర్ రెడ్డిని జూలూరు గౌరీ శంకర్ అభినందించారు

నూతన ఇన్‌స్పెక్టర్‌ను కలిసిన నాచారం సీఐటీయూ నాయకులు



నవతెలంగాణ-నాచారం

నాచారం పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా నందీశ్వర్ రెడ్డి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయనను సీఐటీయూ నాయకులు సంఘం నాచారం కార్యదర్శి పీ గణేష్ ఆధ్వర్యంలో పుష్ప గుచ్ఛం అందజేసి, శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్మి కులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం సీఐటీయూ ఆధ్వర్యంలో ఉద్యమాలు, పోరాటాలు నిర్వహిస్తూ శ్రామికుల హక్కుల కోసం కృషి చేస్తుందని వెల్లడించారు. నాచారం, మల్లాపూర్ పారిశ్రామిక వాడలో సీఐటీయూ ఆధ్వర్యంలో తలపెట్టే కార్మికుల ఉద్యమాలు, పోరాటాలకు పోలీసులుగా మీ సహకారం అందించాలని కోరారు. సీఐటీయూ నాచారం ఇండస్ట్రియల్ ఏరి యా అధ్యక్షులు వై శేఖర్ రెడ్డి, నాయకులు మహంకాళి శ్రీనివాస్, మహమ్మద్ అబ్దుల్లా, వెంకటనారాయణ రెడ్డి, కష్ణ, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయండి

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్
- సనత్‌నగర్ రోడ్డు పనుల పరిశీలన



నవతెలంగాణ-సనత్‌నగర్/ బేగంపేట్

సనత్ నగర్ మెయిన్ రోడ్ విస్తరణ, డివైడర్ నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సనత్‌నగర్ మెయిన్ రోడ్డులో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎంతో రద్దీగా ఉండే ఈ రహదారి విస్తరణతో వాహనదారులు, ప్రజలు పడుతున్న ఇబ్బందులు తొలగిపోతాయని చెప్పారు. సబ్ స్టేషన్ వద్ద కూడా రోడ్డు ఎంతో ఇరుకుగా ఉండేదని, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి సబ్ స్టేషన్ స్థలం సేకరించడంతో రోడ్డు విశాలంగా మారిన విషయాన్ని గుర్తు చేశారు. రోడ్డు విస్తరణలో అడ్డంకిగా ఉన్న అక్రమ నిర్మాణాలు, విద్యుత్ స్తంభాలను తొలగించే పనులు కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రోడ్డు, డివైడర్‌ల నిర్మాణం పూర్తయితే ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా ప్రయాణించే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం దాసారం బస్తీలో మంత్రి పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బస్తీలో బస్తీ దవాఖాన ఏర్పాటు చేయాలని కొందరు కోరగా మరికొందరు అభ్యంతరం వ్యక్తం చేశారు. అందుకు స్పందించిన మంత్రి మాట్లాడుతూ పేద ప్రజలు అధికంగా నివసించే ప్రాంతాల్లో బస్తీ దవాఖానలను ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. వైద్యం కోసం ప్రయివేట్ హాస్పిటల్‌కు వెళితే డాక్టర్ ఫీజు రూ. 500 వరకు, పరీక్షల కోసం రూ. 3 వేల నుండి రూ. 5 వేల వరకు ఖర్చవుతాయని మంత్రి చెప్పారు. ఈ బస్తీ దవాఖాన లో ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తారని చెప్పారు. 64 రకాల వైద్య పరీక్షలు బస్తీ దవాఖానలో చేసే విధంగా ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందన్నారు. పేద ప్రజలకు మేలు చేసేందుకే బస్తీ దవాఖానలను ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. బస్తీ వాసుల ఏకాభిప్రాయం తెలిపిన తర్వాతే బస్తీ దవాఖాన ఏర్పాటు పై నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని అన్నారు. నియోజకవర్గ ప్రజల అభివద్ధి కోసం తాను నిరంతరం పనిచేస్తున్నామని చెప్పారు. తాను వచ్చిన తర్వాత ఎన్ని అభివద్ధి పనులు జరిగాయో, ఎన్ని సమస్యలు పరిష్కారం అయ్యాయో అందరికీ తెలిసిందేనని అరాంరకె, ఈ నెల 26వ తేదీన బస్తీ వాసులతో సమావేశం నిర్వహిస్తామని, బస్తీవాసులు ఏకాభిప్రాయం కు రావాలని అన్నారు. మంత్రి వెంట కార్పొరేటర్ కొలన్ లక్ష్మీ బాల్ రెడ్డి, జోనల్ కమిషనర్ రవి కిరణ్, డీసీ మోహన్ రెడ్డి, ఈఈ ఇందిరా తదితరులు ఉన్నారు.

భగత్ సింగ్ గొప్ప మానవతావాది



నవతెలంగాణ-కాప్రా

భగత్ సింగ్ ఒక విప్లవకారుడే కాక గొప్ప మానవతావాది, హేతువాది, దేవుని అస్తిత్వాన్ని నమ్మని గొప్ప మేధావి అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోమటి రవి అన్నారు. సీపీఐ(ఎం) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కమలానగర్ ఆఫీసులో భగత్ సింగ్ ఆశయాలపై రెడ్ బుక్ డే ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీ సీనియర్ నాయకులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించి ప్రారంభించారు. కోమటి రవి మాట్లాడుతూ.. భగత్ సింగ్ వీలునామాపై సవివరంగా, చిన్ననాటి తను చదివిన ఆ పుస్తకము వివరాలను, దానితో ప్రేరేపించినటువంటి విధానాలను వివరించారు. భగత్ సింగ్ ఒక విప్లవకారుడే కాక గొప్ప మానవతావాది, హేతువాది, దేవుని అస్తిత్వాన్ని నమ్మని గొప్ప మేధావి అని అన్నారు. భారతదేశ విముక్తి కోసం జీవితాన్నే పణంగా పెట్టి భారత ప్రజలను ఉత్తేజపరిచారు అన్నారు. నేటికీ భారత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉన్నారని చెప్పారు. శ్రీమన్నారాయణ మాట్లాడుతూ భగత్ సింగ్ అనుచరుడు శివవర్మ రాసిన భారత విప్లవ కెరటం భగత్ సింగ్ అనే పుస్తకంలో భారతదేశంలో విప్లవం పట్ల భగత్ సింగ్ అవగాహన అనే అంశంపై సవివరంగా వివరించారు. జి శివరామకృష్ణ మాట్లాడుతూ.. తన జీవి తం.. సిద్ధాంతం కన్నా గొప్పది కాదు అన్న భగత్ సింగ్ ఉత్తరాన్ని ప్రస్తావించారు తన తండ్రి చేసిన అప్పీలను తిరస్కరిస్తూ బ్రిటిష్ పాలకులకు నేనెప్పుడూ వివరణ సంజా యిషలు ఇవ్వనని ఘంటాపథంగా చెప్పిన విషయాన్ని చెప్పారు. భగత్ సింగ్ ఆశయాలను నేడు వక్రీకరించి మతతత్వవాదులు చిత్రీకరిస్తున్నారని వాటికి వ్యతిరేకంగా ప్రజలందరూ గట్టిగా నిలబడాలని అధ్యక్షులు యాదగిరి రావు కోరారు. ఈ సందర్భంగా భగత్ సింగ్‌కు నివాళులర్పిస్తూ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జె చంద్రశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాసులు, వెంకట్రామయ్య, బసవ పున్నయ్య , జి శివరామకృష్ణ , ఆర్ ఎస్ ఆర్ ప్రసాద్ , శోభ , గౌసియా తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి : సీపీఐ(ఎం) మల్కాజిగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో రెడ్ బుక్ డేను పార్టీ కార్యాలయం వద్ద మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి కపాసాగర్ ప్రసంగిస్తూ, ఎరుపు పట్టుదలకు పోరాటానికి, త్యాగానికి గుర్తు అని వివరించారు. మార్క్స్, ఏంగెల్స్ యావత్ ప్రపంచాన్ని పరిశీలించి, అధ్యయనం చేసి, ప్రపంచం అంతటా బూర్జువా పాలనే కొనసాగుత 'న్నదని... దీన్ని బద్దలు కొట్టాల్సిన అవసరం ఉందని 172 సంవత్సరాల క్రితం చెప్పారన్నారు. ఈ దోపిడీ వ్యవస్థ మారాలని, కుల,మత రహిత సమాజం ఉండాలని, ఆర్థిక అసమానతలు తొలగిపోవాలని, ప్రకతి వనరులన్ని ప్రభు త్వం చేతిలో నే కొనసాగాలని, విద్య,వైద్యం ప్రతి పౌరునికీ అందాలని, కీలక మైన రంగాలు, ఆదాయ వనరులు ప్రభుత్వ రంగంలోనే



ఉండాలని, ఈ మహనీయులు కమ్యూ నిస్టు ప్రణాళికను రచించి ,లోకానికి అందించారని తెలిపారు. ఈ దోపిడీ వ్యవస్థ మారాలని అందుకు కార్మిక వర్గ నాయకత్వంలో కార్మిక, కర్షక పోరాటాలు నిర్వహిం చాలని పిలుపు ఇచ్చారు. ప్రజలకు చెందాల్సిన సంపద కొద్ది మంది చేతుల్లోనే ఉండేలా పాలక వర్గాలు పూర్తిగా సహకారం అందిస్తున్నాయని తెలిపారు. అదాని అంబానీ లే దీనికి పెద్ద ఉదాహరణ అన్నారు. సెక్యులర్ భావాలు కలిగిన రాజ్యాంగాన్ని పక్కన పెట్టి మత పరమైన సనాతన ధర్మాలను అశాస్త్రీయమైన మను ధర్మాన్ని అమలు చేసే కుట్రలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఈ సమాజం మారాలంటే కమ్యూనిస్టు పార్టీ, అభ్యుదయ భావాలు కలిగి ఉన్న శక్తులు అధికారంలోకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు బంగారు నర్సింగ్ రావ్, గుంటి లక్ష్మన్, ప్రజా సంఘాల నాయకులు శ్రీనివాస్, సాయి షంతన్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థినిని చితక్కొట్టిన టీచర్

- ఛాతి నొప్పి, కాళ్లు తిమ్మిర్లతో కుప్పకూలిన విద్యార్థిని
- ఫస్ట్ ఏయిడ్ చేసి ఆస్పత్రికి తరలింపు





నవతెలంగాణ-నాచారం

ఫీజు చెల్లించలేదని నాచారం ఇందిరా స్కూల్ ఇంగ్లీష్ టీచర్ ప్రణీత పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని ధరణిని చితక కొట్టిన సంఘటన ఆలస్యంగా వెలుగులోనికి వచ్చింది. బాధితులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నాచారం ఎర్రకుంటకు చెందిన ప్రేమలత కాయ కష్టం చేస్తూ ఒంటరిగా జీవిస్తూ పిల్లల్ని ఉన్నతంగా చదివించాలని లక్ష్యంతో నాచారం ఇందిరా ప్రయివేటు స్కూల్లో చదివి పిస్తుంది. ఫీజు కట్టడం ఆలస్యమైందని పాఠశాలకు హాజరుకాని విద్యార్థి నిపై టీచర్ ప్రణీత క్లాసులోని పిల్లలందరి ముందు చేయి చేసుకొని మెడపై కొట్టడంతో ఒక్కసారిగా ఛాతి నొప్పి, కాళ్లు తిమ్మిర్లు వచ్చి ఆమె కుప్పకూలి పోయింది. దాంతో ఆందోళన చెందిన టీచర్ పాఠశాల పిఈటి శేఖర్ కు సమాచారం ఇవ్వడంతో అప్రమత్తమైన పాఠశాల నిర్వాహకులు ఫస్ట్ ఎయిడ్ చేసి. కొంత సమయం తర్వాత సమీపంలోని నాచారం ఈఎస్ఐ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న విద్యార్థిని అన్న పాఠశాల యాజమాన్యం వద్దకు వెళ్లి విషయం తెలుసుకునే క్రమంలో పాఠశాల యాజమాన్య అన్వర్ పోలీసులకు సమాచారం ఇచ్చి అతన్ని స్టేషన్‌లో కూర్చోబెట్టడంతో తన స్నేహితులకు సమా చారం ఇచ్చారు. దీంతో విషయం బయటకు పొక్కింది. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని జరిగిన విషయం తెలుసుకునే ప్రయత్నం చేయగా. ఈ నెల 17వ తేదీన టీచర్ ప్రణీత విచక్షణ కోల్పోయి క్లాసులో అందరి ముందు హేళన చేస్తూ తన చెంపపై కొట్టడంతో భయాందోళనకు గురై పడిపోయానని బాధితురాలు పేర్కొంది. ఈ విషయాన్ని పాఠశాల నిర్వహకులకు చర్చించేందుకు విద్యార్థిని అన్న, అతని స్నేహితులు వెళ్లినం దుకు వారిపై దురుసుగా వ్యవహరిస్తూ పోలీస్ స్టేషన్‌లో కూర్చోబెట్టడం పట్ల విద్యార్థిని తల్లి ప్రేమలత ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల యాజమాన్యం తల్లిదండ్రులు, విద్యార్థులతో కఠినంగా వ్యవహరిస్తూ గతంలో పలు సంఘటనలు చోటు చేసుకున్న బయటకు రానీయకుండా వ్యవహరించారని విద్యార్థిని తల్లి ప్రేమలత పేర్కొన్నారు. ఈ ఘటనపై విద్యాశాఖ అధికారులు స్పందించి దాడిలో గాయపడిన తన బిడ్డకు తగిన న్యాయం చేయాలని కోరారు. పాఠశాల యాజమాన్యం తన కొడుకును స్నేహితులను పోలీస్ స్టేషన్‌లో పెట్టించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. చేసిన తప్పును కప్పిపుచ్చుకునే ప్రయత్నం పాఠశాల యాజమాన్యం చేస్తుందని ఆరోపించారు. విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి పాఠశాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో న్యాయం కోసం పోరాటం చేస్తామని హెచ్చరించారు.

వేర్వేరు ఘటనల్లో ఇద్దరు అదృశ్యం



నవతెలంగాణ-జవహర్‌నగర్

వేర్వేరు ఘటనల్లో ఇద్దరు అదృశ్యమైన ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం... సిద్ధిపేట జిల్లా, కొమురవెల్లి మండలానికి చెందిన అనుషకు రాజరత్నంతో పెద్దలు కుదిర్చిన వివాహం జరిగింది. వారు జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని బాలాజీ నగర్ సుక్కమ్మకుంటలో నివాసముంటున్నారు. ఈ నెల 14న అనూష(19) ఇంట్లో చెప్పకుండ బయటకు వెళ్లి ఇంతవరకు తిరిగిరాలేదు. దాంతో ఆమె ఆచూకి కోసం చుట్టుప్రక్కల, బంధువుల వద్ద వెతికిన సమాచారం లభించలేదు. ఈ మేరకు కుటుంసభ్యులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మరో ఘటనలో పని కోసమని ఇంటి నుంచి బయటకు వెళ్ళిన వ్యక్తి అదృశ్యమయ్యాడు. సీఐ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం.. జమ్మిగడ్డలోని



కంట్రీ ఎస్టేట్ కాలనీలో మోత్కుపల్లి ఆంజనేయులు, భార్య రాజమ్మ, కుటుంబసభ్యులతో కలిసి నివాసముంటున్నాడు. ఆంజనేయులు కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు. ఈ నెల 9న పనికోసమని ఇంటి నుంచి బయటకు వెళ్లి ఇంత వరకు తిరిగి రాలేదు. గతంలో కూడా ఏడు సార్లు ఇంట్లో చెప్పకుండా వెళ్లి తిరిగి వచ్చేవాడు. కానీ ఇప్పటికీ ఆంజనేయులు బయటకు పోయి తిరిగి రాలేదు. దీంతో అతని ఆచూకి కోసం చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతికినా సమచారం లభించలేదు. కుటుంబసభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కాలడేరా(చంచల్‌గూడ)లో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మందడి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మాతృభాష ప్రాధాన్యతను వివరిస్తూ.. మాతృమూర్తిని, మాతృభాషను, మాతృ దేశాన్ని ఎన్నడూ మరువకూ డదని తెలిపారు. అనం తరం తెలుగు ఉపాధ్యా యురా లును సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు అమ్మాజీ, జయలక్ష్మి, సుజాత, నిర్మల, రేష్మ హృదయమేరి, విద్యార్థులు పాల్గొన్నారు. నవతెలంగాణ-సిటీబ్యూరో

అధికారులతో కలిసి పర్యటించిన కార్పొరేటర్



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్ బీ కాలని డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ కాలనీలో మంచినీటి సరఫరా, డ్రయినేజీకి సంబంధించిన సమస్యలపై వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మంగళవారం పర్యటించారు. కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకొని పరిష్కార మార్గం కోసం చర్చించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తమ దృష్టికి వచ్చిన ప్రతీ సమస్యను పరిష్కరించే విధంగా కషి చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ ఏఈ వేణుగోపాల్, సేవరేజ్ సూపర్వైజర్ మోహన్, లైన్ మెన్ భీమ్, స్థానిక నాయకులు మధు, రాకేష్, శేఖర్, దండెం నరేందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి యోచనలో సాయన్న అభిమానులు..?

నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్నకు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియ నిర్వహించలేదని దళితులు ఆగ్రహంతో ఉన్నట్టు తెలుస్తోంది. కంటోన్మెంట్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలో అధిక శాతం దళితులు ఉండడంతో సాయన్నకు జరిగిన అవమానాన్ని వారు జీర్ణించుకోలేక పోతున్నారు. ఎమ్మెల్యే సాయన్న దశదినకర్మ కార్యక్రమాలు ముగిసిన అనంతరం దళితులంతా ఒక సమావేశం నిర్వహించుకుని బీఆర్ఎస్ పార్టీకి మూకుమ్మడి రాజీనామాలు చేయాలన్న యోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. 5 పర్యాయాలు నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలిచిన సాయన్నకు మంత్రి పదవి ఇవ్వకపోయినా కనీసం చనిపోయిన తర్వాత ప్రభుత్వ లాంఛనంగా అంత్యక్రియలు నిర్వహించలేదని దళితులు ఆగ్రహంతో ఉన్నారు. ఇప్పటికే పలువురు దళితులు ఎమ్మెల్యే సాయన్న అంత్యక్రియల కార్యక్రమంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, మంత్రులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్లక్ష్యం వహించినా ఇన్‌చార్జి మంత్రి శ్రీనివాస్ యాదవ్‌కు తెలియదా అంటూ దళిత నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఎంతోమంది నాయకులు చనిపోతే వారికి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్మెల్యే సాయిన్నకు ఎందుకు లాంఛనప్రాయంగా అంత్యక్రియలు నిర్వహించలేదని పలు పార్టీల నాయకులు కూడా ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా రానున్న ఎన్నికలలో కంటోన్మెంట్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి విజయాన్ని అడ్డుకోవాలన్న వ్యూహంతో కొంతమంది దళిత నాయకులు సంసిద్ధమవుతున్నట్టు సమాచారం. ఏదేమైనా సాయన్నకు తీరని అన్యాయం అవమానం చేశారని దళితులు వాపోతున్నారు.

కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్

నవతెలంగాణ-కాప్రా



చర్లపల్లి డివిజన్ పరిధిలోని శుభోదయ నగర్ ఫేజ్-3, ఓల్డ్ సోనియాగాంధీ నగర్‌లో స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో తాగునీరు లైన్ ప్రెజర్ తక్కువ వస్తుందని స్థానికులు చెప్పారు. వెంటనే కార్పొరేటర్ డీజీఎం సతీష్‌తో మాట్లాడి గతంలో ఎల్ అండ్ టీ లైన్ ను ఏర్పాటు చేయడం జరిగిందని దానికి కనెక్షన్ ఇవ్వాలని తెలిపారు.రెండు రోజుల్లో పనులు పూర్తి చేయాలని చెప్పారు. పోలీస్ పెట్రోలింగ్, విద్యుత్ లైట్లు అన్ని పని చేస్తున్నాయన్నారు. కొందరు పెన్షన్లు రావట్లేదని చెప్పడంతో అప్లై చేసుకుంటే తదుపరి విడతలో వచ్చేలా చేస్తానని తెలిపారు. తమ కాలనీ సమస్యలపై స్పందించిన కార్పొరేటర్‌కు కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగిళ్ల బల్ రెడ్డి, కనక రాజ్ గౌడ్, రాజేశ్వర్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, నర్సింహ, జై కృష్ణ, సంపత్, సాయి బాబా గౌడ్, కృష్ణ చారీ, శ్రీకాంత్, కుమారి, మహిపాల్, నర్సింగ్ రావు, శేఖర్ నాయక్, కొట్టయా,పరుష రామ్, వెంకట్ రెడ్డి, ధనుంజయ్ గౌడ్, భాను, రామ కృష్ణ, జంగయ్య, అనిల్,లక్ష్మి, బయ్యమ, కొట్టాయ తదితరులు పాల్గొన్నారు.



చర్లపల్లి డివిజన్ వి.ఎస్.రెడ్డి నగర్‌కు చెందిన చేతిరెడ్డి వెంకట్ రామిరెడ్డి కుమారుడు సాయి సంతోష్ రెడ్డి (17) సోమవారం చెన్నైలో మృతి చెందారు. అతని పార్థివ దేహాన్ని మంగళ వారం స్వగృహానికి తీసుకువచ్చిన అనంతరం మాజీ మేయర్ రామ్మోహన్, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్, ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మెన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డిలు వెళ్లి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి, పరామర్శించారు. నవతెలంగాణ-కాప్రా

కీసరగుట్టలో ముగిసిన బ్రహ్మోత్సవాలు



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

కీసరగుట్టలో ఆరు రోజుల పాటు జరిగిన మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు మంగళ వారం మహా పూర్ణాహుతితో ముగిశాయి. చివరి రోజు పూర్ణాహుతి కార్యక్రమాన్ని ఆగమ శాస్త్రోక్తంగా నిర్వహించారు. యాగశాలలో కలశ రూపంలోకి స్వామి వారిని ఆవాహన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆ కలశాలలోని పవిత్ర జలాలను భక్తులపై చల్లి స్వామి వారి ఆశీస్సులు అందజేశారు. అంతకు ముందు రుద్రయాగ సహిత బ్రహ్మో త్సవాలలో వేద విద్యార్థులు క్షేత్రదిగతి నిర్వహించారు. భూరాశిలోని జీవకోటి సుభిక్షంగా ఉండాలని ప్రార్థిస్తూ నిర్వహించిన బ్రహ్మోత్సవాలు విజయవంతం అయ్యాయని ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల వైదిక కార్యక్రమాల సర్వోపద్రష్ట టీటీడీ వేద పాఠశాల శైవ ఆగమ శాస్త్ర పండితులు పుల్లేటి కుర్తి గణపతి శర్మ, ఆలయ వేద పండితులు సత్యనారాయణ శర్మలు ప్రకటించారు. అనంతరం పండిత సన్మానం గావించారు. ఆలయ చైర్మెన్ తటకం రమేష్ శర్మ, ఈవో సుధాకర్ రెడ్డి, వంశపారంపర్య ధర్మకర్త మండలి సభ్యులు తటకం నారాయణ శర్మ వెంకటేష్ శర్మ, ఉమాపతి శర్మ , నాగలింగం శర్మ, ఆలయ పండితులు తదితరులు పాల్గొన్నారు.

డ్రయినేజీ సమస్యల పరిష్కారానికి కృషి : కార్పొరేటర్



నవతెలంగాణ-అంబర్‌పేట

హిమాయత్ నగర్ డివిజన్ తెలుగు అకాడమీ దగ్గర కొన్ని రోజులుగా డ్రయినేజీ సమస్యతో బాధపడుతున్న విషయం తెలిసిందే. అయితే దానికి తోడు అక్కడున్న తాగునీటి పైపు పగిలి ఆ నీళ్ల కలవడంతో స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని అక్కడి నుంచే జలమండలి జనరల్ మేనేజర్ రామకృష్ణకు ఫోన్ చేసి విషయం వివరించారు. రెండు రోజులలో సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. లేని పక్షాన అక్కడే ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, బీజేపీ నాయకులు మహేష్, శేఖర్, ప్రవీణ్, పూజ, హితేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఉన్నామా.. రాచరిక పాలనలో ఉన్నామా..?



నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్రజాస్వామ్యంలో ఉన్నమా..? రాచరిక పాలనలో ఉన్నామా..? అని ఖైరతాబాద్ డీసీసీ ప్రెసిడెంట్ రోహిన్‌రెడ్డి అన్నారు. యువజన కాంగ్రెస్ నాయకుడు తోట పవన్ పై దాడిని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా కేసీఆర్, వినయ్ భాస్కర్ దిష్టిబొమ్మలను దహనం చేయాలని రేవంత్ రెడ్డి పిలుపు మేరకు బంజారాహిల్స్ కాంగ్రెస్ నాయకులు గొల్యాల రాజు అధ్వర్యంలో సీఎం కేసీఆర్, వినయ్ భాస్కర్ దిష్టి బొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా రోహిన్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ రౌడీ రాజకీయాలు చేస్తోందన్నారు. ఏపీకే మాత్రమే పరిమితమైన ఫ్యాక్షన్ రాజకీయాలను తెలంగాణలో ప్రవేశపెడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జూబ్లిహిల్స్ డివిజన్ అధ్యక్షులు కటూరీ రమేష్, బ్లాక్ ప్రెసిడెంట్ సమీర్ కుర్షీ, నర్సింహ రెడ్డి, సిటీ ఉపాధ్యక్షులు ఫాజిల్ ముజ్జు, తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతులకే పట్టం కట్టండి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



నవతెలంగాణ-ముషీరాబాద్

శాసనమండలిలో ప్రశ్నించే గొంతులకే పట్టం కట్టాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. భుజంగరావుకు ఉపాధ్యాయ సమస్యలపై స్పష్టమైన అవగాహన ఉందన్నారు. మంగళవారం వీఎస్‌టీ ఫంక్షన్ హాల్‌లో స్టేట్ టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి బి.భుజంగరావు నామినేషన్ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ ఎస్టీయూ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న భుజంగరావుకు ఉపాధ్యాయ సమస్యలపై స్పష్టమైన అవగాహన ఉందన్నారు. ఉపాధ్యాయుల గొంతు శాసనమండలిలో ప్రతిధ్వనించాలంటే ఆయనను గెలిపించాలని ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. సమస్యలపై నిర్భయంగా, నిక్కచ్చిగా ప్రశ్నించే ధైర్య సాహసాలు కలిగిన భుజంగరావును గెలిపిస్తే శాసనమండలిలో ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడి పరిష్కారానికి కృషి చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గానికి జరుగుతున్న ఎన్నికల్లో ఎస్టీయూ ఉమ్మడి ఉపాధ్యాయ, అధ్యాపకుల సంఘాల అభ్యర్థిగా బి.భుజంగరావు మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. భుజంగరావు అభ్యర్థిత్వానికి మద్దతుగా బాగ్ లింగంపల్లి వీఎస్టి ఫంక్షన్ హాల్‌లో ఎస్టీయూ టీఎస్ అధ్యక్షుడు జి.సదానందం గౌడ్ అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. ఈ సభలో కూనంనేని సాంబశివ రావు మాట్లాడుతూ విద్యారంగంపై సంపూర్ణ అవగాహన ఉన్న భుజంగరావును టీచర్స్ ఎమ్మెల్సీగా గెలిపించాలన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూనే సమాజ అభ్యున్నతి కోసం ఉపాధ్యాయులు పాటుపడతారనీ, కానీ వారి సమస్యలను పరిష్కరించుకోలేని పరిస్థితులు ఉన్నారన్నారు. గతంలో ఎస్టీయూ నుంచి మొట్టమొదటి సారిగా శాసనమండలికి వి.పి.రఘువాచారి ఎన్నికయ్యారని గుర్తు చేశారు. శ్యామ్ రావు, జయశంకర్, బాలాజీ, రామబ్రహ్మం లాంటి అనేక మంది మేధావులను మండలికి పంపిన ఘనమైన చరిత్ర ఎస్టీయూకు ఉందన్నారు. కేవలం ఉపాధ్యాయ సమస్యలే కాకుండా సమాజాన్ని పట్టిపీడిస్తున్న అనేక సమస్యల పరిష్కారానికి వారు ఎనలేని కృషి చేశారని చెప్పారు. తమ గళాన్ని మండలిలో వినిపించిన అనేక క్లిష్టమైన సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి భుజంగ రావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై జాక్టో ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేశామన్నారు. గతంలో శాసనమండలిలో ఎస్టీయూ తరపున గెలిచినవారే ఉపాధ్యాయుల హక్కులను, పెన్షన్ సాధించారన్నారు. ఉపాధ్యాయుల ఆత్మగౌరవమే లక్ష్యంగా ఉమ్మడి ఉపాధ్యాయ పోరాటాలు సాగించామన్నారు. స్థానికతకు పాతరేసి, 317 జీవో బాధితులను సొంత జిల్లాలకు తీసుకరావడానికి కృషి చేస్తానని చెప్పారు. సీపీఎస్ విధానం రద్దుకు, కేజీబీవీ మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు. ఈ సమావేశంలో ఎస్టీయూ టీఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సదానందం గౌడ్, పర్వత్ రెడ్డి, తెలంగాణ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు హేమ చంద్రుడు, ప్రధాన కార్యదర్శి సచ్చిదానంద రెడ్డి, గౌరవ అధ్యక్షులు మోహన్ రెడ్డి, టీపీటీయూ అధ్యక్షులు రాధా కృష్ణ, ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్, గౌరవ అధ్యక్షులు వేణుగోపాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

రుణ వితరణలో రాష్ట్రంలోనే ప్రథమంగా నిలవాలి

బ్యాంకర్లను కోరిన అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రభుత్వ పథకాల అమలులో లబ్ధిదారులకు ఎలాంటి జాప్యం లేకుండా రుణవితరణ చేసి రాష్ట్రంలోనే ప్రథమంగా నిలవాలని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు బ్యాంకర్లను కోరారు. మంగళవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో డీసీసీ/డీఎల్ఆర్‌సీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంక్ అధికారులు నామినేట్ చేసిన బాధ్యత గల అధికారులు డీసీసీ మీటింగులకు పూర్తి వివరాలతో హాజరు కావాలనీ, నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత వ్యవధిలోగా గ్రౌండింగ్ చేయించాల్సిన బాధ్యత బ్యాంకు అధికారులదే అన్నారు. లక్ష్యాలను సాధించకపోవడానికి గల కారణాలను బ్యాంకర్లను అడిగి తెలుసుకున్నారు. వివిధ బ్యాంకులలో సంక్షేమ శాఖలను చెందినవి గ్రౌండింగ్‌లో పెండింగ్‌లో ఉన్న యూనిట్లకు వెంటనే పూర్తి చేయాలనీ, గ్రౌండింగ్ పూర్తయిన యూనిట్లకు యూసీలు వెంటనే ఇవ్వాలని బ్యాంకర్లను ఆదేశించారు. గ్రౌండింగ్ కానీ యూనిట్లకు త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత వ్యవధిలోగా పూర్తి చేయాల్సిన బాధ్యత బ్యాంకు అధికారులపై ఉందన్నారు. పెండింగ్‌లో ఉన్న యూనిట్లను లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్డీఎం సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఎంఎస్ఎంఈలో 2022-23లో సంవత్సరానికి కేటాయించిన రూ.21273.40 కోట్లకుగాను డిసెంబర్ 2022 నాటికి 46,413.74 కోట్లు అంటే 183 శాతం సాధించ గా.. ప్రయారిటీ సెక్టార్లో రూ.25413.74 కోట్లకుగాను రూ.46,705.51కోట్లు అంటే 184 శాతం సాధించామ న్నారు. అనంతరం నాబార్డ్ రూపొందించిన పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాబార్డ్ అధికారి ప్రవీణ్ కుమార్, ఏజీఎం అనిల్ కల్బోడే, ఆర్బీఐ జీఎం పవన్‌కుమార్, డీఐసీ, బ్యాంకర్లు పాల్గొన్నారు.

దళితబంధు నిధులను వెంటనే విడుదల చేయాలి



నవతెలంగాణ-అడిక్‌మెట్

దళిత బంధు నిధులు రూ.17,700 వేల కోట్లను వెంటనే విడుదల చేసి, లబ్ధిదారులను గుర్తించి, వెంటనే పంపిణీ చేయాలని తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గడ్డ యాదయ్య మాదిగ డిమాండ్ చేశారు. మంగళవారం ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ వద్ద తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం, మహా ఎమ్మార్పీఎస్ తెలంగాణ దండోరా ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డ యాదయ్య మాదిగ, మహా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ముత్యాపాగ నరసింహారావు మాదిగ, తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు మీసాల రాము మాదిగ హాజరై మాట్లాడారు. రాష్ట్ర బడ్జెట్‌లో 2022-23లో కేటాయించిన బడ్జెట్‌లో దళిత బంధు నిధులు రూ.17,700 కోట్లు లబ్ధిదారులను వెంటనే గుర్తించి పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో దళితులు 16 లక్షల కుటుంబాలు ఉన్నాయన్నారు. ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున పంపిణీ చేయాలని భావించిందనీ, అందులో భాగంగా రాష్ట్రంలో లక్షా 70 వేల కుటుంబాలకు లబ్ధి చేకూర్చే అవకాశం ఉన్నా ఆచరణలో ముందుకెళ్లడం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1,70,000 మందికి, నియోజకవర్గానికి 1500 మందికి గ్రామానికి 30 మందికి చొప్పున దళిత బంధు పథకం వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. వెంటనే ముఖ్యమంత్రి కేసీఆర్ స్పందించి దళితబంధు నిధులు విడుదల చేయాలి లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు లాలయ్య, ఉపాధ్యక్షుడు శేఖర్, గజ్జల సూర్యనారాయణ, సరస్వతి, రాంచందర్, జంగయ్య, గోపాల్, గువ్వల లక్ష్మన్, రాష్ట్ర అధ్యక్షుడు విజయ లక్ష్మీ, గొండ మహేందర్, రత్నం శ్రీనివాస్, సుధాకర్, విద్యాసాగర్, ప్రవీణ్ కుమార్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి 4 నామినేషన్లు

నవతెలంగాణ-సిటీబ్యూరో

మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ నియోజకవర్గానికి నామినేషన్లు కొనసాగుతున్నాయి. మంగళవారం నలుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. అయినేని సంతోష్‌కుమార్, వెంకట్ నారాయణరెడ్డి అయ్యాలపు, బి.వినయ్ బాబు, కాసం ప్రభాకర్ ఒక్కొక్కరు ఒక్కొక్క సెట్‌తో నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి ప్రియాంక అలాకు అందజేశారు. మరో నలుగురు బి.భుజంగరావు, దేవన్నగిరి మల్లారెడ్డి, పాపన్నగారి మాణిక్‌రెడ్డి, లక్ష్మీనారాయణ మరో సెట్ నామినేషన్లను దాఖలు చేశారు. హైదరాబాద్ లోకల్ అథార్టీ ఎన్నికకు నాలుగో రోజు కూడా ఎలాంటి నామినేషన్లు దాఖలు కాలేదని రిటర్నింగ్ అధికారి ప్రియాంక అలా తెలిపారు.



సేంద్రియ వ్యవసాయంతో ఆరోగ్యం

నవతెలంగాణ-శామీర్‌పేట

అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే రసాయన రహిత వ్యవసాయం చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి మేరి రేఖ రైతులకు సూచించారు. టీడీఎఫ్‌జై కిసాన్ ఆధ్వర్యంలో వ్యవసాయశాఖ సహకారంతో మూడు చింతలపల్లి మండల కేంద్రంలోని రైతువేదికలో మంగళవారం (రసాయన రహిత) సేంద్రీయ వ్యవసాయంపై రైతులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ వనం దాస్ హారిక మురళి గౌడ్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్ రెడ్డి, డీఏఓ మేరీ రేఖ, ఏడీ వెంకట్రామిరెడ్డి, ఏఓ మద్ది కష్ణవేణి, సర్పంచులు జాంరవి, సింగం ఆంజనేయులు, హరిమోహన్ రెడ్డి, కృపాకర్‌రెడ్డి, రామచంద్రయ్య పాల్గొన్నారు.

మైనారిటీల సంక్షేమానికి తక్కువ బడ్జెట్ కేటాయించడం దుర్మార్గం



సీపీఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపీ సయ్యద్ అజీజ్ పాషా

నవతెలంగాణ-అడిక్‌మెట్

ప్రజాస్వామ్యంలో మైనార్టీల ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నారనీ, దేశంలోని మైనారిటీల సంక్షేమానికి కేంద్ర బడ్జెట్‌లో తక్కువ నిధులు కేటాయించడం దుర్మార్గం అని సీపీఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపీ, ఇన్సాఫ్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ అజీజ్ పాషా అన్నారు. మంగళవారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద ఇన్సాఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సయ్యిద్ అజీజ్ పాషా మాట్లాడుతూ మైనారిటీలు ఈ దేశంలో భాగమే అనీ, వారు ఈ దేశం కోసం, స్వేచ్ఛ కోసం అనేక త్యాగాలు చేసారని గుర్తు చేవారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే మైనార్టీల బడ్జెట్‌లో 38 శాతం కోత విధించిందన్నారు. 'సబ్కా సాథ్ సబ్కా వికాస్' అనే మోడీ నినాదం ఇప్పుడు 'మైనారిటీస్ కా సత్యనాస్'గా కనబడుతుందన్నారు. మైనారిటీ విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు, మౌలానా ఆజాద్ షిప్‌ఆపేసి, ఇప్పుడు మైనార్టీల సంక్షేమానికి బడ్జెట్‌లో కేటాయింపులు తగ్గించడం మైనారిటీలకు అణిచివేతకు గురిచేయడం కాదా అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం సమాజంలోని ప్రతి వర్గాన్ని సమాన దృష్టితో చూడాలనీ, దేశంలోని ఇతర వర్గాలతో పాటు మైనారిటీ వర్గాల వారు కూడా అభివృద్ధి చెందేందుకు వీలుగా వారి సంక్షేమానికి బడ్జెట్ కేటాయింపులు పెంచాలన్నారు. ఏండ్లుగా వివిధ అధికారిక కమిటీలు సిఫార్సు చేసిన విధంగా మైనారిటీల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ దేశంపై మెజారిటీ ప్రజలకు ఉన్నంత హక్కు మైనారిటీ ప్రజలకు కూడా ఉందనీ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి 23-24 సంవత్సరానికి కేంద్ర బడ్జెట్ పెంచి, రూ.10వేల కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో ఇన్సాఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మునీర్ పటేల్, నాయకులు షేక్ మహమూద్, షేక్ నదీమ్, మియా, ఫామీద బేగం, అన్వార్ బేగ్, తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ రీసెర్చ్‌లో మహిళలు రాణించాలి

సైన్స్‌తోనే అభివృద్ధి, మనుగడ
రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-ఓయూ

మహిళలు సైన్స్ రంగం, రీసెర్చ్‌లోకి రావాలని అప్పుడే అభివృద్ధి మానవ మనుగడ సాధ్యం అని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునితా లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం ఓయూ ఫిజిక్స్ విభాగం, విజ్ఞాన దర్శిని వారి సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉమెన్స్ కమిషన్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉమెన్ ఇన్ సైన్స్ సెమినార్‌లో వారు మాట్లాడారు. నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. ముఖ్యంగా ఆర్మీ, ఐపీఎస్, నేవీ, డిఫెన్స్, డాక్టర్స్, ఆర్టిస్ట్స్, రాజకీయాలు లాంటి అనేక రంగాల్లో పని చేస్తున్నారు.. కానీ అనుకున్న స్థాయిలో సైన్స్ రంగంలోకి రావడం లేరనీ, కొన్ని సంస్థలు ముఖ్యంగా విజ్ఞాన దర్శిని రమేశ్ లాంటి వారి ప్రోత్సాహంతో కొంత వస్తున్నా గానీ చాలా తక్కువనే చెప్పాలన్నారు. కేవలం 14 శాతం మాత్రమే అమ్మాయిలు సైన్స్‌లో రీసెర్చ్ ఫీల్డ్‌లో ఉన్నారనీ, అమ్మాయిలు సైన్స్ రంగం వైపు రాకపోవడం కారణం ఉద్యోగ ఉపాధి ఉండకపోవచ్చని కావచ్చు అన్నారు. ముఖ్యంగా తల్లి తండ్రుల ప్రోత్సాహం సైన్స్ వైపు తక్కువగా ఉంటుందన్నారు. డిగ్రీ వరకు చదువులో బాగానే ఉన్నా ఆ తర్వాత కంటిన్యూ లేదనీ, ముఖ్యమైంది ఫ్యామిలీ డిస్కొరేజ్ వల్ల కూడా ఉందన్నారు. పెళ్ళిళ్ళు త్వరగా కావడం కూడా ఒక మేజర్ ఎఫెక్ట్ అనీ, సైన్స్‌లో జీతాలు తక్కువగా ఉంటాయనీ, లైంగిక చిన్నచూపు లాంటి చాలా కారణాలు ఉన్నాయని చెప్పారు. అడ్వాన్స్ టెక్నాలజీ వస్తుంటే దాన్ని అమ్మాయిలు కూడా అందుకోవాలనీ, జాతీయ ఉమెన్ కౌన్సిల్ రీసెర్చ్ లో అమ్మాయిలు రీసెర్చ్ 20 శాతం లోపే ఉంటుందన్నారు. కొంత మంది మెర్సీ థోమస్ రీసెర్చ్ లో బాగా రాణించారు. ముంబై మురికి వాడలలో నుండి పుట్టుకొచ్చి న్యూక్లియర్ రీసెర్చ్ లో అద్భుత ప్రతిభ కనబరిచారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సైన్స్ ప్రోత్సాహానికి కిరణ్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేసిందనీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్ ఏర్పాటు, క్యూరీ అనే రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేశారు. వీటిని ఉపయోగించుకోవాలన్నారు. మహిళలకు సెల్ఫ్ కాన్ఫిడెన్స్ ఉండాలన్నారు. ప్రజాకవి జయరాజ్ మాట్లాడుతూ ప్రకృతి సూత్రాలను అన్వేషించడమే సైన్స్ అన్నారు. పర్యావరణ రక్షణ, ప్రకృతి పరిరక్షణ సైంటిస్టుల కర్తవ్యం కావాలన్నారు. విజ్ఞానదర్శిని అధ్యక్షులు రమేశ్, సైంటిస్ట్ డా.స్వరాజ్, సైన్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొ.వీరన్న, డా.కరుణసాగర్, డా.హిమబిందు, డా.హమీదా, విజ్ఞానదర్శిని కోశాధికారి తులసీరామ్ మాట్లాడారు. అనంతరం మిరాకిల్ ఎక్స్పోజర్ సైన్స్ షో చేయగా విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు. ఈ సెమినార్‌లో టీపీటీఎఫ్ విజయ్ కుమార్, విజ్ఞానదర్శిని నాయకులు శోభ, విష్ణు, మహేష్ పాల్గొన్నారు.



అభివవృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలి : కార్పొరేటర్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

అభివృద్ధి పనులను నాణ్యలతా ప్రమాణాలతో చేపట్టాలని హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని నందమూరి నగర్ కాలనీలో జరుగుతున్న స్ట్రాం వాటర్ పైప్ లైన్ పనులను జీహెచ్ఎంసీ అధికారులు, కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్ట్రాం వాటర్ సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామన్నారు. డివిజన్‌లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం పొంగుతున్న ప్రాంతాల్లో ప్రథమ ప్రాధాన్యతగా పనులు పూర్తి చేస్తామన్నారు. కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ, కాలనీలను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తున్నామన్నారు. సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దడమే ప్రథమ లక్ష్యమన్నారు. మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానన్నారు. హైదర్ నగర్ డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, కాంట్రాక్టర్ గిరి, హైదర్‌నగర్ డివిజన్ ఉపాధ్యక్షులు పోతుల రాజేందర్, హైమద్ ఉన్నిస్సా, తదితరులు పాల్గొన్నారు.

ఓయూలో భగత్‌సింగ్ బుక్ పఠన



నవతెలంగాణ-ఓయూ

రెడ్ బుక్ డే సందర్భంగా మంగళవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట ఓయూ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ బుక్‌ని పఠన చేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు టి.మహేందర్ మాట్లాడుతూ 1948 ఫిబ్రవరి 21న కారల్ మార్క్స్, హెంగెల్స్ మొదటి సారిగా కమ్యూనిస్ట్ ప్రణాళికను ఆవిష్కరించిన రోజు అనీ, ఆనాటి నుంచి నేటి వరకు ప్రపంచంలో అనేక మార్పులకు దారితీసిన పరిస్థితులు మనకు తెలుసు అన్నారు. దాని వల్ల సమాజంలో అసమానతలకు గురువుతున్న పరిస్థితుల్లో ప్రపంచంలో అనేక మార్పులు సంభవించాయన్నారు. అనేక మందిని ప్రభావితం చేశాయి అన్నారు. దానితో కాపిటల్ గ్రంథం రాసినట్టు తెలిపారు. తరతరాలుగా దోపిడీకి గురవుతున్న పీడితులకు ఆయుధంగా మారిందన్నారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సంక్షోభానికి గురి అవుతున్న పెట్టుబడి దారి దేశాలు మార్క్స్ కాపిటల్ ను చదివి పరిష్కార మార్గాలు తెలుసుకుంటున్నారన్నారు. నేటికీ మార్క్స్ కాపిటల్ సమ సమాజ మార్పుకు దిక్సూచి అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రెటరీ సీతారాం, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్ రావు, సహాయ కార్యదర్శి శివ, పాష, వెంకట్, రాజు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి నిరుపేదలకు కొండంత భరోసా



నవతెలంగాణ-అడిక్‌మెట్

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు కొండంత భరోసా ఇస్తుందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. నియోజకవర్గంలోని గాంధీనగర్ డివిజన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద డివిజన్ కు చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేసి మాట్లాడారు. పేదలకు కష్టకాలం వచ్చిందంటే దిక్కుతోచని స్థితిలో తీవ్ర అయోమయానికి గురి అవుతారని తెలిపారు. అలాంటి పరిస్థితుల నుంచి పేదలకు కొండంత భరోసానిస్తూ ముఖ్యమంత్రి సహాయ నిధి ఉందన్నారు. ఆరోగ్యపరంగా ఆర్థిక ఇబ్బందులు ఉంటే ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ముఠా జై సింహ, డివిజన్ అధ్యక్షులు రాకేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి పోతుల శ్రీకాంత్, మచ్చకుర్తి ప్రభాకర్, ఎర్ర శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు భాషను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది

శాసనమండలి డిప్యూటీ చైర్మెన్ బండ ప్రకాశ్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

తెలుగు భాషను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ అన్నారు. ప్రస్తుతం రోజు రోజుకూ తెలుగు భాష తీవ్ర అసమానతలకు గురవుతుందనీ, అమ్మ భాష తెలుగును మరిస్తే అమ్మను మరిచినట్లే అని ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో మంగళవారం హైదర్ గూడలోని ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో 'లాంగ్వేజ్ ప్రొఫెషన్ ఎక్సలెన్సీ అవార్డు-2023'ను బండా ప్రకాష్‌కు ప్రధానం చేసి ఆయనను శాలువా, మెమెంటోతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భాషలందు తెలుగు లెస్సా అని నాడు శ్రీకృష్ణదేవరాయులు కొనియాడారని గుర్తు చేశారు. విదేశాలలో సైతం మన మాతృభాష తెలుగును అభ్యసిస్తున్నారనీ, కానీ తెలుగు రాష్ట్రాలలో ఆంగ్లంపై మక్కువ చూపించడం దురదృష్టకరమన్నారు. తెలంగాణ మేధావుల ఫోరం అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ్ ముదిరాజ్ మాట్లాడుతూ అందరం కలిసి తెలుగు భాషాభివృద్ధి కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ అడ్మిషన్స్ విభాగం జాయింట్ డైరెక్టర్ మహ్మద్ అక్తర్ అలీ, ప్రొఫెసర్లు దయానంద్ ఆర్య, మాయాదేవి, అబ్దుల్ మొయిద్, ప్రేమ్ చంద్, ప్రశాంత్, రాధారి రామ్మోహన్, డా.గుండ్లపల్లి శ్రీనివాస్, ప్రదీప్, సుచరిత చౌహన్, అల్లుడు జగన్, తదితరులు పాల్గొన్నారు.



రాంబాబుకు సేవ శిరోమణి జాతి అవార్డు

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికార భాషా సంఘం, ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనా రాయణ చేతుల మీదుగా మాతృభాష సేవశిరోమణి జాతీయ అవార్డు అందు కున్న ప్రముఖ నాసికా చిత్రకారుడు సద్గురు ది స్కూల్ అఫ్ ఆర్ట్స్ నిర్వాహకులు సత్యవోలు రాంబాబు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ తెలుగు భాషా సంఘం అధ్యక్షులు పి.విజయబాబు, ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వి.వి.ఆర్.కృష్ణంరాజు, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

ఎంటమాలజీ అధికారులతో డిప్యూటీ మేయర్ సమీక్ష



నవతెలంగాణ-ఓయూ

తార్నాకలో డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత, బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డితో కలిసి ఎంటమాలజీ విభాగ అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ అధికారులతో మాట్లాడుతూ ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా ఎంటమాలజీ విభాగ సిబ్బంది తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దోమల నివారణతోనే వ్యాధుల ను అరికట్టవచ్చన్నారు. పరిసరాల పరిశుభ్రతతో దోమలను అంతం చేయవచ్చని అని మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ ప్రతి ఆదివారం పది నిమిషాల పాటు తమ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకునే విధంగా చూడాలన్నారు. నాలా గుంతలు, చెరువులలోని సిల్ట్‌ను తొలగించి నిత్యం దోమల నివారణకు దోమల మందును పిచికారీ చేయాలన్నారు. అవసరమైన చోట దోమలను అరికట్టడానికి డ్రోన్లు ద్వారా రసాయలను పిచుకారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో చీఫ్ ఎంటమాలజిస్ట్ రాంబాబు, సీనియర్ ఎంటమాలజిస్ట్ దుర్గాప్రసాద్, ఏఈ శ్రీనివాస్ రెడ్డి, సూపర్వైజర్ యోనుస్, రాజశేఖర్, ఇతర ఇంటర్మాలజీ అధికారులు పాల్గొన్నారు.

నిందితుడు శ్రీనివాస్ అరెస్టు

నవతెలంగాణ-బంజారాహిల్స్

రూ.7 కోట్ల విలువైన బంగారు ఆభరణాలను చోరీ చేసిన నిందితుడు శ్రీనివాస్‌ను పంజాగుట్ట పోలీసులు మంగళవారం ఖమ్మం జిల్లాలో అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం కారు డ్రైవర్‌గా పని చేస్తున్న శ్రీనివాస్ ఇటీవల రూ.7 కోట్ల విలువైన బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లాడు. సమాచారం అందుకున్న పోలీసులు ప్రత్యేక బలగాలుగా ఏర్పడి శ్రీనివాస్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. మంగళవారం ఖమ్మం వద్ద అదుపులోకి తీసుకున్నారు. రూ.7 కోట్ల విలువైన బంగారు వజ్రాలను సీజ్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా..

- సర్పంచ్ మేకల వెన్నెల రామకృష్ణుడు



నవతెలంగాణ- మేడ్చల్

గ్రామ అభివృద్దే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తానని సర్పంచ్ మేకల వెన్నెల రామకష్టుడు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఎల్లంపేట గ్రామంలో అంతర్గత మురికి కాలువల నిర్మాణం, వాటర్ పైప్ లైన్, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సర్పంచ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు కషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కుమార్ యాదవ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు మునిగొండ రాజు, నీరుగంటి రమేష్ యాదవ్, సాగిరాజు రామకష్ట, కో ఆప్షన్ సభ్యులు వడ్ల నాగాచారి, గ్రామస్తులు పాల్గొన్నారు.

కటికెల గోపీని పరామర్శించిన హరివర్ధన్ రెడ్డి



నవతెలంగాణ-శామీర్‌పేట

మూడు చింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కటికెల గోపీ తండ్రి కటికెల రఘురాములు ఇటీవల అకాల మరణం చెందారు. విషయం తెలుసు కున్న టీపీసీసీ అధికార ప్రతినిధి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి గోపీ ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు బొమ్మల పల్లి నర్సింలు యాదవ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు గోనె హన్మంత రెడ్డి, ఉప సర్పంచ్ కటికల వైద్యనాథ్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి జగన్నాథం, నాయకులు శశీంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కోసమే 'ప్రగతి యాత్ర'

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద
- పలు కాలనీల్లో పర్యటించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

ప్రజల కోసమే ప్రగతి యాత్ర చేపట్టినట్టు ఎమ్మెల్యే కేపీ వివేకానంద తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సుభాష్ నగర్ 130 డివిజన్‌లో ప్రగతి యాత్రను మంగళవారం ఎమ్మెల్యే చేపట్టారు. ఈ మేరకు రామిరెడ్డి నగర్ మీదుగా ఆయన పాదయాత్ర చేస్తూ అపురూప కాలనీ, ఎస్.ఆర్. నాయక్ నగర్, మోడీ బిల్డర్స్, జనప్రియ అపార్ట్మెంట్స్‌లలో చేపట్టిన అభివద్ధి పనులను పరిశీలించి, అక్కడక్కడ నెలకొన్న సమస్యలను తెలుసు కున్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయా అని తెలుసుకున్నారు. ఎస్.ఆర్.నాయక్ నగర్‌లో రూ 1.52 కోట్లతో చేపడుతున్న ఇండోర్ షటిల్ కోర్టు పనులు, రామ్ రెడ్డి నగర్ లో రూ.30 లక్షలతో పూర్తి చేసిన సీసీ రోడ్డును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రంగారావు, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు మన్నె రాజు, వెంకటస్వామి వెంకటేష్ కాలనీ అధ్యక్షులు వామన గుప్తా, శ్రీనివాస్ రావు, బాలరాజు , గణేష్ , రమణ , తిప్పారెడ్డి , శ్రీనివాస్ శేషాచారి గోపాల్ రెడ్డి నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



దుండిగల్ : దుండిగల్ మున్సిపాల్టీ పరిధిలోని భౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో మంచినీటి సమస్యపై ఎమ్మెల్యే కేపి వివేకా నంద స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి మంగళవారం పర్యటిం చారు. ఈ మేరకు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తక్షణమే మంచినీటి సరఫరా అందించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో స్థానిక కౌన్సిలర్ వనిత బుచ్చిరెడ్డి, నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కుంట అనిల్ ఇటీవల ప్రమాదవశాత్తు కింద పడి ఆస్పత్రిలో చికిత్స పొందిన నేపథ్యంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద మంగళవారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సంద ర్భంగా త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



విద్యార్థులు నష్టపోకుండా పరీక్ష ఫీజులు కట్టించుకోవాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ఫీజు బకాయిలతో సంబంధం లేకుండా తక్షణమే ఇంజనీరింగ్ విద్యార్థుల ఫీజులు కట్టించుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు డిమాండ్ చేశారు. జేఎన్టీయూహెచ్ పరిధిలో విద్యార్థులు పరీక్షల ఫీజులు కళాశాల బకాయిలతో సంబంధం లేకుండా ఫీజులు కట్టించుకోవాలని డిమాండ్ చేస్తూ యూనివర్సిటీ రిజిస్ట్రార్ మంజారి హుస్సేన్‌కు మంగళవారం వారు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు మేడ్చల్ జిల్లా కార్యదర్శి సంతోష్ రాథోడ్‌లు మాట్లాడుతూ జెఎన్టీయూహెచ్ పరిధిలోని ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థుల రిజిస్ట్రేషన్ ఫీజు యూనివర్సిటీకి 40 కళాశాలలు పెండింగ్ ఉన్నాయనే పేరుతో ఆయా కళాశాలల విద్యార్థుల పరీక్ష ఫీజులు కట్టించుకోవడం లేదన్నారు. బకాయిలు పేరుతో విద్యార్థుల ఫీజులు ఆపడం సమంజసం కాదన్నారు. లక్షల రూపాయలు ఫీజులు పెండింగ్‌లో గత కొన్ని సంవత్సరాలుగా ఉంచి ఇప్పుడు ఒకేసారి ఫీజులు చెల్లిస్తేనే పరీక్ష ఫీజులు కట్టిస్తామని అనడం పేద విద్యార్థుల చదువులకు నష్టం చేయడమే అన్నారు. తక్షణమే ఫీజు బకాయిలతో సంబంధం లేకుండా విద్యార్థుల ఫీజులు కట్టించుకోవాలని డిమాండ్ చేశారు. వి.సి. తో మాట్లడి సమస్య పరిష్కారిస్తామని రిజిస్ట్రార్ హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.రాజేష్ చౌహన్, జెఎన్టీయూ హెచ్ నాయకులు ఎం.రవితేజ పాల్గొన్నారు.

ప్రజలు కంటి వెలుగు పరీక్షలు సద్వినియోగించుకోవాలి



నవతెలంగాణ-దుండిగల్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు పరీక్షలను సద్వినియోగపరుచుకోవాలని నిజాం పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ నీలా గోపాల్ రెడ్డి తెలిపారు. నిజాంపేట్ పరిధిలోని రామకష్ణారావు 11వ డివిజన్ ఆకతి శ్రీనివాసం క్లబ్ హౌస్ వద్ద ఏర్పాటు చేసిన కంటి పరీక్ష శిబిరాన్ని మంగళవారం స్థానిక కార్పొరేటర్ వాకలపూడి రవి కిరణ్, ఎన్ఎంసీ బీఆర్ఎస్ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్‌తో కలిసి మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కంటి పరీక్ష శిబిరంలో ఏమైనా సదుపాయాల లోపాలు ఉన్నాయా అని వైద్యులను అడిగి తెలుసుకొని, ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యం, అవసరమైన వారికి కండ్ల అద్దాలను, మందులను అందజేయాలని తెలియజేశారు. అన్ని రకాల సౌకర్యాలను పెంచి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగ కుండా చూసుకోవాలన ఎన్ఎంసీ వైద్య సిబ్బందిని ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆవుల పావని జగన్ యాదవ్ , రాజేశ్వరి వెంగయ్య చౌదరీ , బీఆర్ఎస్ బీసీ సెల్ సెక్రెటరీ శేషగిరి, బీఆర్ఎస్ 14వ డివిజన్ అధ్యక్షుడు బొబ్బా శ్రీనివాస్ రావు, మహిళా నాయకురాలు సబితా జలంధర్ రెడ్డి, ఎన్ఎంసీ అధికారులు, వైద్య బందం అధికారులు జ్యోతీ, రమణి, అభిషేక్, వనకుమరి, ఆకతి శ్రీనివాసం అసోసియేషన్ ప్రెసిడెంట్ వినోద్, స్థానిక కాలనీ వాసులు సతీశ్, రమేష్, వర్మ, నాగేశ్వర రావు, వైజయంతి మాల, రాజేష్, ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

కాలనీల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి



- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

నవతెలంగాణ-కూకట్‌పల్లి

వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ 34, 35 బ్లాక్స్, కమల ప్రసన్ననగర్, వెంకటేశ్వర నగర్ వికర్ సెక్షన్ కాలనీ, మాధవరం నగర్ బీ, సీ బ్లాక్ కాలనీలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగరావుతో కలిసి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందించారు. కాలనీల రక్షణ కోసం, మహిళల భద్రత, దొంగతనాల నివారణ కోసం, గొలుసు దొంగతనాలు అరిట్టేందుకు, పోకిరీల బెడద వంటి సమస్యల పరిష్కారం కోసం కాలనీలలో ప్రశాంత వాతావరణం కోసం కాలనీలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు కషి చేయాలని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన ప్రభుత్వ విప్ గాంధీ మాట్లాడుతూ కాలనీలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు తప్పకుండా కృషి చేస్తానని, తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. కాలనీలలో తప్పకుండా ప్రశాంత వాతావరణం కల్పిస్తామని ,దొంగతనాలు, పోకిరీల బెడద అరికట్టడానికి చర్యలు తీసుకుంటామని, మహిళల భద్రతకు పెద్దపీట వేస్తామని పేర్కొన్నారు. 24 గంటల పాటు నిరంతరం పనిచేసే నిఘా నేత్రాలను ప్రతి కాలనీ, బస్తీలో ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు సంజీవ రెడ్డి, పార్టీ నాయకులు నాయినేని చంద్రకాంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

మధురమైన భాష మాతృభాష

- తెలుగు భాష అభివృద్ధి కమిటీ కో ఆర్డినేటర్ ఉపేందర్ రావు

నవతెలంగాణ-శామీర్‌పేట



మాతృ భాష మధురమైన భాష అని తెలుగు భాషా అభివృద్ధి కమిటీ కో-ఆర్డినేటర్ నందగిరి ఉపేం దర్‌రావు అన్నారు. మాతృభాష దినోత్సవం సందర్భంగా మంగళ వారం మూడు చింతల పల్లి మండలంలోని లక్ష్మాపూర్, కేశవరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన, పద్యాలు, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. కాగా లక్ష్మాపూర్ పాఠశాలలో తెలుగు భాషా పండితులు భిక్షపతి ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస ప్రభాకర్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగు భాష అభివృద్ధి కమిటీ కో ఆర్డినేటర్ నందగిరి ఉపేందర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మాతృభాష గొప్పతనాన్ని వివరించారు. తెలుగు పండితులు భిక్షపతి మాట్లాడుతూ... అమ్మదనం నిండిన కమ్మనైన బాష మాతృభాష, ప్రపంచంలోనే తీయనైన భాష తెలుగు భాష అని అన్నారు. అమ్మ భాషను మాతృభాషను మారువద్దని తెలిపారు. అదేవిధంగా తల్లిపాల వంటిది మాతృభాష, పోత పాలవంటిది పరాయి బాష అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కేశవరం ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, తెలుగు పండితులు జ్యోతి, శ్రీదుర్గా, పురుషోత్తం రెడ్డి, పద్మజా, పుష్పలత రజని, శ్రీదేవి, ధర్మపాల్, నాగలక్ష్మి తదితరుల ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు సదుపాయాలు కల్పిస్తున్నాం..

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ - కూకట్‌పల్లి



మూసాపేట్ ఆంజనేయ నగర్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో ఈ నెల 19న జరిగిన షటిల్ కోర్ట్ టోర్నమెంట్‌లో విజేతలను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో అభినందించారు. ప్రథమ బహుమతులు ప్రభాకర్, శ్యామ్, ద్వితీయ బహుమతులు సుధాకర్, రాము దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడల్లో నియోజకవర్గానికి చెందిన విద్యార్థులు ప్రపంచ స్థాయిలోనే ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు. దీనికి తగ్గట్టుగా వారికి అన్ని మౌలిక సదుపాయాలు కూడా కల్పిస్తున్నామన్నారు. దేశానికి మంచి పేరు తీసుకొస్తున్న వి ద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎమ్మెల్యే చేతులమీదుగా జర్నలిస్టుకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-కూకట్ పల్లి



నిత్యం ప్రజా సమస్యలపై స్పందిస్తూ, నిజాయితీతో ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ, ఎందరో పాత్రికే యులు తమ కుటుంబాన్ని వెల్లదీసుకోలేక పోతున్నారని, అటువంటివారిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని గోగడి మహేష్ కుమార్ కోరారు. బాలానగర్ సీనియర్ పాత్రికేయులు బనగిరి గోవర్ధన్ రెడ్డికి మంగళవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వివాహ వార్షికో త్సవం సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆర్థిక సహాయం రూ.10,000 చెక్కును గోగాడి మహేష్ ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గత 40 ఏండ్లుగా నీతి నిజాయితీతో వాస్తవాలను సేకరించి ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలిచారని, వాస్తవాలను సేకరించడంలో ఎక్కడా రాజీ పడలేదని ఆయన అన్నారు. నిజాయితీపరులైన నిరుపేద పాత్రికేయులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వారిని ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ సోషల్ మీడియా ప్రెసిడెంట్ బాబాహుస్సేన్, పాత్రికేయులు చైతన్య, చిలుక దివాకర్, రాము ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మాతృభాష కమ్మదనం వర్ణించలేనిది



- ప్రధానోపాధ్యాయులు జావిద్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట.

మాతృభాష కమ్మదనం వర్ణించ లేనిదని సూరారం కాలనీ జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు జావిద్ అన్నారు. మంగళవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు పాఠశాల ప్రాంగణంలో ఉల్లాసంగా ఉత్సా హంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలు మన భాష ఔన్నత్యాన్ని ప్రశంసిస్తున్నారని తెలిపారు . అనంతరం 14 భాషల లో విద్యార్థులు ధారాళంగా మాట్లాడారు, 14 భాషల ఆచార వ్యవహారాలు దిశలు, 14 భాషల సంస్కృతులను, విద్యార్థులు సాంప్రదాయ రీతిలో వివరించారు. ఒక అమ్మాయి తమిళంలో మాట్లాడి అబ్బురపరిచింది. తెలుగు సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా కట్టు బొట్టుతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పలు పోటీలలో పాల్గొన్న వారికి అధ్యాపక బృందం బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు అలరింపజేశాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లికార్జున్, కృష్ణయ్య, మహేష్, లక్ష్మణ్ , తెలుగు భాష పండి తులు కూరపాటి శైలజ రాణి, హనుమం తరావు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్



సూరారం 129 డివిజన్ పరిధిలోని షాపూర్ నగర్ హెచ్ఎంటీ సొసైటీలో నూతన సీసీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లో పెద్ద సం ఖ్యలో సీసీ రోడ్ల నిర్మాణం శరవేగంగా పూర్తి చేయడం జరుగుతుందన్నారు. గల్లీలలో వీడీసీసీ రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఆయన పేర్కొ న్నారు. డివిజన్ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తున్నానని, మౌలిక వసతులను కల్పించడం జరుగుతుందన్నారు. సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని అధికారులకు సూచించారు. రోడ్డు వేసేటప్పుడు కాలనీవాసులకు, వాహనదారులకు ఇబ్బంది తలెత్తకుండా చూడాలని చెప్పారు. జీహెచ్ఎంసీ డీఈ శిరీష, హెచ్ఎంటీ సొసైటీ అధ్యక్షులు నాగిళ్ల శ్రీనివాస్, మల్లారెడ్డి, టాక్ లక్ష్మణ్, మహేందర్ సింగ్, ప్రేమ్ కుమార్, పన్వర్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE :: AT BHONGIR
O.S. NO. 67 /2016

BETWEEN:
SYED HAJI and others
....Plaintiffs / Petitioners
AND
SYED RASHEED & others
...Defendants / Respondents

NOTICE

That the above case is filed by the Petitioners / Appellants before this Court vide O.S.No. 67/2016. That the Petitioners / Appellants filed the petition suit for Partition and separate possession of the suit schedule property Rule No.1, Sec. 26. The above case is posted on **24.02.2023** for your appearance of Defendant / Respondents viz. **D1: SYED RASHID**, S/o.Imam, Age:86 Years, Occ: Agriculture, **D2: SYED GHOUSE**, S/o. Imam, Age:55Years, Occ: Agriculture, **D3: SYED YONU**, S/o. Imam, Age:61 Years, 0cc: Agriculture, **D4: SYED RAHIM**, S/o.Khaja, Age: 56Years, Occ: Agriculture, **D5: SYED NAYEEN**, S/o.Khaja, Age:54 Years, Occ: Agriculture, **D6: SYED KAREEM**, S/o. Khaja, Age:51years, Occ: Agriculture, **D7: SYED SALAAM**, S/o. Khaja, Age: 48Years, Occ: Agriculture, **D8: SYED AZIM**, S/o. Khaja, Age: 46Years, 0cc: Agriculture, **D9: SYED KHADAR**, S/o. Jeelani, Age: 51Years, Occ: Agriculture, **D10: SYED KHALEEL**, S/o. Jeelani, Age:61 Years, Occ: Agriculture, All the Defendants no. 01 to 10 are R/o. Pocham pally Village, Pochampally Mandal, Nalgonda District. **D12: SYEDAA SAFIA BEGUM**, D/o. Late Siddiqui, Age:40Years, Occ: Agriculture. R/o. Jalalpur Village, Pochampally Mandal, Nalgonda District. **D13: KAREEM BI**, W/o: Late Yasin (Jr) @ Shaezadh Age: 71 Years, Occ: House Wife. **D14: SABEERA**, W/o: Late Yasin (Jr) @ Shaezadh Age:46 Years, Occ: House Wife. **D15: SHAKERA**, W/o: Late Yasin (Jr) @ Shaezadh Age:41 Years, 0cc: House Wife., **D17: KARNATI BALARAJ**, S/o: Jadanadham Age;53 Years, Occ: Business. **D18: DORANALA SESHAGIRI**, S/o: Lakshminarayana Age:51 Years, Occ:Business. If you fail to appear on the said date before the Hon'ble Court either in person or through your advocate, the matter will be decided exparte as per law.
(BY ORDER OF THE HON'BLE COURT)
RAPOLU VENU
ADVOCATE: BHONGIR
Cell: 9949325288

IN THE COURT OF THE HON'BLE XVII SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD
O.S.NO. 146 OF 2017

Between:
ICICI BANK
Rep.by its Authorized Officer, Hyderabad.
.....Plaintiff
And
S.V.S MARKETING ASSOCIATES & ANOTHER
.....Defendant

To
1) S.V.S MARKETING ASSOCIATES, Shop No.1, MIG-II-183, Phase-IX, KPHB Colony, Kukatpally, Hyderabad. 500072
2) PILLA SUBBA RAO, Proprietor Of S.V.S Marketing Associates, R/o H.No: 1-2-44/111, Bhavyas Laxmi Nivas, Flat No. 501, Nizampet Road, Kukatpally, Hyderabad. 500072
... Defendant

Please take notice that the Plaintiff has filed the above suit for recovery and the same is coming for your appearance on 27.02.2023. You are hereby directed to appear before the Hon'ble XVII Senior Civil Judge, City Civil Court at Hyderabad either in person or through Advocate on 27.02.2023 at 10.30 A.M., failing which the matter will be decided in your absence.
"BY ORDER OF THE COURT"
M.V. KINI & Co.,
Advocates & Solicitors,
Office at H.No.1-8-308/5/1/A,
No 301 & 302, 3rd Floor, Patigadda,
Begumpet, Hyderabad - 500 016.

IN THE COURT OF THE HON'BLE V SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD
O.S.NO. 99 OF 2016

Between:-
ICICI BANK
Rep.by its Authorized Officer, Hyderabad.
.....Plaintiff
And
U. SRINIVAS
.....Defendant

To
U. SRINIVAS, H.NO: PLOT NO 700, VASANTHNAGAR, KPHB COLONY, NEAR KUKATPALLY BUS STOP, KUKATPALLY, HYDERABAD. 500072
.....Defendant

Please take notice that the Plaintiff has filed the above suit for recovery and the same is coming for your appearance on 03.03.2023. You are hereby directed to appear before the Hon'ble V Senior Civil Judge, City Civil Court at Hyderabad either in person or through Advocate on 03.03.2023 at 10.30 A.M., failing which the matter will be decided in your absence.
"BY ORDER OF THE COURT"
M.V. KINI & Co.,
Advocates & Solicitors,
Office at H.No.1-8-308/5/1/A,
No 301 & 302, 3rd Floor, Patigadda,
Begumpet, Hyderabad - 500 016.

IN THE COURT OF THE HON'BLE XVII SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD
O.S.NO. 150 OF 2017

Between:
ICICI BANK
Rep.by its Authorized Officer, Hyderabad.
.....Plaintiff
And
ANIL SOLANKI
.....Defendant

To
Anil Solanki,
H.No: 21-6-701, Chaws Bazar,
Saiabki Masji, Chalapura, Charminar,
Hyderabad. 500002
.....Defendant

Please take notice that the Plaintiff has filed the above suit for recovery and the same is coming for your appearance on 27.02.2023. You are hereby directed to appear before the Hon'ble XVII Senior Civil Judge, City Civil Court at Hyderabad either in person or through Advocate on 27.02.2023 at 10.30 A.M., failing which the matter will be decided in your absence.
"BY ORDER OF THE COURT"
M.V. KINI & Co.,
Advocates & Solicitors,
Office at H.No.1-8-308/5/1/A,
No 301 & 302, 3rd Floor, Patigadda,
Begumpet, Hyderabad - 500 016.

IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT; AT :: HYDERABAD
O.S. No. 1794 OF 2019

Between:-
Manikchand Singhvi & another
... Plaintiffs
AND
Madan Chand Singhvi & others
... Defendants

To,
Ashok Kumar Singhvi, S/o. Manikchand Singhvi, Aged 52 years, R/o. H.No. 16-2-147/6/1, Anand Nagar, Malakpet, Hyderabad.
...Defendant No.3

NOTICE

Please take Notice that, the Plaintiffs here-in filed a Suit for Declaration of the legal heirs against you vide O.S. No. 1794/2019 on the file of the Hon'ble X Junior Civil Judge, City Civil Court, Hyderabad., wherein the Hon'ble Court was pleased to Order to serve the notice to You and the same is posted on 02.03.2023 at 10-30 a.m., for your appearance and if you fail to appear before the Hon'ble Court the matter will be decided on merits. Hence the Notice.
// By Order of the Court //
Dr.A. Narsimha Rao
Advocate
High court & Lower court's
Sri sai Residency, flat.no.503, Behind sai baba laman, Prashanth nagar colony, Vanasthali puram, Hyd.070

IN THE COURT OF THE HON'BLE XVII ADDL. SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
O.S . No. 274 OF 2020

Between :-
Mr. MOHAMMED SIRAJUDDIN
and others
.....Plaintiff
And
MOHAMMED QADEERUDDIN
and others
... Defendants

NOTICE

TO,
Sri MOHD FAROOQ, R/o H. No. 16-9-906/7/14, Old Malakepet, Hyderabad.
Sri. MUKRAM, R/o H. No. 16-9-906/1/A, Old Malakepet, Hyderabad.
....DEFENDANT NO 5 AND DEFENDANT NO. 6

Take notice that above said plaintiff has filed suit in above said court SUIT FOR PARTITION against you the same has been posted on 27-02-2023 if any objection regarding the above said suit may approach the above said court by person or by pleader or else the above said matter will heard and decided as ex- party.
(By order of Hon'Ble court)
M.R. MOHAMMAD IRFAN
B.A.L., L.L.B.,
ADVOCATE
High court at Hyderabad
STANDING COUNSEL FOR GHMC
EX STANDING COUNSEL FOR WAKF BOARD
Office at # 16-7-739 to 740,
CHADERGAHT OSMANPURA NEAR
THUMBAY HOSPITAL MALAKPET,
Hyderabad - 500 024, T.S.
Cell NO 9849099506

IN THE COURT OF THE HON'BLE XVII ADDL. SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
I.A. No. 308 OF 2020
IN
O.S . No. 274 OF 2020

Between :-
Mr. MOHAMMED SIRAJUDDIN
and others
.....Plaintiff
And
MOHAMMED QADEERUDDIN
and others
... Defendants

NOTICE

TO,
Sri MOHD FAROOQ, R/o H. No. 16-9-906/7/14, Old Malakepet, Hyderabad.
Sri. MUKRAM, R/o H. No. 16-9-906/1/A, Old Malakepet, Hyderabad.
....DEFENDANT NO 5 AND DEFENDANT NO. 6

Take notice that above said plaintiff has filed suit in above said court SUIT FOR PARTITION against you the same has been posted on 27-02-2023 if any objection regarding the above said suit may approach the above said court by person or by pleader or else the above said matter will heard and decided as ex- party.
(By order of Hon'Ble court)
M.R. MOHAMMAD IRFAN
B.A.L., L.L.B.,
ADVOCATE
High court at Hyderabad
STANDING COUNSEL FOR GHMC
EX STANDING COUNSEL FOR WAKF BOARD
Office at # 16-7-739 to 740,
CHADERGAHT OSMANPURA NEAR
THUMBAY HOSPITAL MALAKPET,
Hyderabad - 500 024, T.S.
Cell NO 9849099506

IN THE COURT OF THE BOMBAY CITY CIVIL COURT AT DINDOSHI BORIVALI DIVISION AT: DINDOSHI.
O.S. N.O 133 of 2022

Between:
M/s. Parekhplast India Lid. Through its Authorised representative Mr. Ravi Shyam Purohit.
...Plaintiff.
AND
M/s. Maestria Paints India Pvt.Ltd & others.
...Defendants.

To,
1).M/s. Maestria paints India Pvt. Ltd. A company duly registered under The provisions of Companies Act, 1956.
2). Mr. Pandu Ranga Vajramestty The Managing Director of M/s. Maestria paits Pvt. Lid. (Email: Pandu@maestriapaints.in)
3).Mr. V.Nageswara Rao The chief Executive Officer, Of M/s. Masteries Paints india Pvt.Ltd. (Email. nageshwar@maestriapaints.in) Main Road, Burdavan Gardens, Chandramoulinagar, Guntur AP - 522 007.
...Defendants No. I to 3.

Please take notice that the Plaintiff have filed Suit for Recovery an amount of Rs.3,03,203.65/- vide C.S.No.133 of 2022, against you in the court of Hon'ble Bombay city civil court at Dindoshi Borivali division at Dindoshi, you are hereby summoned to appear in this court, in person or by a pleader on 08-03-2023 at 11-00. O. clock A.M., along with answer the same, failing which the matter will be decided in accordance of law.
//BY ORDER OF THE COURT//
Vijay P. Kadam
Advocate,
Thane, Maharastra.

IN THE COURT OF THE HON'BLE I JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT : SECUNDERABAD
O.S.No. 899 OF 2021

Between:
M/s CANARA BANK
95b, Pb No.1560,
Park Lane, MG Road, Secunderabad.
...Plaintiff
AND
M/s Hyderabad Foodiez,
Rep by its Prop: Mr. Surya Kiran Seshadri
....Defendant

To,
M/s Hyderabad Foodiez,
Rep by its Prop: Mr. Surya Kiran Seshadri
Age: Major, Occ: Business,
R/o. Sy. No. 185/2, Lothkunta, Main Road, Alwal, Secunderabad-500015.
Also at
H.No. 1-19-130/2, Venkatapuram,
Near Darga, Kotha Basti,
Secunderabad-500015.
Sir's

Take Notice that the Plaintiff Bank, has filed a Suit against you for recovery of amount of Rs.18,30,745.16ps /-. The matter is posted on 04-04-2023, for your appearance make it convenient to appear before the Hon'ble Court personally or through duly instructed counsel to answer the claim at 10.30 AM. Failing which the matter shall be decided on the material available.
//BY THE ORDER OF THE HON'BLE COURT //
M/s Sangeeta Jaiswal,
Advocate,
#12-8-170, Mettuguda, Secunderabad.

స్వీప్ 'రివర్స్' పంచ్

అయోమయంలో ఆస్ట్రేలియా క్రికెటర్లు • స్పిన్‌పై ఏ షాట్ ఆడాలో తెలియని దుస్థితి

'వికెట్‌కు నేరుగా ఆడాలా? వికెట్‌కు అడ్డంగా ఆడాలా?!'.. స్పిన్ బౌలింగ్‌ను ఎదుర్కొనేం దుకు ఆస్ట్రేలియా క్రికెటర్లు కంగారు పడుతున్న సమస్య ఇది. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ అందుకునే అవకాశం ఇప్పటికే కోల్పోయిన కంగారూలు.. వైట్‌వాష్ ప్రమాదం నుంచి తప్పించుకునే మార్గాలు అన్వేషించే పనిలో పడింది. గింగిరాలు తిరిగే బంతితో ఆసీస్‌ను మాయ చేస్తోన్న టీమ్ ఇండియా.. కంగారూ శిబిరంలో కొత్త కంగారు పుట్టించింది. అదే స్వీప్, రివర్స్ స్వీప్ షాట్.

నవతెలంగాణ క్రీడావిభాగం

క్రికెట్‌పై ఓ మోస్తరు అవగాహన ఉన్న వారికి ఇది పెద్ద చిక్కు ప్రశ్న కాదు. నాణ్యమైన స్పిన్‌ను ఎదుర్కొనేందుకు 'స్వీప్' షాట్ మంచి అస్త్రమని ఠక్కున చెప్పేస్తారు. మరి, ఆస్ట్రేలియా క్రికెటర్లకు ఆ సంగతి తెలియదా?!. ఇక్కడే అసలు రహస్యం దాగి ఉంది. తక్కువ బౌన్స్‌తో దూసుకొచ్చే బంతులను (స్పిన్, స్లో బౌలింగ్) ఆడేందుకు స్వీప్ షాట్ అత్యంత సమర్థవంతం. ప్రపంచ క్రికెట్‌లో మహ్మద్ అజహరుద్దీన్, కపిల్ దేవ్, ఏబీ డివిలియర్స్.. ఇలా ఎందరో క్రికెటర్లు స్వీప్ షాట్లతో అద్భుతాలు చేశారు. బౌలర్ల ప్రణాళికలను తలకిందులు చేశారు. బౌలింగ్ జట్టు సారథికి కొత్త సమస్యలను సృష్టించారు. అటువంటి స్వీప్ షాట్ టీమ్ ఇండియాపై పని చేయటం లేదు. ఆస్ట్రేలియా క్రికెటర్లు స్వీప్ షాట్‌ను సమర్థవంతంగా ఆడటం లేదా? లేక టీమ్ ఇండియా స్పిన్నర్ల మాయ ముందు స్వీప్ షాట్ తేలిపోతుందా?!. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో ప్రస్తుతం ఇదే చర్చనీయాంశం.


స్వీప్ షాట్ ఆడుతూ బోల్తా కొట్టిన స్టీవ్ స్మిత్

ఆనందం ఆవిరి

నాలుగు టెస్టుల బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలు రెండు మ్యాచులు ముగిశాయి. జామ్తా, కోట్ల స్పిన్ పిచ్‌లపై మూడు రోజుల్లోనే ఫలితం వచ్చింది. రెండు టెస్టుల్లోనూ ఆస్ట్రేలియా చిత్తుగా ఓడింది. నాగ్‌పూర్ టెస్టులో ఆస్ట్రేలియా క్రికెటర్లు పూర్తిగా చేతులెత్తేశారు. భారత స్పిన్నర్ల మాయకు కంగారూ బ్యాటర్ల వద్ద సమాధానమే కరువైంది. అదే న్యూఢిల్లీ టెస్టులో ఆస్ట్రేలియా శిబిరం నుంచి కాస్త ప్రతిఘటన కనిపించింది. నాగ్‌పూర్ టెస్టులో స్వీప్ షాట్‌ను ఆసీస్ బ్యాటర్లు పెద్దగా ఆడలేదు. కానీ కోట్ల పిచ్‌పై స్వీప్ షాట్‌ను అత్యంత విరివిగా వాడేశారు. అదే ఆ జట్టును నిండా ముంచేసింది!.

న్యూఢిల్లీ టెస్టులో ఆస్ట్రేలియా బ్యాటర్లు ఓ దశలో స్వీప్ షాట్‌తో స్పిన్నర్లపై పైచేయి సాధించినట్టే కనిపించారు. ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా, మార్నస్ లబుషేన్ స్వీప్ షాట్‌తో భారత్‌పై ఎదురుదాడి చేశారు. ఓ దశలో ఆస్ట్రేలియా 27 స్వీప్ షాట్లకు 71 పరుగులు చేసి, కేవలం రెండు వికెట్లే కోల్పోయింది. స్వీప్ షాట్ మంత్ర పని చేయటంతో రవీంద్ర జడేజా 36 బంతుల్లో 31 పరుగులు.. అశ్విన్ ఓవర్‌కు నాలుగు పరుగుల చొప్పున సమర్పించుకున్నారు. స్వీప్ షాట్ ఫలితాలు కనిపిస్తున్న తరుణంలోనే ఆస్ట్రేలియాకు కోలుకోలేని దెబ్బ పడింది. కోట్ల పిచ్‌పై బంతి తక్కువ ఎత్తులో వస్తుండగా.. ఆసీస్ బ్యాటర్లు స్వీప్, రివర్స్ స్వీప్‌పైనే దృష్టి పెట్టారు. ఫలితంగా చివరి 8 వికెట్లను 28 పరుగులకే చేజార్చుకున్నారు. రవీంద్ర జడేజా పడగొట్టిన 7 వికెట్లలో ఏకంగా ఐదు వికెట్లు క్లీన్ బౌల్డ్ కావటం విశేషం. స్వీప్ షాట్‌తో భారత్‌పై పైచేయి సాధించామనే సంతోషం ఆస్ట్రేలియా శిబిరంలో ఎంతోసేపు నిలువలేదు. ఆసీస్ కెప్టెన్ పాట్ కమిన్స్ స్వీప్ షాట్‌పై స్పందించాడు. 'నాగ్‌పూర్ టెస్టులో స్వీప్ షాట్ ఆడాల్సిన రీతిలో ఆడలేదు. న్యూఢిల్లీ టెస్టులో స్వీప్ షాట్‌ను ఆడాల్సిన దానికంటే ఎక్కువగా ఆడారు. అందుకు ఫలితమే రెండు టెస్టుల్లో పరాజయమని' కమిన్స్ పేర్కొన్నాడు.

స్వీప్ 'స్వీట్' కాదు!

న్యూఢిల్లీ టెస్టులో ఆస్ట్రేలియా భారీ తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం దిశగా సాగుతున్న దశలో ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ ఆసీస్‌కు షాక్ ఇచ్చాడు. 74 పరుగుల అర్థ సెంచరీతో భారత్‌ను తొలి ఇన్నింగ్స్ ప్రమాదం నుంచి బయటపడేశాడు. 115 బంతులు ఆడిన అక్షర్ పటేల్ 9 ఫోర్లు, 3 సిక్స్‌లు బాదాడు. రవీంద్ర జడేజా 74 బంతుల్లో 4 ఫోర్లతో 26 పరుగులు సాధించాడు. అయితే, అటు అక్షర్ పటేల్, ఇటు రవీంద్ర జడేజా స్వీప్ షాట్ వైపు వెళ్లలేదు. స్వీప్ షాట్‌పై జడేజాతో మాట్లాడుతూ అక్షర్ ఈ విధంగా అన్నాడు. ' ఈ పిచ్‌పై స్వీప్, రివర్స్ స్వీప్ షాట్ ఆడటం కష్టం. అందుకే నేను ఆ ప్రయత్నం చేయలేదు. అందుకు భిన్నంగా నేను ప్యాడ్ల ముందు బ్యాట్‌ను తీసుకొచ్చి ఆడాను. నేను చివరగా జడేజాతో కలిసి బ్యాటింగ్ చేస్తున్నప్పుడు.. ఆసీస్ బౌలర్లు నా ప్యాడ్లను (ఎల్బీడబ్ల్యూ కోసం) టార్గెట్ చేశారని చెప్పాడు. దీంతో నేను ప్యాడ్లను కాపాడే పనిలో పడ్డాను. మంచి బంతులను గౌరవిస్తూ పరుగులు సాధించాను. ఇటువంటి పిచ్‌పై ఆడుతున్నప్పుడు ఎప్పుడైనా మంచి బంతి వస్తుందనే మైండ్‌సెట్‌తో ఆడాలి. డిఫెన్స్‌పై నమ్మకం ఉంచి, స్పిన్‌పై నేరుగా ఆడేందుకు ప్రయత్నించాను. విరాట్ కోహ్లి, జడేజా భాగస్వామ్యం సైతం స్పిన్‌ను నేరుగా ఆడుతూ సాగింది' అని అక్షర్ అన్నాడు. 'భారత్‌లో, ప్రత్యేకించి ఇటువంటి పిచ్‌లపై ఆడుతున్నప్పుడు స్పిన్నర్ల బాధ్యత మరింత ఎక్కువగా ఉంటుంది. ఆస్ట్రేలియా బ్యాటింగ్ శైలి ఎక్కువగా స్వీప్, రివర్స్ స్వీప్ ఆడేందుకు అనుగుణంగా సాగింది. దీంతో నేడు వికెట్ టు వికెట్ బౌలింగ్ చేశాను. స్వీప్ షాట్ మిస్ అయితే బంతి నేరుగా వికెట్లను గిరాటేసేలా బంతులేశాను. తక్కువ బౌన్స్‌తో దూసుకెళ్లిన బంతులు స్వీప్ షాట్‌ను ఛేదిస్తూ వికెట్లను తగిలాయి' అని రవీంద్ర జడేజా అన్నాడు.

జామ్తా, కోట్ల పిచ్‌పై బంతి మరీ తక్కువ బౌన్స్ అయ్యింది. దీంతో ఇటువంటి పిచ్‌లపై స్వీప్ షాట్ అంత ప్రయోజనకరం కాదు. నాగ్‌పూర్ టెస్టులో స్వీప్ షాట్ ఆడకుండా తప్పు చేసిన ఆస్ట్రేలియా.. న్యూఢిల్లీ టెస్టులో ఎక్కువగా ఆ షాట్‌నే వాడింది. ఏకంగా 9 మంది ఆసీస్ బ్యాటర్లు స్వీప్, రివర్స్ స్వీప్ షాట్ ఆడబోయి వికెట్ కోల్పోయారు. స్వీప్ షాట్‌తో ఆసీస్ బోల్తా కొట్టిన చోట.. స్పిన్‌ను నేరుగా ఎదుర్కొన్న భారత బ్యాటర్లు టెస్టు థ్రిల్లర్‌లో విజయవంతం అయ్యారు. అందుకే, టెస్టు క్రికెట్‌లో స్వీప్ షాటే కాదు.. ఏ షాట్ అయినా పిచ్, పరిస్థితులు, బౌలర్లను బేరీజు వేసుకునే ఆడాల్సి ఉంటుంది. చివరి రెండు టెస్టుల్లోనైనా ఆస్ట్రేలియా ఈ పొరపాటు సరి చేసుకుంటుందా? చూడాలి.

వార్నర్ అవుట్

• గాయంతో స్వదేశానికి పయనం
• టెస్టు సిరీస్‌కు దూరమైన ఓపెనర్



న్యూఢిల్లీ : భారత పర్యటనలో ఆస్ట్రేలియా సమస్యలు రోజు రోజుకు రెట్టింపు అవుతున్నాయి. కెప్టెన్ పాట్ కమిన్స్ కుటుంబ కారణాలతో స్వదేశానికి వెళ్లిపోగా.. పేసర్ జోశ్ హాజెల్‌వుడ్ గాయంతో టెస్టు సిరీస్ నుంచి నిష్క్రమించాడు. తాజాగా, డ్యాషింగ్ ఓపెనర్ డెవిడ్ వార్నర్ సైతం బోర్డర్-గవాస్కర్ ట్రోఫీకి దూరమయ్యాడు. భారత్‌తో రెండో టెస్టులో మహ్మద్ సిరాజ్ బౌన్సర్ డెవిడ్ వార్నర్‌కు బలంగా తగిలింది. కంకషన్‌తో పెవిలియన్‌కు చేరిన డెవిడ్ వార్నర్ స్థానంలో మాట్ రెన్షా ఆడాడు. ఇండోర్‌లో జరగాల్సిన మూడో టెస్టుకు మరో 8 రోజుల సమయం ఉండటంతో వార్నర్ కోలుకుంటాడనే విశ్వాసం ఆసీస్ శిబిరంలో కనిపించింది. డెవిడ్ వార్నర్ ఎడమ చేతి మోచేయికి ఎయిర్‌లైన్ ఫ్రాక్చర్ అయ్యిందని వైద్య నివేదికల్లో తేలింది. దీంతో డెవిడ్ వార్నర్ తదుపరి వైద్య చికిత్స కోసం ఆస్ట్రేలియా బయల్దేరాడు. డెవిడ్ వార్నర్ స్థానంలో ట్రావిశ్ హెడ్ మూడో టెస్టులో ఓపెనర్ అవతారం ఎత్తే అవకాశం కనిపిస్తోంది. కామెరూన్ గ్రీన్, మిచెల్ స్టార్క్‌లు సైతం ఫిట్‌నెస్ సాధించాల్సి ఉంది. మూడో టెస్టుకు ఆస్ట్రేలియా తుది జట్టు నిలిపేందుకు సైతం ఆపసోపాలు పడే పరిస్థితులు కనిపిస్తున్నాయి!.

హైదరాబాద్ తీన్‌మార్

బెంగళూర్‌పై 3-2తో ఘన విజయం



నవతెలంగాణ, హైదరాబాద్ : సొంతగడ్డపై హైదరాబాద్ బ్లాక్ హాక్స్ తీన్‌మార్. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మంగళవారం బెంగళూర్ టార్పెడోస్‌పై 15-13, 14-15, 9-15, 15-10, 15-12తో గెలుపొందిన హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ హ్యాట్రిక్ విజయం సాధించింది. కెప్టెన్ గురు ప్రశాంత్ 20 పాయింట్లతో చెలరేగగా.. డిఫెండర్ ట్రెంట్ ఒడియ 10 పాయింట్లతో రాణించాడు. తొలి సెట్లో నెగ్గిన హైదరాబాద్.. ఒత్తిడికి తలొగ్గి తర్వాత వరుసగా రెండు సెట్లలో పరాజయం పాలైంది. చివరి రెండు సెట్లను అద్భుతంగా నెగ్గిన హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ సొంతగడ్డ సీజన్‌ను ఓటమి లేకుండా ముగించింది. హైదరాబాద్‌కు ఇది ఓవరాల్‌గా నాల్గో విజయం కాగా, పాయింట్ల పట్టికలో హైదరాబాద్ నాల్గో స్థానానికి చేరుకుంది. హైదరాబాద్, బెంగళూర్ మ్యాచ్‌కు సినీ నటులు విజయ్ దేవరకొండ, ఆనంద్ దేవరకొండ సహా దర్శకులు తరుణ్ భాస్కర్, అనుదీప్‌లు హాజరయ్యారు.

స్పందన బాగుంది!

• పీవీఎల్‌తో భారత వాలీబాల్‌కు లబ్ది
• పీవీఎల్ సీఈవో జో భట్టాచార్య



నవతెలంగాణ-హైదరాబాద్ : ప్రైమ్ వాలీబాల్ లీగ్ (పీవీఎల్) సీజన్2కు అభిమానుల్లో స్పందన బ్రహ్మాండంగా ఉందని లీగ్ సీఈవో జో భట్టాచార్య అన్నారు. భారత వాలీబాల్‌కు ప్రైమ్ వాలీబాల్ దీర్ఘకాలంలో గొప్ప లబ్ది చేకూర్చుతుందని ఆయన తెలిపారు. ప్రైమ్ వాలీబాలీగ్ హైదరాబాద్ అంచె మ్యాచులు మంగళవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా జో భట్టాచార్య మీడియాతో మాట్లాడారు. 'ఈ సీజన్‌లో అతిపెద్ద సానుకూలత యువ ఆటగాళ్లు తెరపైకి వచ్చారు. ఇది భారత వాలీబాల్‌కు భవిష్యత్‌లో లాభం చేకూర్చుతుంది. ఈ ఏడాది మ్యాచులకు అభిమానులకు అనుమతించారు. బెంగళూర్, హైదరాబాద్ అంచె మ్యాచులకు అభిమానుల నుంచి స్పందన బాగుంది. నిర్వహణ పరంగా ఈ ఏడాది మరింత కష్టమైనా.. అభిమానుల స్పందనతో సంతోషంగా ఉంది. గత ఏడాదితో పోల్చితే సాంకేతికంగా, వ్యూహాత్మకంగా సన్నద్ధమయ్యేందుకు జట్లకు ఎక్కువ సమయం లభించింది. సీజన్‌లో చాలా మ్యాచుల్లో భారత ఆటగాళ్లు విదేశీ స్టార్ ఆటగాళ్లను సబ్‌స్టిట్యూట్ చేశారు. ఇక టెలివిజన్, ఓటీటీల్లో వీక్షణలు ఆకర్షణీయంగా ఉన్నాయి. ఆటగాళ్ల నుంచి, జట్ల యాజమానుల నుంచి ఫీడ్‌బ్యాక్ ఉత్సాహభరితంగా ఉంది. లీగ్‌ను ముందుకు తీసుకెళ్లటంపై అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ప్రైమ్ వాలీబాల్ లీగ్ విజేత ప్రపం క్లబ్ చాంపియన్‌షిప్స్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించనుంది. ఇది అందరూ సంతోషించాల్సిన విషయం' అని జో భట్టాచార్య తెలిపారు.

త్వరలో మహిళల లీగ్! : ప్రస్తుతం ప్రసారదా రుతో మూడేండ్ల ఒప్పందం ఉంది. వచ్చే ఏడాది లీగ్‌ను మరో స్థాయిలో నిర్వహించేందుకు ప్రణాళి కలు ఉన్నాయి. మహిళల వాలీబాల్ లీగ్‌తో పాటు బీచ్ వాలీబాల్ లీగ్ నిర్వహణ ఆలోచనలు సైతం ఉన్నాయి. అయితే ఇప్పటికప్పుడు ఇవి పట్టాలెక్కకపోయినా.. రానున్న కాలంలో కచ్చితంగా మహిళల వాలీబాల్ లీగ్, బీచ్ వాలీబాల్ లీగ్ కార్యరూపం దాల్చుతాయని భట్టాచార్య విశ్వాసం వెలిబుచ్చారు.

నవచిత్రం

సార్.. గొప్ప చిత్రం : ఆర్.నారాయణమూర్తి


వెంకీ అట్లూరి, సంయుక్త మీనన్, సూర్యదేవర నాగవంశీ

ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా తెలుగు, తమిళ భాషల్లో నిర్మించిన ద్విభాషా చిత్రం 'సార్'(వాతి).
శ్రీకర స్టూడియోస్ సమర్పణలో రూపొందిన ఈ చిత్రానికి సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మాతలు. కోలీవుడ్ స్టార్ ధనుష్, సంయుక్త మీనన్ జంటగా నటించిన ఈ చిత్రానికి వెంకీ అట్లూరి దర్శకత్వం వహించారు.
సముద్రఖని, సాయి కుమార్, తనికెళ్ళ భరణి ముఖ్య పాత్రలు పోషించిన ఈ చిత్రంలో హ్యాండ్సమ్ హీరో సుమంత్ అతిథి పాత్రలో కనువిందు చేశారు. శివరాత్రి కానుకగా ఈనెల 17న భారీస్థాయిలో థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం విమర్శకుల ప్రశంసలతో పాటు ప్రేక్షకుల మెప్పు పొందుతోంది. తాజాగా చిత్ర బృందం విజయోత్సవ సభను నిర్వహించి తమ సంతోషాన్ని పంచుకుంది.
ఈ సందర్భంగా దర్శక, నిర్మాత, నటుడు ఆర్.నారాయణమూర్తి మాట్లాడుతూ, 'గుండెలకు హత్తుకునేలా సినిమా ఉంటే సూపర్ హిట్ చేస్తామని మరోసారి ప్రేక్షకులు నిరూపించారు. ఇంత మంచి సినిమా తీసిన దర్శకుడికి నా అభినందనలు. ఇలాంటి సినిమాలు తీయడం ఆశామాషి కాదు. దానికి గుండె ధైర్యం కావాలి' అని తెలిపారు.

మంచి ఫీల్ గుడ్ సినిమా


శశిధర్ చావలి

విజయనిర్మల మనవడు శరణ్ కుమార్ (నరేశ్ కజిన్ రాజ్‌కుమార్ కొడుకు) హీరోగా, శశిధర్ చావలి దర్శకత్వంలో తెరకెక్కిన యూత్ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'మిస్టర్ కింగ్'. హన్విక క్రియేషన్ బ్యానర్ బి.ఎన్.రావు నిర్మించారు. యశ్విక నిష్కల, ఊర్వీ సింగ్ కథానాయికలుగా నటించారు.
ఈ నెల 24న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వస్తున్న నేపథ్యంలో దర్శకుడు శశిధర్ చావలి మీడియాతో మాట్లాడుతూ, "'నా ఇష్టం' సినిమాతో సహాయ దర్శకుడిగా నా సినీ ప్రయాణం మొదలుపెట్టాను. అలాగే 'బాహుబలి పార్ట్ 1'కి ఎడిటింగ్ డిపార్ట్‌మెంట్ లో పని చేశాను. తర్వాత విరించితో కలసి 'మజ్ను' సినిమాకి పని చేశాను. మిస్టర్ కింగ్.. మంచి క్యారెక్టర్ ఉన్న ఓ కుర్రాడి ప్రయాణం. ప్రేమకు సంబంధించిన కథ ఇది. తనకి తప్పు చేయడం రాదు. నమ్మిన దానిపై నిలబడతాడు. తన ప్రేమ ఎలా వుంటుంది?, తను పడే కష్టం ఎలా వుంటుంది?, చుట్టూ ఎలాంటి పరిస్థితులు ఉంటాయి?, వీటిని బేస్ చేసుకొని రాసి కథ ఇది. నేను రాసుకున్న పాత్రకు శరణ్ కుమార్ యాప్ట్ అనిపించారు. ఈ పాత్రని తను చాలా చక్కగా చేశారు. నిర్మాత బిఎన్ రావుకి కథ చాలా నచ్చింది. ఫాదర్, డాటర్ ఎమోషన్స్ కూడా ఉంటాయి. క్లైమాక్స్ అందరినీ హత్తుకుంటుంది. మంచి ఫీల్ గుడ్ ఫిల్మ్ సినిమా చూశామనే ఆనందంతో ప్రేక్షకులు బయటికి వస్తారు' అని చెప్పారు.

ప్రేక్షకుల్ని మెప్పించే మెకానిక్


మణి సాయి తేజ, దిల్‌రాజు


మణి సాయి తేజ టైటిల్ రోల్ ప్లే చేస్తున్న చిత్రం 'మెకానిక్'. ఈ చిత్ర మోషన్ పోస్టర్‌ను నిర్మాత దిల్ రాజు విడుదల చేశారు. ఎంతో బిజీ షెడ్యూల్‌లో ఉండి కూడా తన విలువైన సమయాన్ని కేటాయించి తమ చిత్ర మోషన్ పోస్టర్‌ను రిలీజ్ చేసిన దిల్ రాజుకు దర్శక, నిర్మాతలు కృతజ్ఞతలు తెలిపారు.
టేనా శ్రీ క్రియేషన్స్ పతాకంపై మున్నా (ఎమ్.నాగ మునెయ్య) నిర్మాతగా, కొండ్రాసి ఉపేందర్ - నందిపాటి శ్రీధర్ రెడ్డి సహ నిర్మాతలుగా రూపొందుతున్న చిత్రమిది. 'ట్రబుల్ షుటర్' అన్నది ట్యాగ్ లైన్. ఈ చిత్రం ద్వారా ముని సహేకర దర్శకుడిగా పరిచయమవుతున్నారు. కంప్లీట్ కమర్షియల్ ఎలిమెంట్స్‌తో గ్రామీణ ప్రాంతంలో జరిగే ఒక బర్నింగ్ ప్రాబ్లెం నేపథ్యంతో, వినోదానికి పెద్ద పీట వేస్తూ సందేశాత్మకంగా తెరకెక్కుతోంది. మణి సాయి తేజ సరసన రేఖ నిరోషా హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రం చిత్రీకరణ కార్యక్రమాలు పూర్తి చేసుకుని, పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుపుకుంటూ విడుదలకు సిద్ధమవుతోంది.

ప్రేక్షకులకు కృతజ్ఞతలు


బన్నీవాసు, కిరణ్ అబ్బవరం, కశ్మీర పర్దేశీ

అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ జీఏ2 పిక్చర్స్ బ్యానర్ పై తెరకెక్కిన సినిమా 'వినరో భాగ్యము విష్ణు కథ'. కిరణ్ అబ్బవరం హీరోగా, కశ్మీర పర్దేశీ హీరోయిన్‌గా జీఏ 2 పిక్చర్స్ బ్యానర్లో వచ్చిన ఈ సినిమా థియేటర్లో విజయవంతంగా ప్రదర్శించబడుతోంది. ఈ సందర్భంగా నిర్మాత బన్నీ వాసు మాట్లాడుతూ,'నేను తీసిన అన్ని సినిమాల్లోకెల్లా త్వరగా బ్రేక్ ఈవెన్ అయింది. నాన్ లీనియర్ స్క్రీన్ ప్లేతో సినిమా తీయాలని, కొత్తగా డైరెక్ట్ చేయాలని వచ్చే వారికి ధైర్యాన్ని ఇవ్వాలనే ఉద్దేశంతోనే ఈ సినిమాను తీశాం' అని చెప్పారు.

ఎడిటర్ కృష్ణారావు కన్నుమూత


జి.జి.కృష్ణారావు

వరుస మరణాలతో విషాదంలో ఉన్న తెలుగు చిత్ర సీమను ప్రముఖ ఎడిటర్ జి.జి.కృష్ణారావు మృతి రూపంలో మరింత విషాదంలోకి నెట్టింది. 300 పైగా చిత్రాలకు ఎడిటర్‌గా పనిచేసి ఎందరెందరో శిష్యులను తెలుగు చిత్ర పరిశ్రమకు అందించిన జి.జి.కృష్ణారావు (87) మంగళవారం బెంగళూరులోని ఆయన స్వగృహంలో తుది శ్వాస విడిచారు.
ఆదుర్తి సుబ్బారావు, కళాతపస్వి కె. విశ్వనాథ్, దర్శక రత్న డాక్టర్ దాసరి నారాయణరావు, జంధ్యాల వంటి ప్రముఖ దర్శకుల చిత్రాలకు ఎడిటర్‌గా పనిచేసి, మూడుసార్లు ఉత్తమ ఎడిటర్‌గా నంది అవార్డు అందుకున్న కృష్ణారావు మరణం పట్ల తెలుగు ఫిలిం ఎడిటర్స్ అసోసియేషన్ తీవ్ర సంతాపాన్ని ప్రకటించింది.
'నేటితరం ఎడిటర్స్‌లో చాలామంది ప్రముఖులు ఆయన శిష్యులే. ఎడిటింగ్ శాఖకు ఎనలేని గౌరవాన్ని తెచ్చిన ప్రముఖులలో జి.జి. కృష్ణారావు గారు ఒకరు. ఆయన మరణంతో తెలుగు ఫిలిం ఎడిటర్స్ శాఖ ఒక పెద్ద దిక్కును కోల్పోయింది' అంటూ సంతాప తీర్మానంలో తెలిపారు.
'శంకరాభరణం', 'సాగరసంగమం', 'సర్దార్ పాపారాయుడు', 'స్వాతిముత్యం', 'శుభలేఖ', 'బొబ్బిలిపులి', 'సీతామహాలక్ష్మి', 'శృతిలయలు', 'ముద్దమందారం', 'నాలుగు స్తంభాలాట', 'సిరివెన్నెల', 'శుభసంకల్పం', 'స్వరాభిషేకం', 'శ్రీరామాంజనేయం' వంటి తదితర ఎన్నో సూపర్‌హిట్ చిత్రాలకు కృష్ణారావు ఎడిటింగ్ ప్రతిభ ప్రధాన ఆకర్షణగా నిలిచింది.

పక్కా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్


ఎస్వీకృష్ణారెడ్డి, రాజేంద్రప్రసాద్, మీనా, అచ్చిరెడ్డి, కోనేరు కల్పన

దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి తాజాగా తెరకెక్కిస్తున్న చిత్రం 'ఆర్గానిక్ మామ - హైబ్రిడ్ అల్లుడు'. రాజేంద్ర ప్రసాద్, మీనా ప్రధాన పాత్రల్లో కె. అచ్చిరెడ్డి సమర్పణలో అమ్ము క్రియేషన్స్, కల్పన చిత్ర పతాకంపై శ్రీమతి కోనేరు కల్పన నిర్మిస్తున్న ఈ చిత్రంలో బిగ్‌బాస్ ఫేం సోహెల్, మృణాళిని హీరో, హీరోయిన్‌లుగా నటిస్తున్నారు. మార్చిలో విడుదలకు రెడీ అవుతున్న ఈ సినిమాకు సంబంధించి పలు విశేషాలను యూనిట్ మీడియాతో పంచుకుంది.
ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ,'ఫ్యామిలీ ఆడియెన్స్‌తో పాటు అందరినీ అలరించే చిత్రాలతో విజయవిహారం చేసిన ఎస్.వి.కృష్ణారెడ్డి, నేను, అచ్చిరెడ్డి మళ్లీ ఇంతకాలం తర్వాత కల్పన గారి నిర్మాణంలో ఈ చిత్రంతో మరో విజయ విహారానికి సిద్ధం అవుతున్నాం. ఒకప్పుడు ఇంటిల్లిపాదీ చూసే సంస్కారవంతమైన సినిమాలు చేసిన మేము.. ఈ సినిమాను కూడా అంతే సంస్కారవంతమైన కేటగిరీ సినిమాగా రూపొందించి ప్రేక్షకుల ముందుకు వస్తున్నాం. ఇది వంద శాతం ఫ్యామిలీ ఎంటర్‌టైనర్' అని తెలిపారు.
"వినోదం' తర్వాత నేను చేసిన కంప్లీట్ కామెడీ మూవీ ఇది. నాకు చాలా సంతృప్తినిచ్చిన సినిమా కూడా. వినోదానికి, మంచి డైలాగ్స్‌కి స్కోప్ ఉన్న కథ. మీకు నచ్చే అన్ని అంశాలనూ పుష్కలంగా ఏర్చి కూర్చిన సినిమా ఇది' అని దర్శకులు ఎస్వీ కృష్ణారెడ్డి అన్నారు. సమర్పకుడు కె. అచ్చిరెడ్డి మాట్లాడుతూ,'సినిమా బాగా వచ్చింది. ఇదొక మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. కృష్ణారెడ్డి గత చిత్రాల్లోని మ్యాజిక్‌తో పాటు మంచి మెసేజ్ ఉన్న స్క్రిప్ట్ ఇది' అని చెప్పారు.

ఆద్యంతం వినోదభరితం


పావని, తిరువీర్

యువ కథానాయకుడు తిరువీర్, రూపక్ రోనాల్డ్‌సన్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా 'పరేషాన్'. ఈ హిలేరియస్ ఎంటర్‌టైనర్‌ని వాల్తేరు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ మొత్తం పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధమవుతోంది. మంగళవారం ఈ చిత్ర టీజర్‌ను విడుదల చేసి ప్రమోషన్స్‌ను స్టార్ట్ చేశారు మేకర్స్.
ఈ సందర్భంగా తీరు వీర్ మాట్లాడుతూ,'ఈ సినిమా చాలా సహజంగా ఉంటుంది. ఈ సినిమా లాస్ట్ బాల్ స్టేజ్‌లో వుంది. సిక్స్ కొడతామనే నమ్మకం ఉంది' అని అన్నారు.
'ఒక ప్రాజెక్ట్ చేసినపుడు పేరు కోసం, డబ్బు కోసం చేస్తారు. కానీ సినిమా కోసం చేసిన సినిమా పరేషాన్' అని దర్శకుడు రూపక్ చెప్పారు. వాల్తేరు ప్రొడక్షన్స్ నిర్మాతలు మాట్లాడుతూ,'టీజర్‌కి అద్భుతమైన స్పందన వచ్చింది. ఇది జనం సినిమా. ఈ సినిమాని ప్రేక్షకులకి చూపించడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం. ఇది యూనిక్ ఫిల్మ్ ఫిల్మ్ మేకింగ్ గ్రామర్‌ని కొంచెం కొత్తగా ప్రజంట్ చేసి, కొంత సౌండ్, విజువల్స్‌తో చేసిన సినిమా ఇది' అని అన్నారు.

మానవ సంబంధాలకు ప్రతీకగా రిచి గాడి పెళ్లి


దర్శకుడు హరీష్‌శంకర్‌తో 'రిచిగాడి పెళ్లి' చిత్ర బృందం

కె.ఎస్.ఫిల్మ్ వర్క్స్ బ్యానర్ పై తెరకెక్కుతున్న చిత్రం 'రిచి గాడి పెళ్లి'. ఈ చిత్రం ఇటీవలే చిత్రీకరణ పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధంగా ఉంది. నవీన్ నేని, ప్రణీత పట్నాయక్ ప్రధాన తారాగణంగా కెఎస్ హేమరాజ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. తాజాగా ఈ చిత్ర ట్రైలర్‌ను హరీష్ శంకర్ లాంచ్ చేశారు.
చిన్నప్పుడు బల్లల మీద ఆడుకున్న చిన్న చిన్న ఆటలను ఆధారంగా చేసుకుని తీసిన సినిమా అని, ఆ చిన్న ఆటల వల్ల వాళ్ళ జీవితాలు ఎలా మలుపులు తిరిగాయనేదే ఈ సినిమా కథాంశమని ట్రైలర్ చెప్పకనే చెబుతోంది. ఈ సందర్భంగా దర్శకుడు కె యస్ హేమరాజ్ మాట్లాడుతూ, 'ఇది మానవ సంబంధాలకు అద్దంపట్టే కథ. ప్రతి పాత్రలో వేరియేషన్స్ ఉండేలా డిజైన్ చేశాం. విడుదలైన ట్రైలర్‌కి మంచి స్పందన లభిస్తుంది. త్వరలోనే సినిమా రిలీజ్ డేట్‌ని ఎనౌన్స్ చేస్తాం' అని తెలిపారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

భాషా పండితుల సస్పెండ్ ఉత్తర్వులను రద్దు చేయాలి

- ప్రమోషన్ల సమస్యను పరిష్కరించాలి: సీఎం కేసీఆర్‌కు బండి లేఖ

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

భాషా పండితులను సస్పెండ్ చేస్తూ జారీ చేసిన ఉత్తర్వులను రద్దుచేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్‌కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న భాషా పండితుల ప్రమోషన్ల సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరారు. మంగళవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 8,500 మంది భాషా పండితులు 22 ఏండ్లుగా సర్వీసులో ఉన్నా ప్రమోషన్లు ఇవ్వకపోవడం దారుణమని తెలిపారు. వారంతా ఇంకా ఎస్జీటీలుగానే కొనసాగుతుండటం బాధాకరమని పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం ప్రాథమికోన్నత తరగతుల వరకే బోధించాల్సి ఉన్నప్పటికీ వారితో 9,10 తరగతులకు కూడా క్లాసులు చెప్పించడం అన్యాయమని పేర్కొన్నారు. సమస్యలు పరిష్కరించకుండా వారిపై కక్షసాధింపు చర్యలకు పాల్పడటం అన్యాయమని తెలిపారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా భాషా పండితులకిచ్చే కానుక ఇదేనా? అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు ఒకటో తేదీనే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఒఎన్‌డీసీతో వ్యాపారం ద్వారా కీలక మార్పులు

- జయేష్ రంజన్

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

ఒఎన్‌డీసీతో డిజిటల్ వ్యాపారం లో కీలకమైన మార్పులు జరగబోతున్నాయని పరిశ్రమలు ఐటీశాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ తెలి పారు. మంగళవారం హైదరాబాద్ రెడ్‌హిల్స్‌లోని ఎఫ్‌టీసీసీఐ కార్యాల యంలో 'మీ వ్యాపారాన్ని వృద్ధిలోకి తీసుకుపోవడంలో ఒఎన్‌డీసీ (ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్) ఉప యోగపడుతుంది....' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సంద ర్భంగా జయేష్ రంజన్ మాట్లాడు తూ ఒఎన్‌డీసీ విజయానికి కాంచీ పురం చీరల అమ్మకమే ఉత్తమ ఉదా హరణ అని తెలిపారు. కేరళ రాష్ట్రం ఆన్‌లైన్ స్టోర్స్ కు పూర్తిగా సహకరి స్తున్నదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఓఎన్ డీసీ ప్రారంభించడాని కంటే ముందే తెలంగాణ గ్లోబల్ లింకర్‌ను ప్రారంభించామనీ, 12 వేల మధ్య చిన్న, సూక్ష్మ తరహా పరిశ్రమలు ఇందులో భాగస్వాములయ్యాయని తెలిపారు. ఈ రిటైల్ మార్కెట్ భారతదేశంలో 4.3 శాతముండగా, చైనా 25 శాతం, దక్షిణ కొరియాలో 26 శాతం, యుకెలో 23 శాతంతో ఉ న్నాయని ఒఎన్‌డీసీ బిజినెస్ ఆఫీ సర్ శిరీష్ జోషి తెలిపారు. ప్రపంచ వ్యా ప్తం ఓగా ఒఎన్ డీసీకి ప్రత్యామ్నా యం లేదని స్పష్టం చేశారు. గ్లోబల్ లింకర్ డైరెక్టర్ మాళవిక జగ్గి మాట్లా డుతూ వ్యాపారస్తులు ఎవరైనా సరే గ్లోబల్ లింకర్ నెట్‌వర్క్‌లో 10 నిమి షాల్లో తమ కేటలాగ్‌ను అప్‌లోడ్ చే సి చేరొచ్చని తెలిపారు. భారత పరి శ్రమల శాఖ ప్రత్యేకాధికారి విత్సల మిశ్రా మాట్లాడుతూ ప్రపంచ ఇ–కా మర్స్‌లో భారతదేశం 1.5 శాతం వాటా కలిగి ఉందనీ, 2030 నాటికి ఇది 2 శాతానికి పెరుగుతుందని ఆ శాభావం వ్యక్తం చేశారు. ఎఫ్‌టీసీసీఐ అధ్యక్షులు అనిల్ అగర్వాల్, ఎఫ్‌టీసీసీఐ ఐసీటీ కమిటీ సీఈవో కాయతీ నర్వానే పాల్గొన్నారు.

వేగంగా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ పునరాభివృద్ధి పనులు

నవతెలంగాణ–హైదరాబాద్‌బ్యూరో

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధిలో భాగంగా చేపట్టిన టోపోగ్రఫీ (స్థలాకతి) సర్వే, భూసార పరీక్షలు పూర్తయ్యాయి. ప్రయాణీకుల సేవలకు ఎలాంటి అంతరాయం లేకుండా ప్రధాన భవనాన్నీ, తాత్కాలిక కార్యాలయాల ఏర్పాటు పనులు వేగంగా జరుగుతున్నాయని దక్షిణ మధ్య రైల్వే మంగళవారంనాడొక పత్రికా ప్రకటనలో తెలిపింది. అలాగే కొత్త ఆర్‌పీఎఫ్ భవన నిర్మాణం కోసం పునాది పనులు ప్రారంభమయ్యాయి. కొత్తగా రాబోతున్న ఉత్తర టెర్మినల్, దక్షిణ టెర్మినల్, మల్టీ లెవల్ కార్ పార్కింగ్, టూ లెవల్ స్కై కాన్కోర్స్, ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణాలకు సంబంధించిన ప్రణాళికల్ని కాంట్రాక్టర్ సమర్పించారు. వచ్చే 40 ఏండ్లలో ప్రయాణికుల అవసరాలను తీర్చే విధంగా స్టేషన్ భవనాన్ని నిర్మిస్తున్నారు. స్టేషన్‌లో ప్రయాణీకుల నీటి అవసరాలను తీర్చడానికి 16 లక్షల లీటర్ల సామర్థ్యంతో వాటర్ ట్యాంకులు నిర్మిస్తున్నారు. దీనికోసం భూగర్భ ట్యాంకులు, ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణానికి స్థలాలు గుర్తించారు. కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ రూ.700 కోట్లు వ్యయంతో ఈ నిర్మాణ పనుల్ని చేపడుతున్న విషయం తెలిసిందే. 2025 అక్టోబర్ నాటికి ఈ ప్రాజెక్ట్ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

కొత్తూరులో హైటెక్ వ్యభిచార ముఠా గుట్టు రట్టు

నవతెలంగాణ–కొత్తూరు

రంగారెడ్డి జిల్లా కొత్తూరు మున్సిపాలిటీ కేంద్రంలోని వింటేజ్ క్లాసిక్ వెంచర్‌లోని ఫామ్‌హౌజ్‌లో సోమవారం అర్ధరాత్రి పోలీసులు హైటెక్ వ్యభిచార ముఠా గుట్టును రట్టు చేశారు. యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ యూనిట్ (ఏటీహెచ్‌యూ), స్థానిక పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఫామ్‌హౌస్‌పై దాడి చేశారు. ఈ ఘటనలో యువతితో పాటు ఐదుగురు విటులను అరెస్ట్ చేశారు. వారిని కొత్తూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. స్థానికులు, కొత్తూరు సీఐ బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం.. మహేశ్వరం మండలం సుభాన్‌పూర్ గ్రామానికి చెందిన బొల్లు శ్రీకాంత్, పెద్ద తండాకు చెందిన పాత్లావత్ రాజు, చిన్న తూప్రా గ్రామానికి చెందిన సంకటి నాగరాజు, మన్సాన్‌పల్లి గ్రామానికి చెందిన పెండ్లిమడుగు నవీన్, నల్లచెరువు తండాకు చెందిన దస్నుల రవిలు వెస్ట్ బెంగాల్ రాష్ట్రానికి చెందిన ఒక యువతిని ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్నారు. ఆమెను కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని వింటేజ్ క్లాసిక్ వెంచర్‌లోని ఫామ్‌హౌస్‌లోకి తీసుకొచ్చారు. అక్కడ అసాంఘిక కార్యక్రమాలు జరుగుతుండగా సోమవా రం మధ్య రాత్రి సుమారు రెండు గంటల ప్రాంతంలో ఫామ్‌హౌస్‌పై పోలీసు లు దాడి చేశారు. వారిని అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వీరి నుంచి మూడు కార్లు, 9 సెల్ ఫోన్లు, రూ.16 వేల నగదుతో పాటు 20 కండో మ్ ప్యాకెట్లను సైతం స్వాధీనం చేసుకున్నారు. మరో ముగ్గురు వ్యభిచార ముఠా నిర్వాహకులు పరారీలో ఉన్నారు. నిందితులను రిమాండ్‌కు తరలిం చారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

పోలీసుల ప్రతిభను డ్యూటీ మీట్‌లు ఇనుమడింప చేస్తాయి

- డీజీపీ అంజనీకుమార్

నవతెలంగాణ–ప్రత్యేక ప్రతినిధి

ప్రతి ఏటా జరిగే ఆల్ ఇండియా పోలీసు డ్యూటీమీట్‌లు పోలీసుల ప్రతభకు మరింత వన్నెను చేకూరుస్తాయని రాష్ట్ర డీజీపీ అంజనీకుమార్ అన్నారు. మంగళవారం తన కార్యాలయంలో 66 భూపాల్‌లో జరిగిన 66వ ఆల్ ఇండియా పోలీసు డ్యూటీ మీట్‌లో వివిధ పతకాలను సాధించిన రాష్ట్ర పోలీసు అధికారులను డీజీపీ సన్మానించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర పోలీసు డ్యూటీమీట్‌ను కరోనా కారణంగా నిర్వహించలేకపోయామని అయితే ఆల్ ఇండియా పోలీసు డ్యూటీ మీట్‌లో రాష్ట్ర పోలీసులు వివిధ పోటీల్లో మంచి ప్రతిభను కనబరిచారని ఆయన ప్రశంసించారు. ముఖ్యంగా డ్యూటీమీట్‌లలో రాష్ట్ర పోలీసులు ప్రతి ఏడాది మంచి ప్రతిభను కనబరించి అవార్డులు, పతకాలను సాధిస్తున్నారనీ, అది మునుముందు మరింతగా ఇనుమడింప చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా పోలీసు డ్యూటీ మీట్‌లో పతకాలు సాధించిన సైంటిఫిక్ ఏయిడ్స్ టు ఇన్వెస్టిగేషన్‌లో బంగారు పతకాన్ని సాధించిన ఎల్‌బీనగర్ ఇన్‌స్పెక్టర్ ఎ.మన్ మోహన్, కంప్యూటర్ అవేర్ నెస్, ప్రోగ్రామింగ్‌లో వెండి పతకాన్ని సాధించిన ఎస్‌బీ ఎస్‌ఐ బి. వెంకటేష్, ఇదే విభాగంలో సీఐ సెల్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ విజయ్‌కు వెండి పతకం లభించడంతో వారిని అధికారులు అభినందించారు. పలురంగాల్లో బహుమతులు పొందిన బాలనగర్ కానిస్టేబుల్ ఎ. అనీల్‌కుమార్, జి.తిరుపతి, జి.రామకృష్ణలను కూడా డీజీపీ, ఇతర సీనియర్ పోలీసు అధికారులు సన్మానించి, అభినందించారు.

సాగునీరు అందించి..

ఎండిపోతున్న పంటలను కాపాడాలి

పురుగుమందు డబ్బాలతో అన్నదాతల ఆందోళన

- చేతులెత్తేసిన నీటిపారుదలశాఖ అధికారులు



నవతెలంగాణ – బోనకల్/ వెల్గటూర్


సాగునీరు అందించి ఎండిపోతున్న పంటలను కాపాడాలంటూ ఖమ్మం, కరీంనగర్ జిల్లాల్లో మంగళవారం రైతులు ఆందోళన చేపట్టారు. ఖమ్మం జిల్లా బోనకల్, మధిర మండలాల్లోని ఏడు గ్రామాల అన్నదాతలు పురుగుమందు డబ్బాలు చేత పట్టుకొని వైరా– జగ్గయ్యపేట ప్రధాన రహదారిపై వత్సవాయి– బోనకల్ గ్రామాల మధ్య ఆందోళనకు దిగారు. మధిర మండలం అల్లినగరం, మడుపల్లి, బయ్యారం, దేశినేనిపాలెం, ఇల్లూరు, రాయపట్నం, బోనకల్ మండల పరిధిలోని మోటమర్రి గ్రామాలకు చెందిన సుమారు 200 మంది రైతులు ఎండి పోయిన మిర్చి చెట్లను, పురుగుమందు డబ్బాలను తీసుకొని ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా రైతులు శాఖమూరి కోటేశ్వరరావు, సూర్యదేవర సాంబశివరావు మాట్లాడుతూ.. ఈ గ్రామాల్లో మొత్తం 7 వేల ఎకరాల్లో మొక్కజొన్న, వరి, మిర్చి పంటలను సాగుచేసినట్టు తెలిపారు. అధికారులతో మాట్లాడితే వెంటనే నీటిని సరఫరా చేస్తామని సమాధానం చెప్తారని ఆ తర్వాత అధికారులు ఇచ్చిన హామీ కూడా అమలు చేయడం లేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జనవరి 14న నీటిని విడుదల చేసి 22 వరకు ఇచ్చారని, జనవరి 29న నీటిని విడుదల చేసి ఫిబ్రవరి 4 వరకు ఇచ్చారని, ఫిబ్రవరి 12న నీటిని విడుదల చేసి 18 వరకు ఇచ్చారని, ఈ సమయంలో కూడా ఏనాడూ సాగర్ నీరు సక్రమంగా రాలేదని రైతులు తెలిపారు. ఆ తర్వాత నీటిని పూర్తిగా బంద్ చేశారని తెలిపారు. రెండు నెలల కాలంలో కేవలం 20 రోజులు మాత్రమే దాములూరు మేజర్‌కు సాగర్ నీటిని విడుదల చేశారన్నారు. 20 రోజుల్లో పంటలన్నీ ఎలా తడుస్తాయని ప్రశ్నించారు. ఆందోళన సమయంలో నీటిపారుదల శాఖ అధికారులతో రైతులు ఫోన్లో మాట్లాడి సమస్యను వివరించారు.

కానీ వారు స్పష్టమైన సమాధానం చెప్పకుండా చేతులెత్తేయటం విశేషం. బోనకల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని రైతులతో చర్చలు జరిపారు. దాంతో రైతులు తమకు స్పష్టమైన హామీ ఇస్తేనే ఆందోళన విరమిస్తామని స్పష్టం చేశారు ఎట్టకేలకు మూడు గంటల అనంతరం రైతులు ఆందోళన విరమిం చారు. కార్యక్రమంలో రైతులు పాటిబండ్ల గిరిబాబు, చంపసాల గోపాలరావు, ధరావత్ చిట్టిబాబు, మర్రి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం ఉండెడ ఎక్స్ రోడ్డు వద్ద మూడు గ్రామాల రైతులు రాజారాంపల్లి బసంత్ నగర్ రోడ్డుపై, రాస్తారోకో చేపట్టి ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. వందల ఎకరాల్లో కష్టించి సాగు చేసిన పంట పొలాలు నోటికొచ్చే దశలో ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టు కోసం తాము భూములను దానం చేస్తే చివరికి మాకు ఉన్న భూములకు ప్రభుత్వం సాగునీరు అందించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.

ఎల్లంపల్లి పంపు హౌస్ కోసం అండర్ గ్రౌండ్ నిర్మాణాలు చేపట్టి ఎస్సారెస్పీ డి83 మెయిన్‌కి అనుసంధానంగా ఉన్న కాలువను పూడ్చివేసి సాగునీరు సరఫరాకు తీవ్ర ఆటంకాన్ని కలిగిస్తున్నారని విమర్శించారు. ఎల్లంపల్లి పంపు హౌస్‌లను స్టార్ట్ చేసి ఎయిర్ వాల్వ్‌ల ద్వారా సాగునీరు అందించి పంట పొలాలను రక్షించాలని అధికారులను వేడుకొన్నారు. ప్రభుత్వం స్పందించ కుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టనున్నట్టు హెచ్చరించారు.

26/11 ఉగ్రవాదులు పాక్‌లో స్వేచ్ఛగా.. : జావేద్ అక్తర్




లాహోర్ : ప్రముఖ కవి, గేయరచయిత జావేద్ అక్తర్ పాకిస్తాన్‌పై ఆ దేశంలోనే ఘాటు విమర్శలు చేశారు. 26/11 ముంబయి ఉగ్రదాడులకు పాల్పడిన నిందితులు లాహోర్‌లో స్వేచ్ఛగా తిరుగుతున్నారన్నారు. ఈ వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో ప్రస్తుతం మీడియాలో వైరల్‌గా మారింది. ప్రముఖ ఉర్దూ కవి ఫైజ్ అహ్మద్ ఫైజ్ స్మారకార్థం లాహోర్‌లో ఓ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు గతవారం జావేద్ పాకిస్తాన్ వెళ్లారు. ఈ సందర్భంగా అక్కడి ప్రేక్షకులతో నిర్వహించిన ముఖాముఖీలో ఈ వ్యాఖ్యలు చేశారు.

మీరు ఎన్నోసార్లు పాకిస్తాన్ వచ్చారు. మీ దేశానికి తిరిగి వెళ్లినపుడు పాకిస్తాన్ ప్రజలకు బాంబులు వేయడమే కాదు.. పూలదండలు వేయడం, ప్రేమను అందిస్తారని చెప్తారా అని వారు జావేద్‌ను ప్రశ్నించారు. ఒకరిపై ఒకరు నిందలు వేసుకున్నంత మాత్రాన సమస్య పరిష్కారం కాదనీ, పైగా ఉద్రిక్తతలు పెరుగుతాయని అన్నారు. వాటిని తగ్గించాల్సిన అవసరముందని జావేద్ తెలిపారు. తాను ముంబయికి చెందిన వ్యక్తినీ, తమ నగరంపై జరిపిన ఉగ్రదాడిని మరిచిపోలేమని అన్నారు. ఆ నిందితులు ఈజిప్టు లేదా నార్వే నుండి వచ్చిన వారు కాదని, వారంతా ఇదే దేశంలో స్వేచ్ఛగా తిరుగుతున్నారని అన్నారు. భారతీయుల మనసుల్లో ఆగ్రహం ఉంటే మీరు ఫిర్యాదు చేయలేరని జావేద్ సమాధానమిచ్చారు. పాక్ ప్రముఖులకు భారత్ ఆతిథ్యమిచ్చిన రీతిలో భారతీయ కళాకారులకు పాకిస్తాన్‌లో స్వాగతం లభించలేదని దుయ్యబట్టారు. నుశ్రత్ ఫతే అలీ ఖాన్, మెహదీ హసన్ లాంటి పాక్ కళాకారుల గౌరవార్థం తాము పెద్ద కార్యక్రమాలు చేపడుతున్నాం. కానీ లతా మంగేష్కర్ కోసం పాక్ ఎప్పుడైనా ఫంక్షన్ ఏర్పాటు చేసిందా? అని ప్రశ్నించారు.

ప్రధాన ప్రతిపక్ష పార్టీకి చెందిన వార్తాపత్రికపై బంగ్లాదేశ్ నిషేధం

ఢాకా : వార్తాపత్రిక నిబంధనలను ఉల్లంఘించారంటూ ప్రధాన ప్రతిపక్ష పార్టీకి చెందిన ప్రముఖ పత్రిక 'దైనిక్ దిన్‌కాల్'పై బంగ్లాదేశ్ ప్రభుత్వం నిషేధం విధించింది. దీంతో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ మానసపుత్రిక ముద్రణ నిలిచి పోయిందని స్థానిక మీడియా తెలిపింది. ప్రభుత్వ ఆంక్షలతో వందలాది మంది జర్నలిస్టులు, ప్రెస్ కార్మికులతో మూడు దశాబ్దాలుగా నడుస్తున్న పత్రిక మూగపోయిందని పేర్కొంది. అలాగే బీఎస్‌పీ కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయించడంతో పాటు అరెస్టులు చేసినట్టు వివరించింది. గతేడాది డిసెంబర్‌లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూసివేత ఆదేశాలను బంగ్లాదేశ్ ప్రెస్ కౌన్సిల్ కూడా ఆదివారం సమర్థిస్తున్నట్టు తెలిపింది. ఈ మేరకు ఓ ప్రకటనను విడుదల చేసింది. దేశంలోని ముద్రణ, ప్రచురణ చట్టాలను ఉల్లంఘించినందున వార్తాపత్రిక ముద్రణ అనుమతిని రద్దు చేసినట్టు ఆ ప్రకటనలో తెలిపింది. బీఎస్‌పీ యాక్టింగ్ చీఫ్, పేపర్ పబ్లిషర్ తారిక్ రెహ మాన్ తన బాధ్యతలను మరెవరికీ అప్పగించకుండా విదేశాలకు వెళ్లడంతో ఆయనను నిందితుడిగా నిర్ధా రిస్తున్నట్టు కౌన్సిల్ పేర్కొంది. ప్రభుత్వ బంగ్లాదేశ్ ప్రెస్ కౌన్సిల్ ఆరోపణలను దైనిక్ దిన్‌కాల్ మేనేజింగ్ ఎడిటర్ షిముల్ బిస్వాస్ ఖండించారు. తారిక్ రెహమాన్ వార్తాపత్రిక బాధ్యతలకు రాజీనామా చేశా రని, గత కొన్నేళ్లుగా లండన్‌లో నివసిస్తున్నారని అన్నారు. కానీ ప్రభుత్వం నిబంధనలు ఉల్లంఘించా రంటూ నిషేధం విధించిందని మండిపడ్డారు. ముద్ర ణను నిలిపివేయాలంటూ జిల్లా మెజిస్ట్రేట్ ఇచ్చిన ఆదేశాలను వెనక్కు తీసుకోవాల్సిందిగా ప్రెస్ కౌన్సి ల్‌ను కోరగా తిరస్కరించినట్లు తెలిపారు. ఇది భావ ప్రకటనా స్వేచ్ఛపై దాడి అని, ప్రభుత్వ అసమర్థ తలను వెల్లడిస్తున్న గొంతులకపై అణచివేతగా బిస్వాస్ పేర్కొన్నారు. దేశ రాజధాని ఢాకాకు చెందిన పలువురు జర్నలిస్టులు కూడా ఈ నిర్ణయాన్ని వ్యతిరేకించారు. ఈ ఉత్తర్వులు ప్రతిపక్షాల గొంతుక అణచివేతకు నిదర్శనమని పేర్కొన్నాయి. కాగా, గతేడాది రిపోర్టర్స్ విదౌట్ బోర్డర్స్ విడుదల చేసిన 'వరల్డ్ ప్రెస్ ఫ్రీడమ్ ఇండెక్స్'లో బంగ్లాదేశ్ 162వ స్థానంలో ఉన్న సంగతి తెలిసిందే.

స్థానిక సమస్యను ప్రపంచ యుద్ధంగా మార్చేందుకు యత్నం : పుతిన్



మాస్కో : రెండు దేశాల మధ్య నెలకొన్న స్థానిక సమస్యను ప్రపంచ యుద్ధంగా మార్చేందుకు అమెరికా వంటి పశ్చిమ దేశాలు యత్నిస్తున్నాయని రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్యలను ప్రారంభించి ఏడాది కావస్తున్న సందర్భంగా మంగళవారం పుతిన్ జాతినుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ... ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్యలను క్రమపద్ధతిలో ముందుకు తీసుకువెళతామని అన్నారు. దశల వారీగా, తాము ఎదుర్కొంటున్న సైనిక లక్ష్యాలను జాగ్రత్తగా, క్రమపద్ధతిలో పరిష్కరిస్తామని అన్నారు. ఉక్రెయిన్‌లో సైనిక దాడులు తీవ్రతరం కావడానికి పశ్చిమదేశాలదే పూర్తి బాధ్యత అని కూడా అన్నారు. ఉక్రెయిన్‌లో యుద్ధానికి ఆజ్యం పోయడం, బాధితుల సంఖ్య పెరగడం వెనుక పూర్తి బాధ్యత పశ్చిమ దేశాల ప్రముఖులదేనని చెప్పారు. తాము తగిన సమయంలో తగిన విధంగా ప్రతిస్పందిస్తామని అన్నారు. తాము తమ దేశ ఉనికి గురించి మాట్లాడుతున్నామని చెప్పారు.

ప్రస్తుతం అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఉక్రెయిన్‌లో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. ఉక్రెయిన్–రష్యా మధ్య యుద్ధం ప్రారంభమై ఏడాది పూర్తి కావస్తున్న తరుణంలో బైడెన్ పర్యటన ఆసక్తికరంగా మారింది. పశ్చిమ దేశాలకు నమ్మిన బంటుగా ఉన్న ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో బైడెన్ కీవ్‌లోని అధ్యక్ష భవనంలో రహస్యంగా మంతనాలు జరిపారు. అనంతరం ఉక్రెయిన్‌కు కొత్తగా 50 కోట్ల డాలర్లు (రూ.4,000 కోట్లు) సైనిక సహాయం అందించనున్నటు బైడెన్ ప్రకటించారు. ఉక్రెయిన్‌కు తమ మద్దతు ఎప్పుడూ ఉంటుందని అన్నార.

భూమి బాగుంటే.. మనిషి బాగుంటాడు

- రీ సైక్లింగ్‌తో ప్రభుత్వానికి ఆదాయం : ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు



నవ తెలంగాణ–సిద్దిపేట

మనిషి ఆరోగ్యానికి భూమికి అవినాభావ సంబంధం ఉందని, భూమి బాగుంటే మనిషి బాగుంటాడని, రసాయనిక ఎరువులు వాడకం వల్ల క్యాన్సర్ వేగంగా విస్తరిస్తుందని, దాంతో ఆర్థికంగా, శారీరకంగా పూర్తిగా దెబ్బతింటోంది కాబట్టి భూమి సారాన్ని కాపాడుకుంటేనే ఆరోగ్యాన్ని కాపాడుకుందామని ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. పత్తి మార్కెట్ ఆవరణలో 'భూమిత్ర–మన తడిచెత్త– మన సేంద్రియ ఎరువు– మన నేల' సిద్దిపేట బ్రాండ్‌తో జీవ సంపన్న సేంద్రియ ఎరువులను మంగళవారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూమిత్ర సిద్దిపేట 41,322 మంది ప్రజల విజయమన్నారు.

ప్రజలు నిత్యం తడి, పొడి, హానికారకమైన చెత్త వేర్వేరుగా ఇవ్వడంతో సాధ్యమైందన్నారు. సిద్దిపేటలో 34 మెట్రిక్ టన్నుల చెత్త ప్రతి రోజు ఉత్పత్తి అవుతున్నదని తెలిపారు. ఇందులో తడి చెత్త 27 లక్షల మెట్రిక్ టన్నులు, 4 మెట్రిక్ టన్నుల పొడి చెత్త, మిగతాది హానికారకమైన చెత్త వస్తుందని చెప్పారు. తడి చెత్తను ఎరువుగా, పొడి చెత్తను రీ సైక్లింగ్‌కు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను సిమెంట్ కర్మాగారానికి విక్రయిస్తున్నట్టు తెలిపారు. చెత్తను వెల్త్ ఆఫ్ వేస్ట్‌గా మార్చుకోవడం సిద్దిపేట మున్సిపాలిటీ గొప్పతనమన్నారు. వీటి ద్వారా ప్రతి నెలా 4,500 కిలోల గ్యాస్, 100 మెట్రిక్ టన్నుల ఎరువుల ఉత్పత్తి అవుతున్నదన్నారు. గ్యాస్ ద్వారా రూ.3 లక్షలు, ఎరువుల ద్వారా రూ.7.3 లక్షలు, పొడిచెత్త ద్వారా రూ.11.30 లక్షలు, మొత్తం రూ.21 లక్షలకుపైగా ఆదాయం చెత్త నుంచి వస్తుందని తెలిపారు.

వ్యవసాయ డ్రోన్ స్ప్రేయర్ పంపిణీ

మార్కెట్ యార్డు ఆవరణలో వ్యవసాయ డ్రోన్ స్ప్రేయర్లను మంత్రి హరీశ్‌రావు పంపిణీ చేశారు. వ్యవసాయ పరికరాలు చిన్న, సన్నకారు రైతులకు అందుబాటులో తేవడానికి, తక్కువ రేటుకు అద్దెకు ఇవ్వడానికి మండల సమాఖ్య ఆధ్వర్యంలో కస్టమ్ హైరింగ్ సెంటర్స్–వ్యవసాయ పరికరాల అద్దె కేంద్రం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. జిల్లాలో 21 మండల సమాఖ్యలు–రాయపోల్, సిద్దిపేట అర్బన్ మినహా సీహెచ్ సీలను రూ.3.05 కోట్లతో ఏర్పాటు చేశామన్నారు.

ఇందులో 75 శాతం, ఎంఎస్ సొంత నిధులు రూ.2.09 కోట్లు, 25 శాతం ఎస్.ఆర్.ఎల్.ఎం రూ.96 లక్షలు వెచ్చించినట్టు వివరించారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మెన్ రోజాశర్మ, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, మార్కెట్ కమిటీ చైర్మెన్ మచ్చ విజిత వేణుగోపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ మంజుల–రాజనర్సు, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

బిజినెస్

ఢిల్లీలో బైక్ ట్యాక్సీలపై నిషేధం

న్యూఢిల్లీ : ద్విచక్ర వాహన ట్యాక్సీలను రద్దు చేస్తూ ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఓలా, ఉబెర్, ర్యాపిడో తదితర క్యాబ్ అగ్రిగేటర్లు నాన్ ట్రాన్స్‌పోర్ట్ కేటగిరీకి చెందిన వాహనాలను ట్యాక్సీల కోసం వినియోగిస్తుండడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఢిల్లీ రవాణ శాఖ మంగళవారం స్పష్టం చేసింది. ద్విచక్ర వాహనాలను ట్యాక్సీల కోసం వాడటం మోటారు వాహనాల చట్టం 1988ను ఉల్లంఘించడమే అవుతుందని పేర్కొంది. తక్షణమే తమ ఆదేశాలు అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. ఆదేశాలను ఉల్లంఘిస్తే రూ.10వేల జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా విధిస్తామని హెచ్చరించింది. డ్రైవింగ్ లైసెన్సును మూడేళ్ల పాటు సస్పెండ్ చేస్తామని తెలిపింది.

కారకల్‌తో ఐకామ్ భాగస్వామ్యం

- "టెక్నాలజీ బదిలీ" ఒప్పందం
- రక్షణ దళాలకు ఆయుధాల తయారీ




హైదరాబాద్ : రక్షణ, సైనిక దళాలకు అవసరమైన అధునాతన ఆయుధాల తయారీ, సరఫరాలో ప్రపంచస్థాయి గుర్తింపు కలిగిన కారకల్ ఇంటర్నేషనల్ సంస్థతో సాంకేతికత బదిలీ ఒప్పందం కుదుర్చుకున్నట్టు హైదరాబాద్‌కు చెందిన ఐకామ్ సంస్థ వెల్లడించింది. మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (ఎంఈఐఎల్) గ్రూపునకు చెందిన ఐకామ్ సంస్థ భారత రక్షణ రంగానికి అవసరమైన ఆయుధాల తయారీలో భాగస్వామిగా ఉంటుందని పేర్కొంది. రక్షణ రంగ ఆయుధాల తయారీ భాగస్వామ్యంలో తొలిసారి టెక్నాలజీ బదిలీ కోసం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) కేంద్రంగా పని చేస్తున్న ఈడీజీఈ భాగస్వామ్య సంస్థ కారకల్‌తో మంగళవారం ఐకామ్ "భాగస్వామ్యం – లైసెన్సింగ్" ఒప్పందంపై సంతకం చేసింది. మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ ప్రోత్సాహకాల్లో భాగంగా హైదరాబాద్ శివారులోని తన యూనిట్‌లో కారకల్ టెక్నాలజీతో చిన్నపాటి ఆయుధాలను తయారు చేసి, భారతీయ మార్కెట్ అవసరాలకు సరఫరా చేయనున్నట్లు ఐకామ్ తెలిపింది. "భారత రక్షణ పరిశ్రమ సార్వభౌమత్వ అభివృద్ధిలో ఈ సాంకేతిక ఒప్పందం కొత్త అధ్యాయంగా చెప్పవచ్చు. భారత రక్షణ రంగాన్ని స్వయం సమృద్ధి చేయడానికి, దేశ రక్షణ ఆశయాలకు సహాయం చేయడానికి కారకల్ టెక్నాలజీ ఒప్పందం ఎంతో దోహదపడుతుంది" అని ఐకామ్ మేనేజింగ్ డైరెక్టర్ పి సుమంత్ పేర్కొన్నారు.. కారకాల్ ఇఎఫ్ పిస్టల్, ఆధునిక సీఎంపీ 9 సబ్‌మెషిన్ గన్, సీఏఆర్ 814, సీఏఆర్ 816, సీఏఆర్ 817 టాక్టికల్ రైఫిల్స్, సీఏఆర్ 817 డీఎంఆర్ టాక్టికల్ స్నిపర్ రైఫిల్, కారకల్ సీఎస్ఆర్ 338, సీఎస్ఆర్ 308 బోల్ట్ యాక్షన్ స్నిపర్ రైఫిల్స్, సీఎస్‌ఏ 338 సెమీ ఆటోమేటిక్ స్నిపర్ రైఫిల్ ఆయుధాలన్నీ ఇకపై ఐకామ్‌లోనే తయారు కానున్నాయని ఆ సంస్థ తెలిపింది.

నెక్స్ట్ వేవ్‌కు రూ.275 కోట్ల నిధులు

హైదరాబాద్ : నగర కేంద్రంగా పనిచేస్తున్న ఎడ్‌టెక్ సంస్థ నెక్స్ట్ వేవ్ తాజా ఫండింగ్ రౌండ్‌లో రూ.275 కోట్ల నిధులను సమీకరించినట్టు తెలిపింది. ఈ రౌండ్‌కి అంతర్జాతీయ ప్రయివేటు ఈక్విటీ సంస్థ గ్రేటర్ పసిఫిక్ క్యాపిటల్ (జీపీసీ నేతృత్వం వహించిందని పేర్కొంది. ప్రస్తుత వెంచర్ ఇన్వెస్టర్ ఓరియోస్ వెంచర్ పార్టనర్స్ సైతం ఈ రౌండ్‌లో పాల్గొందని తెలిపింది. తెలుగు విద్యార్థులు నెక్స్ట్ వేవ్‌ను రూపొందించారు. అధునిక టెక్నలాజీ కెరీర్స్‌కు అభ్యర్థులను సిద్ధం చేసే భారతదేశపు అతి పెద్ద ఆన్‌లైన్ ఎంప్లాయిబిలిటీ ప్లాట్‌ఫాంను ఏర్పాటు చేస్తున్నారు. గత రెండేళ్లలో అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న స్టార్టప్స్ మొదలుకొని ఫార్చ్యూన్ 500 సంస్థల వరకు 1250కు పైగా కంపెనీలు తమ విద్యార్థులను నియమించుకున్నాయని ఆ సంస్థ సిఇఒ, ఫౌండర్ రాహుల్ అత్తులూరి పేర్కొన్నారు.

పోకో సీ 55 ఆవిష్కరణ



న్యూఢిల్లీ : మొబైల్ తయారీ కంపెనీ పోకో తన సి–సిరీస్‌లో కొత్త సీ55ను ఆవిష్కరించింది. 50 ఎంపీ కెమెరా, ముందువైపు 5 ఎంపీ కెమెరా, లెదర్ స్టిచ్ ఫినిషింగ్, ఫాస్ట్‌ఛార్జింగ్ సదుపాయం, ఫింగర్‌ప్రింట్, స్కానర్ తదితర ఫీచర్లతో ఈ ఫోన్‌ను ఆవిష్కరించింది. రెండు వేరియంట్లలో దీన్ని విడుదల చేసింది. 4జిబి, 64జిబి వేరియంట్ ధరను రూ.9,499గా, 6జిబి, 128జిబి వేరియంట్ ధరను రూ.10,999గా నిర్ణయించింది. ఫిబ్రవరి 28 నుంచి ఫ్లిప్‌కార్ట్, పోకో వెబ్‌సైట్లలో అమ్మకాలు ప్రారంభమవుతాయని వెల్లడించింది. పలు కార్డులపై ఆఫర్లను అందిస్తున్నట్టు పేర్కొంది.

మెట్రో రైల్‌తో రేడియో సిటీ జట్టు

హైదరాబాద్ : అతి పెద్ద రేడియో నెట్‌వర్క్ అయినా రేడియో సిటీ తాజాగా హైదరాబాద్ మెట్రో రైల్ (హెచ్ఎంఆర్)తో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్టు తెలిపింది. ఇది నగరంలోని ప్రముఖ మెట్రో స్టేషన్‌లలో తమ బ్రాండ్ గుర్తింపును పెంచుకోవడానికి ఒక అవకాశమని పేర్కొంది. తమ లోగోను 10 మెట్రో స్టేషన్‌లలో ప్రవేశ ద్వారాల వద్ద ప్రదర్శించే ఏర్పాట్లు చేసినట్లు తెలిపింది. తమ బ్రాండ్ విస్తృతికి ఇది దోహదం చేయనుందని రేడియో సిటీ చీఫ్ క్రియేటివ్ ఆఫీసర్ కార్తీక్ కల్లా పేర్కొన్నారు.

తెలంగాణ సంస్కృతికి పెద్ద పీట వేయాలి

- నిర్మాతల మండలికి మంత్రి శ్రీనివాస్ గౌడ్ వినతి

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

తెలుగు సినిమాల్లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు పెద్ద పీట వేయాలని రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ కోరారు. తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలి ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఎన్నికైన డాక్టర్ ప్రతాప్ రామకృష్ణ గౌడ్ మంగళవారం హైదరాబాద్‌లో మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సినీ పరిశ్రమలో తెలంగాణకు చెందిన కళాకారులను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. రాష్ట్రంలోని పర్యాటక కేంద్రాలలో నామమాత్రపు ధరలకు సినిమా షూటింగ్‌లకు అనుమతిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు పల్లె లక్ష్మణరావు గౌడ్ పాల్గొన్నారు.

దేశ ఫార్మా రంగ రాజధానిగా హైదరాబాద్

- కన్హా శాంతి వనంలో ప్రారంభమైన ఇంటర్నేషనల్ బయోమి సదస్సు
- హాజరైన జాతీయ, అంతర్జాతీయ ఫార్మా నిపుణులు

నవతెలంగాణ–రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

ఫార్మా రంగంలో హైదరాబాద్ దేశ రాజధానిగా మారిందని పలువురు అంతర్జాతీయ ఫార్మా నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేశారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ సమీపంలోని కన్హా శాంతివనంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో 3 రోజుల పాటు జరిగే ఇంటర్నేషనల్ బయోమి–2023 కాన్ఫరెన్స్‌ను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యార్థుల కోసం వివిధ రంగాల్లో ప్రసిద్ధి చెందిన జాతీయ, అంతర్జాతీయ ప్రొఫెస ర్లతో అవగాహనా సదస్సు నిర్వ హించారు. ప్రారంభ సదస్సుకు సంస్థ సెక్రెటరీ రోనాల్డ్ రాస్ హాజరై మాట్లాడారు. బయో, ఫార్మా రంగంలో ఎన్నో మార్పులు జరుగు తున్నాయని, వాటికి అను గుణంగా నూతన పరిశోధనలు జరగాల్సిన అవ సరం ఉందన్నా రు. ఇటీవల కరోనా వైరస్ కారణ ంగా ప్రజలు తీవ్ర స్థా యిలో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, దేశ ఆర్థిక వ్యవస్థకు విఘాతం కలి గిందని తెలిపారు. ఈ విపత్కర పరిస్థితుల్లో మన బయో, ఫార్మా రంగం ప్రపంచ మానవాళిని కాపాడిందని తెలిపారు. ఆ విధంగా విద్యార్థులు కూడా ఇప్పటి నుంచే నూతన పరిశోధనా అంశాలపై దృష్టి సారించాలని, సమాజానికి మనం ఎంతో సేవ చేయాల్సిన అవసరం ఉందన్నారు. సదస్సులో అమెరికా టోలెడో యూనివర్సిటీ ప్రొఫెసర్ స్కాట్ హాల్, ఫ్రాన్స్ ఎంబసీ అధికారి స్టాన్స్, కేంద్ర ప్రభుత్వ డ్రగ్స్ కంట్రోలర్ డాక్టర్ రాం కిషన్, హైదరాబాద్ కేంద్రీయ విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ రెడ్డన్న, ఫార్మా ఇండస్ట్రీ రంగం నిపుణులు, డాక్టర్ శశికుమార్, ప్రొఫెసర్ పన్నీర్ సెల్వం, డాక్టర్ దర్శనా జోషి, ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ అధికారులు, వేలాది మంది ట్రైబల్ గురుకుల కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.